సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక, రాజకీయ వారపత్రిక

RNI No. APTEL 2015/ 66622

రాజధాని వార్తలు

www.rajadhanivartalu.com facebook.com/rajadhaniv

అమరావతి ఫిబ్రవరి సోమవారం 27 - ఆదివారం 5 మార్చి, 2017 సంపుటి : 2 సంచిక 23 | ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు పత్రిక | Whatsapp No: 9440662699 | పేజీలు 8 | వెల : రూ. 5.00

వివరాలు 2లో...

పొరుగు-చట్టాలు

వివరాలు 3లో...

చేతి రాతతోనే భవిత

వివరాలు 4లో...

కంటి వ్యాధులు - లక్షణాలు

వివరాలు 7లో...

నల్లమను బూడిదచేస్తున్న కార్చిచ్చు

వివరాలు 8లో...

ఎందుకిలా జరిగింది?

జాతి వివక్ష దిశగా అమెరికా

వాషింగ్టన్ : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అనుసరిస్తున్న భారత్ వ్యతిరేక విధానాల ప్రభావం ఇప్పుడు ప్రస్ఫుటంగా కనబడుతోంది. ట్రంప్ పాలనా వైఖరి కారణంగా వ్యక్తమవుతున్న అనేక ప్రతికూల భావాలు జాతివ్యతిరేక హింసకు దారితీస్తోంది. ఇందుకు ఉదాహరణగా కాన్సాస్ నగరంలో రాత్రి జరిగిన భారతీయుడి హత్య నిలుస్తోంది. ట్రంప్ విదేశీయులపై ప్రకటించిన ఆంక్షల దుష్ప్రభావం ఫలితంగా తమ దేశంలో విదేశీయులకు చోటులేదనే దురహంకార వైఖరి అమెరికన్ల ప్రబలుతోందనే భయాందోళనలు వెల్లువెత్తుతున్నాయి.

ఒలాథేలో గార్మిన్ ఇంజినీర్‌గా పనిచేస్తున్న శ్రీనివాస్ కూచిభొట్ల (32) అనే యువకుడిపై జాతివివక్షతో అమెరికన్ నావికాదళానికి చెందిన వ్యక్తి ఒకరు తీవ్ర ఆగ్రహంతో కాల్పులు జరిపాడు. బుల్లెట్ గాయాలైన శ్రీనివాస్ ఆ తరువాత ఆసుపత్రిలో

- మిగతా 2 లో

ఈవారం రాజధాని

- గుంటూరు ఐసీఏఐ ఛైర్మన్‌గా అశోక్‌కుమార్ : కార్యదర్శి ఎం. శ్రీనివాసరావు
- 28న ఆటోల బంద్‌ను జయప్రదం చేయండి : ఆటో కార్మిక సంఘాల ఐక్యకార్యాచరణ కమిటీ నాయకులు
- మార్చి 3 నుంచి ఎంసెట్ దరఖాస్తులు : విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ తమ్మల పాపిరెడ్డి
- వచ్చే నెల 3 నుంచి నృసింహస్వామి బ్రహోత్సవాలు : ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి

కోస్తాతీరం అగ్నిగుండం?

వాతావరణ శాస్త్రజ్ఞులు

విజయవాడ : రథసప్తమి దాటిన వారం రోజుల నుంచి ఎండలు పెరుగుతున్నాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా ఫిబ్రవరి మూడవ వారానికే పగటిపూట ఉష్ణోగ్రతలు సాధరణం కంటే అదనంగా 4 డిగ్రీలు నమోదవుతున్నాయి. గడచిన 24 గంటల్లో వాతావరణ పరిశోధనా శాఖ తెలియజేసిన వివరాల ప్రకారం రాష్ట్రంలో పగటిపూట కర్నూలు, నంద్యాలలో 39 డిగ్రీలకు ఉష్ణోగ్రత చేరుకుంది. అనంతపురం 35 డిగ్రీల కాగా కడప, తిరుపతి, నెల్లూరు, ఒంగోలు, కావలిలో 37 డిగ్రీల నమోదయ్యాయి. రెంటచింతల, గుంటూరు జిల్లాల్లో ఫిబ్రవరినెల్లోనే అధిక ఎండలు నమోదవుతున్నాయి. ప్రతి ఏడాది మార్చి నెలాఖరుకు ఎండలు ముదిరి టోపీలు, గొడుగులు వేసుకునే వారు. అయితే ఈ ఏడాది ఫిబ్రవరిలోనే ఈ తరహా జాగ్రత్తలు తీసుకోవాల్సి వస్తోంది. విశాఖపట్నం సైక్లోన్ హెచ్చరిక కేంద్రానికి చెందిన విశ్రాంత వాతావరణ శాస్త్రవేత్త మురళీ కృష్ణ మాట్లాడుతూ జనవరి 14 నుంచి సూర్యుడు ఉత్తరదిశగా పయనిస్తున్నాడని, దీంతో పై నుంచి వచ్చే శీతల గాలులు దక్షిణాదికి చేరకుండా అడ్డుకుంటున్నాయన్నారు. పశ్చిమ దిశ సముద్రం నుంచి వీస్తున్న గాలులతోనే గాలిలలో తేమ ఉంటుందన్నారు. దీంతో రానున్న రోజుల్లో రాత్రిపూట ఉష్ణోగ్రతలుకూడా పెరిగి కోస్తా తీరప్రాంతం అగ్నిగుండంగా మారుతుందని హెచ్చరిస్తున్నారు.

వాతావరణ శాస్త్రవేత్తల సూచనల ప్రకారం ఈ వేసవిలో నీటి ఎద్దడి తీవ్రంగా ఉండే పరిస్థితి కనిపిస్తోంది. ఇప్పటికే అడుగంటిన భూగర్భ జలాల వివరాలను గమనిస్తే వేసవిలో తాగునీటికి, సాగునీటికి ప్రత్యామ్నాయాలకు సన్నద్ధం కావాల్సి ఉంది. రాత్రిపూట ఉష్ణోగ్రతలు కూడా క్రమంగా పెరుగుతున్నాయి. ఇప్పటికే ఒంగోలు, విజయవాడ, విశాఖపట్నం ప్రాంతాల్లో 27 డిగ్రీల నమోదైంది. ఒక్క కడపలో మాత్రం రాత్రిపూట 17 డిగ్రీలుగా నమోదయింది. రానున్న వారం రోజుల్లో (ఫిబ్రవరి 28 లోపు) రాష్ట్రవ్యాప్తంగా కోస్తాంధ్రతో పాటు రాయలసీమ జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 39 డిగ్రీల వరకూ నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు. కాకినాడలో మాత్రం 35 డిగ్రీల వరకూ పగటిపూట ఉష్ణోగ్రతలు ఉండే అవకాశం ఉంది. అనంతపురంలో మాత్రం పగటిపూట ఉష్ణోగ్రతలు 35 డిగ్రీల ఉన్నప్పటికీ రాత్రి మాత్రం 20 డిగ్రీలు ఉండడం గమనార్హం.

వెంటాడుతున్న వర్షపు కొరత

రాష్ట్ర వ్యాప్తంగా గత ఏడాది నుండి ఇప్పటి వరకూ సాధారణ వర్షపాతం కంటే 28.3 శాతం వర్షపుకొరత వెంటాడుతోంది. జనవరి నుండి నేటి వరకు ఒక్క చిత్తూరు జిల్లా మినహా మిగిలిన ప్రాంతాల్లో 80 నుండి 100 శాతం వరకూ కొరత కొనసాగుతోంది. కోస్తాంధ్ర 9 జిల్లాల్లో జనవరి నుండి నేటి వరకూ 15 మిల్లీమీటర్లకు గానూ 95 శాతం కొరత కొనసాగుతోంది. రాయలసీమలో 5.9 మిల్లీమీటర్లకు గానూ 34 శాతం కొరత కొనసాగుతుంది.

అడుగంటుతున్న భూగర్భ జలాలు : భూగర్భ జలాలు వేగంగా అడుగంటుతున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా సరాసరి 13 జిల్లాల్లో 12.86 మీటర్ల లోతులో నీటి లభ్యత ఉంటే రాయలసీమ నాలుగు జిల్లాల్లో 17.65 మీటర్ల లోతుకు నీటి లభ్యత చేరుకుంది. కోస్తాంధ్ర 9 జిల్లాల్లో 10. 73 మీటర్ల లోతులో నీటి లభ్యత ఉంది. ఉత్తరాంధ్రలో గత ఏడాది ఫిబ్రవరితో పోలిస్తే ఈ ఏడాది మరింత భూగర్భ జలాలు అడుగంటాయి.

మైనారిటీ మంత్రిగా అహ్మద్ షరీఫ్ ?

రాజధాని వార్తలు పశ్చిమ గోదావరిజిల్లా ప్రతినిధి : నిగర్వి, నిదారంబరుడు, అవినీతికి ఆమడదూరం ఉండే అహ్మద్ షరీఫ్ పేరు మైనారిటీ మంత్రిగా ఖరారైందని విస్వసనీయ సమాచారం. తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పడి రెండున్నర సంవత్సరాలు అయినప్పటికీ ఇప్పటి వరకు మైనారిటీ వర్గాలకు మంత్రి పదవి ఇవ్వకపోవడం వల్ల మైనారిటీల అభివృద్ధి కుంటుపడిందని రాష్ట్ర ప్రజలు వాపోతున్నారు. మైనారిటీ ప్రజల ఆస్తులు అన్యాక్రాతం అయిపోకుండా చూసే బాధ్యత మైనారిటీ మంత్రిత్వ శాఖపై ఉందని దానికి బాధ్యత వహించే మంత్రి లేకపోవడం శోచనీయం. మైనారిటీ వర్గానికి చెందిన అహ్మద్ షరీఫ్ మూడు దశాబ్దాలుగా పైగా ప్రజలకు సేవలు అందిస్తున్నారని, అత్యంత నమ్మకమైన వ్యక్తిగా, అందరిని కలుపుకునిపోయే నాయకుడిగా పేరు తెచ్చుకున్నారు. తెలుగుదేశం పార్టీలో అనేక కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహిస్తూన్నారని పలు ముస్లిం నాయకులు భావిస్తున్నారు. రాష్ట్రంలోని ముస్లిం ప్రజల హజ్ యాత్రకు, సాంఘిక సంక్షేమ పథకాలను విజయవంతంగా నిర్వహిస్తున్నారని సేవా సంఘాలు తెలిపాయి. ఉగాది పండుగనాటికి మంత్రివర్గ విస్తరణ జరుగుతుందని దానిలో అహ్మద్ షరీఫ్‌కే మంత్రి పదవి ఖాయమని విశ్వసనీయ సమాచారం.

ఉన్నవాటిని తొలగించడం

మళ్లీ నిర్మించడం

ప్రజాధనం వృధా

రాజధాని ప్రతినిధి, విజయవాడ : విజయవాడలో ప్రధాన రహదారులైన ఏలూరురోడ్డు, ఎంజీ రోడ్ల డివైడర్లను ఆగస్టు జరిగిన పుష్కరాల సందర్భంగాడివైడర్లు కట్టించి వాటికి రంగులు వేశారు.నిజానికి అంతకు ముందు కూడా ఎంజీ రోడ్డులోని డివైడర్‌ను తొలగించి మళ్లీ కట్టారు. ప్రస్తుతం మళ్లీ వాటిని తొలగించడానికి కార్పొరేషన్ ఆమోదం తెలిపింది. అమరావతి మెట్రోరైలు నిమిత్తం డివైడర్లను, వాటి మధ్యన ఉన్న కరెంటు స్థంభాలను తీసి వేయడానకి కౌన్సిల్ ఆమోదం తెలిపింది. పుష్కరాల సమయంలో నూతనంగా కట్టిన ఈ డివైడర్లలో సుందరీకరణ కోసం మొక్కలను పెట్టారు. విజయవాడ సుందరీకరణలో భాగంగా వందలాది మంది విద్యార్థులు, ఎన్‌జీఓలు గోడలపై పెయింటింగులు వేశారు. రెండు వారాల క్రితంకూడా వివిధ కళాశాలలకు చెందిన విద్యార్థులు ఇదే కార్యక్రమంలో ఉన్నారు. పండుగ దినాల్లో డివైడర్లలోని మొక్కలకు లైటింగులు అమర్చేవారు. అక్టోబరు చివరిలో ఢిల్లీ మెట్రో రైలు కార్పొరేషన్ విజయవాడ మున్సిపాలిటీకి మెట్రోరైలు సమాచారం అందించారు. విజయవాడ ఆటోనగర్ నుంచి కంట్రోల్ రూంవరకు మెట్రో కారిడార్ ఒకటి, నిడమానూరు నుంచి రామవరప్పాడు జంక్షన్ మీదుగా ఏలూరు రోడ్డు వరకు మెట్రోకారిడార్ రెండుగా అభివృద్ధి చేస్తారు. దీంతో రెండు రోడ్ల డివైడర్లు తొలగించనున్నారు. విజయవాడలోని రెండు ప్రధాన కూడళ్లకు, ఒక రోడ్డుకు తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి ఎన్‌టీరామారావు పేరు పెట్టనున్నారు. నున్న రోడ్డులోని అజిత్ సింగ్‌నగర్ వద్దనున్న ఇన్నర్ సర్కిల్‌ను వైఎస్ రాజశేఖరరెడ్డి రోడ్డుగా పిలిచేవారు. అయితే దీన్ని అధికారికంగా ఎన్‌టీఆర్ సర్కిల్ గా నామకరణం చేయనున్నారు. స్థానిక కార్పొరేటర్లైన పి. జగదాంబ, ఎన్ జగదీష్‌లు కౌన్సిల్‌లో ఆమోదం తెలిపారు. పటమట లోని పంటకాలువ రోడ్డును పద్మశ్రీ నందమూరి తారక రామారావు రోడ్డుగా మార్చాలని మేయరు, కౌన్సిల్ సభ్యుడు జాస్తి సాంబశివరావులు ప్రతిపాదించారు. ఐదవ నెంబరు రూటు లోని సున్నపుబట్టీల నుంచి జాతీయ రహదారివరకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేరును వారు ప్రతిపాదించారు. 15 డివిజన్‌లోని మొదటి క్రాస్‌రోడ్‌కు ఏపీజే అబ్దుల్ కలాం పేరు పెడుతున్నారు. కాలనీరోడ్డుకు ఏపీఎస్ఈబీ డీఈ, దివంగత డి. సుభాష్ చంద్రబోస్ పేరును ఖరారు చేశారు. ఇదే రోడ్డులో ఆయన రోడ్డు ప్రమాదంలో మరణించారు. విజయవాడలోని దాదాపు 34 రోడ్లు, కూడళ్లు, వీధులకు నూతన పేర్లు ప్రకటించారు.

మై స్టోర్ MYSTORE Its your Budget Store VV Innovations Group www.mystores.online

భారతీయ నిత్యావసర వ్యాపార రంగంలో సరికొత్త విప్లవం మా మైస్టోర్... ధరలపై పోరాటం చేయడానికి వినియోగదారుల ముందుకు రాబోతోంది. దీన్ని సద్వినియోగం చేసుకొని ప్రతి కొనుగోలుదారుడూ లాభాలను ఆర్జించాలనేదే మా ప్రధాన లక్ష్యం. నాణ్యమైన నిత్యావసరాలను అన్ని వర్గాల వారికి అందించడమే మా అభిమతం. ..

త్వరలో మీ ఊరిలో.. మీ వీధి చివర ప్రారంభం కాబోతోంది.

"ప్రియమైన వినియోగదారులు రండి.. మెరుగైన భారత దేశ నిర్మాణంలో భాగస్వామ్యం కండి"

ప్రాంతీయ కార్యాలయం

30: 64-8-10/2 ప్లాట్ నెం. 1ఏ & 1బి, సూర్య పార్క్ వ్యూ, కృష్ణవేణి టాలెంట్ స్కూల్ దగ్గర, పటమటలంక, విజయవాడ , ఫోన్ నెం. 0866-3244744,3244944

ప్రధాన కార్యాలయం

ప్లాట్ నెం : 126, 4వ అంతస్తు, శ్రీవెన్ బిల్డింగ్ పిజ్జా హట్ పక్కన వినాయక్ నగర్, గచ్చిబౌలి హైదరాబాద్ - 500032 ఫోన్ నెంబరు :040-23009648149

శ్రీనివాసరావు పోతిని
చైర్మన్,
వి.వి. గ్రూప్ ఆఫ్ కంపెనీస్

మైస్టోర్ ప్రధాన లక్ష్యాలు

- మైస్టోర్‌లో ప్రతి వస్తువూ.. ఎం. ఆర్.పి. ధర కంటే తక్కువ ధరకే అమ్మబడును.
- కల్తీ లేని నాణ్యమైన సరుకులు అందించబడును
- నూరు శాతం బ్రాండెండ్ వస్తువులు అమ్మడమే మైస్టోర్ ప్రాధాన్యం.
- మధ్యవర్తిత్వం లేకుండా నేరుగా వినియోగదారులకు లబ్ది చేకూర్చడమే మా ఆకాంక్ష.
- మార్కెట్‌లో నానాటికీ పెరుగుతూ పోతోన్న ధరలపై సర్జికల్ స్ట్రైక్ చేసి తక్కువ ధరలకు వినియోగదారునికి అందించాలనేది మా ప్రధాన అజెండా.
- దేశీయ వస్తువులను చౌకధరలకే అమ్మకం జరిపి మేకిన్ ఇండియాలో మైస్టోర్ సైతం భాగస్వామ్యం అవుతోంది.
- నగదు రహిత లావాదేవీలను ఆహ్వానించి... మైస్టోర్ నవ శకానికి నాంది పలుకుతోంది.
- అన్ని రకాల క్రెడిట్, డెబిట్, డిజిటల్ కార్డులతో కొనుగోలు చేసే సౌలభ్యం కల్పిస్తోంది.
- మైస్టోర్ లో భాగస్వామ్యం కావాలనుకునే యువతకు వ్యాపార అవకాశాలను కల్పించి గ్రామీణ ప్రాంత నిరుద్యోగులకు ఆసరా చూపుతోంది.

విజయ్‌చౌదరి త్రిపురనేని
మేనేజింగ్ డైరెక్టర్
వి.వి.ఇన్నోవేషన్స్ గ్రూప్ ఆఫ్ కంపెనీస్

వివిధ ప్రదేశాల్లో డీలర్ల సమావేశాలు

రాజేష్ చలసాని, ఎంబీఏ (బిట్స్)
సి.ఈ.ఓ, మైస్టోర్

అనురాగ్ పర్వతనేని, సి.ఎ
సి.యఫ్.ఓ.
వి.వి.ఇన్నోవేషన్ గ్రూప్ ఆఫ్ కంపెనీస్

డా.ఎం. ప్రసాద్‌రావు, పి.హెచ్.డి
సి.ఈ.ఓ.
వివి. ఇన్నోవేషన్స్ గ్రూప్ ఆఫ్ కంపెనీస్

రాజధాని వార్తలు
కలం

బాధితులపైనే వేధింపులా

యుగయుగాలుగా దళితులపై వేధింపులు, సాధింపులు కొనసాగుతూనే ఉన్నాయి. మహాత్మాపూలే నుంచి అంబేద్కర్ వరకు ఎంత మంది మహనీయులు కృషి చేసినా ఆ గాయం మానడంలేదు సరికదా ఇంకా కేన్సర్‌లా వ్యాపిస్తూనే ఉంది. అందుకు తాజా ఉదాహరణ రోహిత్ వేముల కేసు. ఇద్దరు కేంద్ర మంత్రులు, అధికారపార్టీ అనుబంధ విద్యార్థి సంఘాల నాయకులకోసం దళిత విద్యార్థులపై ఉక్కుపాదం మోపారు. దీంతో ఐదుగురు దళిత పరిశోధనా విద్యార్థులను హైదరాబాదు సెంట్రల్ యూనివర్సిటీ నుంచి సస్పెండు చేయడంతో చదువే సర్వస్వంగా భావించిన రోహిత్ తన కలల సాకారం అర్థాంతరంగా ఆగిపోవడంతో దిక్కుతోచక ప్రాణత్యాగానికి పాల్పడ్డారు. ఈ దేశంలో పుట్టిన దౌర్భాగ్యానికి అంతకంటే చేసేదేముందదని భావించాడు. వర్సిటీ రాజకీయాల్లో విద్యార్థులను పావులుగా చేసుకొని అధికార పక్షం చేపట్టిన కుతంత్ర రాజకీయాలకు పరాకాష్టగా ఈ చర్యను చెప్పవచ్చు. ఏడాది దాటినా ఈ కేసు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్న చందంగా మారింది. అంతేకాదు ఆయా మంత్రులు, నిందుతులు అంతా సంతోషంగా ఉన్నారు. అయితే ఆ కుటుంబమే ఎదిగొచ్చిన కొడుకును పోగొట్టుకొని పుట్టెడు దుఖంలో ఉండటమే కాకుండా కళ్లెదుటే నిందుతులు తిరుగుతుంటే ఏమీ చేయలేని నిస్సహాయ స్థితిలో శోక సంద్రాన్ని అనుభవిస్తున్నారు. రోహిత్ ఆత్మహత్యకు ప్రేరేపించిన వారిని శిక్షించాల్సింది పోయి, వారి కులాలను , మతాలను బయటకు తీయాలనడం అత్యంత అమానుషం. ముందు ఒక మనిషి మృతికి కారణమైన వారికి శిక్షపడాలి కదా...అది కాకుండా బాధితుల కులాలు నిరూపించుకోమనడం ఏమిటి ? భారతదేశ ఔన్నత్యం గురించి డప్పులుకొట్టుకునే వారు బాధితులకు న్యాయం చేయమని అడగరే... ఇదేనా మానవత్వం... మనుషులను మనుషులుగా గుర్తించని క్రూరులకే ఈ దేశ చట్టాలు చుట్టాలుగా మారతాయా అని సామాన్యులు ఆవేదన చెందుతున్నారు.

రోహిత్ ఎస్సీ కులానికి చెందినవాడేనని గుంటూరు జిల్లా కలెక్టర్ కాంతిలాల్ దండే ప్రభుత్వానికి నివేదిక ఇచ్చారు. అంతే కాదు ఇదే విషయాన్ని గత ఏడాది ఏప్రిల్‌లో న్యూఢిల్లీలోని ఎస్సీ జాతీయ కమిషన్‌కు రాతపూర్వక నివేదిక కూడా ఇచ్చారు. అయినా కూడా రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు దోషులను రక్షించడానికి, కేసును నీరుకార్చడానికి సాగదీతకు పాల్పడుతూ రోహిత్ దళితుడా కాదా నిరూపించుకోవాలని వారి కుటుంబానికి కలెక్టర్‌తో నోటీసులు ఇప్పించడంతో కేంద్రప్రభుత్వంపై దళిత సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. ఓ భావిభారత మేధావిని ఈ దేశం కోల్పోయిందన్న వేదన ఈ ప్రభుత్వాలకు లేదన్న విషయం ప్రపంచ వ్యాప్తంగా తెలిసింది. ప్రజాస్వామ్యానికి నాలుగు స్థంభాల్లో ఒకటైన న్యాయవ్యవస్థ కూడా దీనిపై ఆచితూచి వ్యవహరిస్తోందే తప్ప తన శక్తిని ప్రదర్శించడంలేదు. దీనివల్లే ఢిల్లీ జేఎన్‌యూలో మతఛాందస్స వాద విద్యార్థుల చేతుల్లో చావుదెబ్బలు తిని గల్లంతయిన నజీం అహ్మద్ సంఘటన జరిగింది. ఇలాంటి ఘటనలకు వీడ్కోలు పలకాలంటే నిందితులకు కఠిన శిక్షలు పడాల్సిందే...దళితులు అనగానే చదువు సంధ్యలు లేకుండా రిజర్వేషన్లతో ప్రభుత్వ పథకాలు, ఉద్యోగాలు పొందుతారన్న అపప్రద ఈ సమాజంలో ఉంది. అయితే తెలివితేటలు, కష్టించే తత్వం, అసమాన ప్రతిభాపాటవాలు ఏ ఒక్క వర్గానికో సొంతంకాదని రోహిత్ సాధించిన మార్కులు తెలుపుతాయి. రోహిత్, తాను ఎప్పుడూ ఎస్సీ రిజర్వేషన్లను ఉపయోగించుకోలేదని మెరిట్ విద్యార్థిగానే హైదరాబాద్ సెంట్రల్ వర్సిటీలో సీటు సంపాదించుకున్నాడని, అతని సోదరుడు రాజా చెప్పిన విషయం గుర్తుంచుకోవాలి. అది కంటకింపై కొందరు కొన్ని వర్గాలను తరతరాలుగా అణచి వేస్తున్నారన్న విషయం తెలుసుకోవాలి. సమాజంలో విజ్ఞానం పెరిగి,విజ్ఞత చచ్చిపోతోంది. సైన్సు పెరిగి ప్రపంచం కుగ్రామంగామారితే దౌర్జన్యం పెరిగి తోటి మానవుల పట్ల అమానుషంగా ప్రవర్తిస్తున్నారు. కులాలు,మతాల నివేదికలు,ఆత్మహత్యకు కారణాలు అంటూ ప్రభుత్వం చూపుతున్న నిర్లక్ష్యం ఇంకెన్నాళ్లూ ??.. ఇరవై ఏళ్ల క్రితం తన తల్లి కులం తెలిసి నడిరోడ్డుపై విడిచి వెళ్లిన తన తండ్రి కులం కాదని రోహిత్ సోదరుడు రాజా చెప్పినా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పదే పదే అదే విషయాన్ని ఎందుకు లాగుతున్నారు ? దేశంలో సగం మంది విద్యావంతులైతేనో, ఆర్థికంగా అభివృద్ధి చెందితేనో దేశం ప్రగతి పథంలో పరిగెత్తలేదని ఈ పాలకులు ఎప్పటికి తెలుసుకుంటారు ? ఇక్కడ పుట్టిన ప్రతి ఒక్కరికి సమాన స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు, అభివృద్ధి అవకాశాలు కల్పించినప్పుడే "మేరాభారత్ మహాన్" అనిపించుకుంటుంది. లేదంటే ఎప్పటికీ ప్రపంచ దేశాల ముందు తలెత్తుకోకుండా ఉండిపోతుంది. ఈ విషయంలో దళితులు, అణగారిన,మైనార్టీ వర్గాల సమైఖ్య శంఖారావాన్ని పాలకుల గుండెల్లో అది ప్రతిధ్వనించేలా పూరించాలి. అప్పుడే సమాజాన్ని విచ్ఛిన్నంచేసే మను ధర్మశాస్త్రాలకు కాలం చెల్లించి, సమసమాజం పునాదిపడుతుంది.

శరవేగంగా జరుగుతున్న విజయవాడ కనకదుర్గ ఫ్లైఓవర్ పనులు



పౌరులు-చట్టాలు
Law-Citizen

ప్రతి దేశానికీ ప్రజల శాంతి భద్రతల కోసం పరిపాలనా సౌలభ్యం కోసం దేశీయ, విదేశీయ వ్యవహారాల నిమిత్తం కొన్ని చట్టాలు చేయబడుతుంటాయి. మనదేశంలో మొదటి సనాతన ధర్మమే చలామణిలో ఉండేది. స్మృతులు, శ్రుతులు,పురాణ ప్రమాణాలు న్యాయవ్యవస్థకు మార్గదర్శకాలుగా ఉండేవి.

విదేశీ దురాక్రమణాల తర్వాత, వారి ఏలుబడిలో మతచట్టాలు అమలులోకి వచ్చాయి. వాటిలో ముస్లిమ్, క్రిస్టియన్ చట్టాలు ప్రముఖమైనవి. మత చట్టాలను వ్యక్తిగత చట్టాలని కూడా (persona laws) అంటారు. ఉదా॥ Hindu personal law, Christian laws, Muslim personal వగైరా.

హిందుమతంలో చీలికలు ఏర్పడి, జైనులు, భౌద్ధులు,శిక్కులుగా తమ మతవిశ్వాసాలను ఆరాధనా పద్ధతులను అనుసరిస్తున్నారు. కానీ, వీరికి ప్రత్యేక చట్టాలు లేవు. హిందూ చట్టాలే వీరికి వర్తిస్తాయి. క్రిస్టియన్స్‌లో క్యాథరిక్స్‌లు, ప్రొటెస్టంట్లుగా రెండు తెగలు ఉన్నాయి. ముస్లిముల్లో సున్నీ-షియా తెగలవారున్నారు. కానీ వీరికి విడివిడిగా కాకుండా ప్రధానచట్టాలే (ముస్లిమ్,క్రిస్టియన్ చట్టాలు) వర్తిస్తాయి.

ఆరాధనా విధానాలు తప్ప మతమూల సూత్రాలు ఒకటే గనుక ప్రధాన చట్టాలే వర్తిస్తాయి. బ్రిటిష్‌వారు ఎంతో శ్రమించి చట్టాలను క్రోడీకరించారు. లా-కమిషన్లు (Law-commissions) చాట్టాల రూపకల్పన చేర్పులు మార్పులు కొన్ని సెక్షన్లతొలగింపు వంటివి ప్రతిపాదించి ప్రభుత్వం ద్వారా చట్ట సభల ఆమోదానికి పంపుతాయి. మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రధాన చట్టాలను సవరించటం జరుగుతుంది. చట్టాలన్నీ చట్టసభల్లోనే మెజారిటీ సభ్యుల ఆమోదంతో రూపొందుతాయి. ఆమోదం కోసం రాష్ట్రపతికి వెళతాయి. అటు తర్వాత, చట్టాలుగా అమలులోకి వస్తాయి. చట్టాల గురించి ప్రతిపౌరుడుకీ కనీసం పరిజ్ఞానం ఉండాలి. చట్టాలు తెలియవని తప్పించుకోవటం కుదరదు దీనినే "Ignorence of law cannot be an Excluse" అంటారు.

కాబట్టి, పౌరులు తమకి సంబంధించిన చట్టాల గురించి తెలుసుకు తీరాలి. పౌరులకు సంబంధించిన కొన్ని ముఖ్యమైన చట్టాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.

సివిల్ చట్టాలు

పౌరుల జీవితాలకు, నిత్య వ్యవహారాలకు సంబంధించినవన్నీ సివిల్ చట్టాలు క్రిందకు వస్తాయి. వీటిలో వ్యాపారలావాదేవీలు కాంట్రాక్టులు, వాహన చట్టాలు వగైరాలు ఉంటాయి. వ్యక్తిగత చట్టాలు ఉండనే ఉన్నాయి.

క్రిమినల్ చట్టాలు

ఇవి ప్రధానంగా నేరాలకు సంబంధించినవి. నేరాలల్లో సాధారణనేరాలు, తీవ్ర నేరాలుగా వర్గీకరణ ఉంటుంది. శిక్షలు కూడా తదనుగుణులుగానే ఉంటాయి. శిక్షలతో పాటు జరిమానాలూ ఉంటాయి. వీటిప్రాథమిక ఉద్దేశం సమాజంలో శాంతిభద్రతల రక్షణ.

భారత రాజ్యాంగం

ఇది భగవద్గీతతో పోల్చదగింది. హైకోర్టు, సుప్రీంకోర్టులను రాజ్యాంగ న్యాయస్థానాలు (constitutional courts) అంటారు. వీటిలో రాజ్యాంగ అధికరణలకు అనుగుణంగా వివాదాలను పరిష్కరిస్తారు. ఇందులో పౌరులకు సంబంధించి 'ప్రాథమిక హక్కులు' కీలకమైనవి వీటీ గురించి అవగాహన చాలా అవసరం.

ఇతర చట్టాలు : పైన చెప్పినవిగాక, మిగిలిన చట్టాల గురించి కనీసపరిజ్ఞానం ఉండటం మంచిది. ప్రతిపౌరుడు ప్రత్యేక శ్రద్ధ,ఆసక్తితో చట్టాలగురించి తెలుసు కోవటం అవసరం.

పాఠకులు తమ న్యాయ సందేహాలు నేరుగా ఫోను ద్వారా తెలుసు కోవచ్చు.

- కాటూరు రవీంద్ర త్రివిక్రమ్
హైకోర్టు న్యాయవాది
98495 68901 / 83309 68901

మహా శివరాత్రి సందర్భంగా విజయవాడ సీతానగరం ఘాట్‌లో పుణ్యస్నానాలు ఆచరిస్తున్న భక్తులు

మార్చి నుండి ఈపీఎఫ్‌వో గృహ పథకం

న్యూఢిల్లీ : ఉద్యోగ భవిష్య నిధి మండలి ఈపీఎఫ్‌వో తన నాలుగు కోట్ల మంది సభ్యుల కోసం వచ్చే నెల నుంచి ఒక గృహ పథకాన్ని ప్రారంభించనున్నది. గృహాల కొనుగోళ్లకు తమ ఈపీఎఫ్ ఖాతాల నుంచి ఈఎంఐల చెల్లింపులు, డౌన్ పేమెంట్‌ల సౌకర్యాన్ని ఏర్పాటు చేయనున్నది. 'ఉద్యోగ భవిష్య నిధి సంస్థ (ఈపీఎఫ్‌వో) తన సభ్యులకు గృహ పథకాన్ని ఏర్పాటు చేస్తుంది. ఐదు రాష్ట్రాల్లో ఎన్నికలు ముగిసిన తర్వాత మార్చి 8 తర్వాత ఎప్పుడైనా ఈ పథకాన్ని ప్రారంభించే అవకాశం ఉంది' అని ఆ వర్గాలు తెలిపారు. ఈపీఎఫ్‌వో పథకం క్రింద తమ సర్వీసు కాలంలో గృహాలను కొనుగోలు చేసుకునేలా రూపొందించారని అధికారి ఒక వివరించారు. సభ్యులతోపాటు ఆయా సంస్థల ఉద్యోగులు గ్రూప్ హౌసింగ్ సొసైటీగా ఏర్పడి బ్యాంకులతో ఒప్పందం చేసుకోవచ్చన్నారు. అలాగే గృహాలను బిల్డర్లు లేదా గృహ

అమ్మకందారులను కొనుగోలు చేసుకోవచ్చని చెప్పారు. ఈ సదుపాయం పొందాలంటే కనీసం 20 మంది సభ్యులతో గ్రూప్ హౌసింగ్ సొసైటీ ఏర్పడి ఉండాలి. అందరికీ గృహాలు అనే ప్రభుత్వం లక్ష్యంలో భాగంగా ఈపీఎఫ్‌వో క్రింద ప్రధాన మంత్రి ఆవాస్ యోజన వంటి కేంద్రం, రాష్ట్రాలకు చెందిన వేర్వేరు పథకాల్లో సభ్యులకు అవకాశం కల్పించడం జరుగుతుందని ఆ వర్గాలు తెలిపాయి. రుణ చెల్లింపు సామర్థ్యాన్ని సూచిస్తూ ఈపీఎఫ్‌వో ఒక సర్టిఫికెట్‌ను జారీ చేయడం ద్వారా సంఘటిత రంగంలోని కార్మికులకు కూడా ఈ పథకం దోహదపడుతుంది. ఏదైనా వివాదం తలెత్తితే, ఆ చట్టపరమైన పోరులో ఈపీఎఫ్‌వోకు ఎటువంటి సంబంధం ఉండదు. ఇక గ్రూప్ హౌసింగ్ సోసైటీ బ్యాకర్లు లేదా బిల్డర్లు, గృహ అమ్మకందారులతోనే తమ సమస్యలను పరిష్కరించుకోవాల్సి ఉంటుందని ఆ వర్గాలు స్పష్టం చేశాయి. అలాగే ఏదైనా వివాదం తలెత్తితే గ్రూప్ హౌసింగ్ సొసైటీ నిర్వహణాధికారి అభ్యర్థనపై రుణ నెలవారీ చెల్లింపు ప్రక్రియ లేదా డౌన్ పేమెంట్‌లను నిలుపుదల చేసే హక్కు ఈపీఎఫ్‌వో కలిగి ఉంటుంది.

అమరావతిలో మోడల్ జస్టిస్ సిటీ

- ఫైబర్‌నెట్‌తో ఏపీలో మరో సాంకేతిక విప్లవం
- లాజిస్టిక్ హబ్‌గా మారనున్న రాష్ట్రం
- జెట్రో అంతర్జాతీయ సదస్సులో సీఎం చంద్రబాబు

రాజధాని ప్రతినిధి- విజయవాడ : ప్రపంచంలోని ఐదు అద్భుత నగరాల్లో ఒకటిగా నిర్మించనున్న అమరావతిలో మోడల్ జస్టిస్ నగరాన్ని నిర్మిస్తామని సీఎం చంద్రబాబు చెప్పారు. వేల సంవత్సరాల నుంచి అమరావతికి, బుద్ధిజానికి అవినాభావ సంబంధం ఉందని, ఇక్కడ నుంచే ప్రపంచదేశాలకు బుద్ధిజం వ్యాప్తి చెందిందని ఆయన గుర్తు చేశారు. స్థానిక ఎ- కన్వెన్షన్ సెంటర్‌లో రెండు రోజుల పాటు నిర్వహించనున్న మేధోసంపత్తి, వాణిజ్య, అభివృద్ధి చెందుతున్న చట్టాలు అనే అంశంపై అంతర్జాతీయ వర్క్‌షాప్‌ను ప్రారంభించారు. అనంతరం ఆయన వర్క్‌షాప్‌లో పాల్గొంటున్న వివిధ జిల్లాల జడ్జీలను ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట్ర విభజన వల్ల ఆంధ్రప్రదేశ్‌కి అన్ని విధాల అన్యాయం జరిగిందని తెలిపారు. ఈ రెండున్నర సంవత్సరాలలో ప్రభుత్వం తీసుకున్న చర్యల వల్ల అనేక సమస్యలు పరిష్కరించుకోగలిగామన్నారు. రాష్ట్రానికి న్యాయకోవిదులు తమ వంతు సహాయకారాలు అందించాలని విన్నవించారు. జపాన్ విదేశీ వాణిజ్య సంస్థ (జెట్రో)తో కలిసి పనిచేయడం అభివృద్ధికి నాంది వచనంగా పేర్కొన్నారు. గతంలో హైదరాబాద్‌ని ఐటీ హబ్‌గా చేయడంలో సఫలీకృతం అయ్యానని, దాంతో హైదరాబాద్ నేడు ఆగ్రపథంలో పయనిస్తుందన్నారు. భారతదేశంలో ఉన్న సంస్కృతి, సంప్రదాయాలు మరే దేశంలోను కానరావన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడానికి వివిధ ప్రాజెక్టుల క్రింద టార్గెట్ పెట్టుకుని లక్ష్య సాధనలో ముందుకు వెళుతున్నామన్నారు. రాష్ట్రంలో సుస్థిర అభివృద్ధి సాధించేందుకు 17మెయిల్ గోల్స్ పెట్టుకుని పనిచేస్తున్నామన్నారు. కుటుంబ వికాసం కోసం ప్రభుత్వం తమ వంతుగా హ్యాపినెస్ ఇండెక్స్ పెట్టితోడ్పాటును అందిస్తుందన్నారు. రాష్ట్రంలో పదమూడు శాతం ఆక్వా కల్చర్ అభివృద్ధి సాధించిందని, 25 నుంచి 30 శాతం హార్టికల్చర్ వృద్ధి రేటు సాధిస్తుందని చెప్పారు. రాష్ట్రంలో ఎకోసిస్టం కోసం కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం 4వ సాంకేతిక విప్లవం నడుస్తుందని, దీని ప్రధాన ఉద్దేశ్యం సాంకేతికతో పాటు ఇంటర్నెట్ ధింగ్స్ కూడా భాగమని తెలిపారు. మూడవ జనరేషన్ సాంకేతిక విప్లవం కూడా నా పరిపాలనా కాలంలోనే చూసినట్లు తెలిపారు. ఇలా మూడు, నాలుగు సాంకేతిక విప్లవాలను చూడటం నాకు కలిగిందన్నారు. రియల్ టైమ్ గవర్నెన్స్ వల్ల హుద్‌హుద్ తుఫానులో వచ్చిన ప్రాణనష్టాన్ని తగ్గించగలిగామన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో త్వరలో రానున్న ఫైబర్‌నెట్ వల్ల రాష్ట్రంలో సాంకేతిక విప్లవం చోటుచేసు



కోబోతుందని తెలిపారు. లీగల్ చట్టాల విషయాలలో అమరావతి రాజధానిలో మొదటి అంతర్జాతీయ సదస్సు ఏర్పాటు చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఈ వర్క్‌షాప్‌లో పాల్గొన్న సుప్రీం కోర్టు, హైకోర్టు జడ్జీలను, జపాన్ జడ్జీను, కొత్తగా హైకోర్టుకు ఎనికైన గౌరవ జడ్జీలు రజని, మురళీలను దుశ్శాలువాతో సత్కరించి బుద్ధుని ప్రతిమలను వారికి ముఖ్యమంత్రి అందజేశారు. ఈ వర్క్‌షాప్‌లో పాల్గొన్న గౌరవ న్యాయమూర్తుల ప్రోఫైల్స్ కలిగిన పుస్తకాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అవిష్కరించారు. ఈ వర్క్‌షాప్‌లో సుప్రీంకోర్టు జడ్జిలు ఎన్.వి.రమణ,మదన్ బిలోకూర్, ఆంధ్రప్రదేశ్ ఎకనామిక్ డెవలెప్‌మెంట్ బోర్డు సీఈవో కృష్టకిషోర్, ఉమ్మడి హైకోర్టు యాక్టింగ్ చీఫ్ జస్టీస్ రమేష్ రంగనాథన్, జస్టీస్ జి. రోషిణి, జస్టీస్ వి. రామసుబ్రహ్మణ్యం, ప్రత్యేక అతిధిగా జపాన్ ఇంటలెక్చువల్ ప్రోపర్టీ హైకోర్టు జడ్జి జస్టీస్ అకీరాకటాసె, బెజవాడ బార్ కౌన్సిల్ ఆధ్యక్షులు సి.హెచ్ మన్మధరావులు ప్రసంగించారు.

జాతి వివక్ష దిశగా అమెరికా

(మొదటిపేజీ తరువాయి)

మరణించాడు. పక్కనే ఉన్న అతడి మిత్రుడు అలోక్ మదసాని తీవ్రంగా గాయపడ్డాడు. ఈ సంఘటనను అడ్డుకోబోయిన ఇయాన్ గ్రిలోట్ (24) అనే అమెరికన్ పౌరుడు కూడా గాయపడ్డాడు. కాల్పులకు ముందు ఉగ్రవాది ఆడమ్ పురింటన్ (51) తన పక్కనే ఉన్న సహచరులతో జాతి వివక్ష, భారత వ్యతిరేక దురహంకార వైఖరిని బయటపెడుతూ "మా దేశం నుంచి వెళ్లపొండి."అంటూ అరుస్తూ ఒక్కసారిగా కాల్పులకు పాల్పడ్డారు. తమ దేశంలో పనిచేస్తున్న భారతీయుల కారణంగా తాము అణచివేతకు గురవుతున్నామని, తమను పైకి రానివ్వడం లేదని అతను వాగ్వివాదానికి దిగాడు. తమ దేశంలో ఎందుకు పనిచేస్తున్నారంటూ శ్రీనివాస్‌ను, అతని స్నేహితుడిని పురింటర్ దూషించాడు. వాగ్వివాదం తరువాత బార్‌ను పురింటన్ వదిలిపెట్టి బయటకు వెళ్లపోయాడని పోలీసులు తెలిపారు. కొద్దిసేపటి తరువాత తుపాకితో మళ్లీ తిరిగొచ్చిన కాల్పులకు పాల్పడ్డాడు. ఆ సమయంలో బార్‌లో ఉన్న ముగ్గురు బాధితులు, మరికొందరు కాన్సాస్ యూనివర్సిటీ-టీసీయూ మధ్య జరుగుతున్న బాస్కెట్ బాల్ పోటీని టీవీలో వీక్షిస్తున్నారని పోలీసులు చెప్పారు. దుండుగుడిని పోలీసులు ఉదయం సంఘటన జరిగిన ఐదు గంటల తరువాత అరెస్టు చేశారు. అతడిపై హత్య, హత్యాయత్నం కేసులు నమోదుచేశారు.

ఈ సంఘటన చాలా హేయమైనదని అధికారులు అన్నారు. తాము ఎఫ్‌బీఐ సహకారంతో కేసు దర్యాప్తు చేస్తున్నామని స్థానిక పోలీసులు తెలిపారు. ఇది విషాదకరమైన, అర్థంలేని నేరమని ఒలాథే పోలీస్ చీఫ్ స్టీవెన్ మెంకే వ్యాఖ్యానించారు.

భయాందోళనల్లో భారతీయులు

ట్రంప్ నిర్ణయాలు అమెరికాలోని భారతీయుల్ని కలవరపరుస్తున్న సమయంలో శ్రీనివాస్ కూచిభొట్ల జాతి అహంకారానికి బలికావడం భయాందోళనలకు దారితీసింది. ఇటువంటి జాతి వివక్ష చర్యలు ప్రబలితే దుర్మార్గాలకు తాము గురికావలసి వస్తుందేమోనని వారు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. ఇప్పటికే ట్రంప్ భారత్ వ్యతిరేకతతో తీసుకుంటున్న పలు నిర్ణయాలు భారతీయుల్లో త్రీవ చర్చకు కారణంగా మారాయి. జాత్యహంకారానికి బలైన శ్రీనివాస్‌ది హైదరాబాద్ కాగా, అతడితో పాటు ఉండి తీవ్రగాయాలపాలైన అలోక్ వరంగల్ వాసి, ట్రంప్ రెచ్చగొట్టే ధోరణితోనే ఇటువంటి సంఘటనలు చోటుచేసుకుంటున్నాయని వారు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు.

సింధుకు సర్కారీ కొలువు

డీప్యూటీ కలెక్టర్ పోస్ట్ ఇవ్వాలని నిర్ణయం ?

రాజధాని ప్రతినిధి- అమరావతి : భారత షటర్ల, ఒలింపిక్స్‌లో రజత పతక విజేత పీవీ సింధూకి డిప్యూటీ కలెక్టర్ పోస్టు ఇస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రకటించింది. ఈ విషయాన్ని సింధు తల్లి ఓ మీడియా సంస్థకు తెలిపారు. రియో ఒలింపిక్స్‌లో రజత పతకం సాధించి తెలుగు రాష్ట్రాల ప్రతిష్టను ప్రపంచవ్యాప్తంగా ఇనుమడింపజేసినందుకు గాను రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ఆమెను భారీ నజరానాలను ప్రకటించిన విషయం తెల్సిందే. దీనిలో భాగంగా ఆమెకు డిప్యూటీ కలెక్టర్ పోస్టు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిది. ఈమేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయనుంది. అయితే సింధూ ఆమోదంమేరకే ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందా? లేదా అనేది సింధు నిర్ణయంపై ఆధారపడి వుంటుంది. ప్రస్తుతం ఆమె భారత్ కొర్పోరేషన్ పెట్రోలియం లిమిటెడ్ (బీపీసీఎల్) హైదరాబాద్ కంపెనీలో 2013నుంచి అసిస్టెంట్ మేనేజర్‌గా పనిచేస్తున్నారు. సింధూ కుటుంబం హైదరాబాద్‌లో స్థిర నివాసం ఏర్పరచుకోవడం తెలంగాణా ప్రభుత్వం కూడా భారీ నజరానాలు ప్రకటించింది.

శివరాత్రి పుణ్యస్నానాల్లో విషాదం

కృష్ణా జిల్లాలో ఇద్దరి మృత్యువాత

రాజధాని ప్రతినిధి- ఇబ్రహీంపట్నం, పెనమలూరు : శివరాత్రి పుణ్యస్నానాల్లో అపశృతి చోటుచేసుకుంది. కృష్ణా జిల్లాలో వేర్వేరు ప్రాంతాల్లో నీట మునిగి ఇద్దరు మృత్యువాతపడ్డారు. మైలవరం నియోజక వర్గం కిలేశపురం గ్రామానికి చెందిన అవనిగడ్డ వెంకటేశ్వరరావు (20) బంధువులతో కలసి పుణ్యస్నానం ఆచరించేందుకు సమీపంలోని జూపూడి పుష్కర ఘాట్‌కు వచ్చాడు. స్నానం చేసి కొంత దూరం నదిలో మునిగిపోయాడు. నీటిలో మునిగిపోతున్న ఆయనకు రక్షించేందుకు చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. మృత్యుడి మేనత్త మరణించగా, వెంకటేశ్వరావు మృతి చెందడంతో గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి.

పిండ ప్రాధానం చేసేందుకు వచ్చి..

యనమలకుదురు సమీపంలోని ఘాట్‌లో పిండ ప్రదానం చేసేందుకు వచ్చిన గుర్తుతెలియని వ్యక్తి (55) మరణించాడు. నదీ స్నానం చేసి పితృదేతలకు పిండ ప్రదానం చేయటానికి పూజకు కూర్చున్న ఆయన, ఒక్కసారిగా కుప్పకూలి పోయాడు. గుండె నొప్పితో మృతి చెంది ఉంటాడని పోలీసులు పేర్కొన్నారు.

బుద్ధిజంలోనే మానవీయత!

మంగళూరు యూనివర్సిటీ అధ్యాపకుడు వలీరియన్ రోడ్రిగస్

ఏఎన్‌యూ (పొన్నూరు) : మానవ విలువలతో కూడిన ప్రపంచాన్ని అంబేద్కర్ కాంక్షించారన్నారు. విలువలు, శాంతికి ప్రాధాన్యమిచ్చే బౌద్ధమతాన్ని స్వీకరించారని మంగుళూరు యూనివర్సిటీ అధ్యాపకుడు, తత్వవేత్త ప్రొఫెసర్ వలీరియన్ రోడ్రిగస్ అన్నారు. అంబేద్కర్ 125 జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ, ఏఎన్‌యూ బుద్ధిజం విభాగాలు సంయుక్తంగా ' డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అండ్ బుద్ధిజం' అనే అంశంపై రెండు రోజులపాటు నిర్వహిస్తున్న అంతర్జాతీయ సదస్సు శుక్రవారం యూనివర్సిటిలో ప్రారంభమైంది. రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి రావెల కిషోర్‌బాబు మాట్లాడుతూ బుద్ధిజం మత, కుల వ్యవస్థకు వ్యతిరేకమని తెలిపారు. సాంఘిక సంక్షేమ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ రావత్ మాట్లాడుతూ బుద్ధిజం ప్రధాన ప్రాంతమైన ఏపీ రాజధాని అమరావతిలో అంబేద్కర్ స్మృతి వనం, 125 అడుగుల విగ్రహం, ధ్యాన కేంద్రం, సమావేశ మందిరాన్ని నిర్మిస్తున్నట్లు చేశారు.

చేతి రాతతోనే భవిత

చిన్నచిన్న దోషాల వల్లే విలువైన మార్కుల్లో కోత పడతాయి. ఈ విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించాలి. మనం రాసే విషయం మనతోపాటు ఇతరులకూ అర్థం కావాలి గ్రహించాలి. సాధారణంగా విద్యార్థులు పరీక్షలు రాసే సమయంలో నాలుగు రకాల తప్పులు చేస్తుంటారు. వాటి వల్ల మార్కులు తగ్గిపోతాయి. అవి ఏమిటంటే..

- మార్కులకు తగినట్లుగా సమాధానం రాయలేకపోడం
- వ్యాకరణ దోషాలు
- అక్షర దోషాలు
- చేతిరాత గజిబిజిగా ఉండటం

ఈ విషయాల్లో జాగ్రత్త

- సమాధానాలు రాసేటప్పుడు విరామ చిహ్నాలు మరిచిపోకూడదు.
- పదానికి పదానికి మధ్య ఖాళీ వదలాలి.
- అక్షరాలను, అంకెలను స్పష్టంగా రాయాలి.
- జవాబులు పత్రాలపై పెన్ను ఒత్తిపెట్టి రాయకండి (దీనివల్ల మీరు ఒత్తిడికి గురువుతున్నట్లు స్పష్టమవుతుంది.
- కొట్టివేతలు ఉండకూడదు (పరీక్షకు సరిగ్గా నన్నద్ధం కాలేదని తెలిసిపోతుంది.
- ఎరువు రంగ సిరా కలాన్ని వాడకండి.
- బిట్ పేపర్‌లో చిన్న ఆంగ్ల అక్షరాలను వాడకండి.

ఇలా చేస్తే మేలు...



- తెలుగు, హిందీ, ఇంగ్లిష్ అక్షరాలను రాసేటప్పుడు అక్షరాలు నిటారుగా, గ్రంథ్రుంగా ఉండాలి.
- పెన్నును మూడు వేళ్లతో పట్టుకోవాలి.
- ఆంగ్లంలో కలిపిరాత రాసేవారు కలాన్ని 60 డిగ్రీల కోణంలో, విడివిడిగా రాసేవారు 90 డిగ్రీల కోణంలో వంచి రాయాలి.
- పొరపాటున తప్పుగా రాసినప్పుడు ఇష్టం వచ్చినట్లు కొట్టివేయకుండా. ఆ పదంలోపై ఒక గీతగీసి.. దాని పక్కనే తిరిగి రాయడం ఉత్తమం.
- ఏ 4 సైజు పేపర్‌పై 14 నుంచి 15 లైన్లు రాయాలి.
- రోజూ 10 నుంచి 15 నిమిషాలపాటు యోగా, ధ్యానం చేయాలి.అప్పుడే మనం రాసే అక్షరాలపై దృష్టికి కేంద్రీకరించగలుగుతాం.
- ఆంగ్లంలో కలిపిరాత రాసేవారు ఇంకు పెన్నుతో సాధన చేస్తే మంచిది.
- రోజూ సున్నాలను అపసవ్య దిశలో గీస్తుంటే అక్షరాలను గుండ్రంగా రాసే అవకాశం ఉంటుంది.

అక్షరాలు ఆత్మ విశ్వాసాన్ని పెంచుతాయి

- చేతిరాత మంచి మార్కుల కోసమేనని చాలా మంది భావిస్తారు. కానీ మనం రాసే అక్షరాలు మనమనస్తత్వాన్ని తెలియజేస్తాయి. మనం ఇతరులకు పరిచయం లేకపోయినా అక్షరాలనుబట్టి మన వ్యక్తిత్వం కూడా తెలిసిపోతుంది. అందమైన చేతిరాత ఉన్నవారు నలుగురిలో ఆత్మవిశ్వాసంగా మెలుగుతారు. బాగా రాసే విద్యార్థులు మంచి మార్కులు తెచ్చుకుంటారు. పదిమంది మెచ్చుకోవడం వల్ల మరిన్ని విజయాలు సాధించే అవకాశం ఉంటుంది.
- కంటికి, కాగితానికి మధ్య దూరం 25 నుంచి 30 సెంటీమీటర్లు ఉండాలి.
- ఆన్సర్ షీట్‌పై భాగంలో రాసే మొదటి వరుసను శ్రద్ధ పెట్టి రాస్తే కింద వరుసలన్నీ చక్కగా వస్తాయి.

ఈజీగా పీఎఫ్ విత్‌డ్రా ...!

న్యూఢిల్లీ : ఈపీఎఫ్ఓ ఖాతాదారులకులకు శుభవార్త, ఈపీఎఫ్ విత్‌డ్రా మొదటుకొని ఇతర సమస్యల పరిష్కారానికి ఇక నుంచి నెలలు, సంవత్సరాల తరబడి కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదు. పీఎఫ్ సమస్యలు పరిష్కరించడానికి ఈపీఎఫ్ఓ ఆన్‌లైన్ సదుపాయాన్ని తీసుకురానున్నది. ఈపీఎఫ్ విత్‌డ్రాయల్, పెన్షన్ ఖరారు సహా పలు క్లెయిమ్‌ల పరిష్కారానికి ఆన్‌లైన్ సదుపాయం ప్రారంభించాలని ఎంప్లాయీస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ (ఈపీఎఫ్ఓ) యోచిస్తోంది ఈపీఎఫ్ఓ సభ్యులకు ఈ ఏడాది మే నాటికి పేపరుపై జరిగే పనులకు స్వస్తి చెప్పడం ద్వారా ఆన్‌లైన్ సదుపాయం త్జీఉకురావాతని నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈపీఎఫ్ విత్‌డ్రాయల్ క్లెయిమ్, పెన్షన్ ఫిక్సేషన్ లేదా మరణించిన వారి ద్వారా గ్రూపు ఇన్సూరెన్స్ లబ్ధి పొందడం వంటి సమస్యల పరిష్యారానికిగాను ఇప్పటికే కోటి దరఖాస్తులు ఈఫీఎఫ్ఓకు చేరాయి. ఫీల్డ్ ఆఫీసులన్నిటినీ సెంట్రల్ సర్వర్‌తో అనుసంధానం చేస్తున్నాం. అన్ని రకాల దరఖాస్తుల సమర్పణకుగాను అనుసంధానం చేస్తున్నార. అన్ని రకాల దరఖాస్తుల సమర్పణకుగాను ఆన్‌లైన్ సదుపాయం కల్పించాలని భావిస్తున్నామని ఈపీఎఫ్ఓ కేంద్ర ప్రావిడెంట్ ఫండ్ కమిషనర్ వీపీ జాయ్ పీటీఐ వార్తసంస్థకు తెలిపారు. రెండు మాసాల్లో అన్ని ఈపీఎఫ్ఓ కార్యాలయాలనె సెంట్రల్ సర్వర్‌కు అనుసంధానం చేస్తామని, ఆ తర్వాత సమస్యల పరిష్కారానికి సంబంధిం చిన దరఖాస్తు సమర్పణకు ఆన్‌లైన్ సదుపాయం కల్పిస్తామని. చెప్పారు. దరఖాస్తు అందిన గంటల్లోనే క్లెయిమ్‌ల పరిష్కారానికి ఈపీఎఫ్ఓ సరైన నిర్ణయం తీసుకున్నట్టు ఆయన వెల్లడించారు. ఉదాహరణకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు అందిన మూడు గంటల్లోనే ఈపీఎఫ్ విత్‌డ్రాయల్ క్లెయిమ్ పరిష్కారమవుతుందని వివరించారు.

గోవుల అక్రమ రవాణా!

రాజధాని ప్రతినిధి (విజయవాడ) : విజయవాడ రైల్వే పార్సిల్ కార్యాలయం నుంచి గోవుల అక్రమ రవాణా యథేచ్ఛగా సాగుతోంది. ఇది విజయవాడ కమర్షియల్ అధికారుల దృష్టికి వెళ్లకపోవడం పలుఅనుమానాలకు తావిస్తోంది. తాజాగా రాత్రి వాస్కోడిగామా నుంచి హౌరా వెళ్లే అమరావతి ఎక్స్‌ప్రెస్‌లో...విజయవాడ నుంచి ప్రత్యేక బోగీల ద్వారా గోవులను షాలిమార్‌కు అక్రమ రవాణా చేస్తున్నారనే సమాచారంతో ఒడిశా రాష్ట్రం రైలును నిలిపివేసి నాలుగు గంటలపాటు ఆందోళన చేపట్టారు. ఈ విషయం రైల్వే మంత్రి సురేశ్‌ప్రభు దృష్టికి తీసుకెళ్లడంతో దీనిపై విచారణ చేపట్టి బాధ్యులపై వెంటనే చర్యలు తీసుకోవాలని దక్షిణ మధ్య రైల్వే జీఎంను ఆదేలవించినట్లు విశ్వసనియ సమాచారం. విజయవాడ పార్సిల్ కార్యాలయం వద్ద అర్ధరాత్రి సమయంలో దీపాలు తీసివేసి గోవులను వ్యాగన్లలో ఎక్కిస్తున్నట్లు రైల్వే నిఘా విభాగం ప్రాథమిక విచారణలో తేలింది. విజయవాడ నుంచి వేల సంఖ్యలో గోవులను కబేళాకు తరలిస్తున్నట్లు భద్రక్ రైల్వేస్టేషన్‌లో నిరసన చేపట్టిన భజరంగ్‌దళ్ కార్యకర్తలు ప్రధానమంత్రి దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లినట్లు సమాచారం.

విజయవాడ -వారణాసి మధ్య స్పైస్‌జెట్

విమాన సేవలు ప్రారంభం

రాజధాని ప్రతినిధి ,(విజయవాడ) :

విజయవాడ- వారణాసి మధ్య స్పైస్‌జెట్ విమాన సేవలు నుంచి ప్రారంభమయ్యాయయి. దీంతో ఇప్పటి వరకూ చిన్న, మధ్య తరహాఈ విమానాలు నడిపిన గన్నవరం విమానాశ్రయం భారీ విమానాన్ని నడిపి చరిత్రనుమ సృష్టించింది. స్పైస్‌జెట్ సంస్థ బోయింగ్ 737 - 800 విమానాన్ని విజయవాడ నుంచి వారణాసికి ఏర్పాటు చేసింది. ఈ విమానంలో సీటింగ్ సామర్థ్యం 180 కాగా తొలిరోజున విజయవాడ నుంచి 156 మంది వారణాసికి పయనమైనట్లు విమానాశ్రయం డైరెక్టర్ మధు సూధనరావు తెలిపారు. నూతన టెర్మినల్ భవనంలో తొలి బోర్డింగ్‌పాస్‌ను స్పైస్‌జెట్ ప్రతినిధి ప్రమోద్,డీసీసీ శ్రీనివాసరావుతో కలసి ఆయన ప్రయాణీ కులకు బయలుదేరి మధ్యాహ్నం 1.30 గంటలకు చేరుకుంది. తరిగి మధ్యాహ్నం 2.45 గంటలకు బయలుదేరి సాయంత్రం 6.45 గంటలకు వారణాసి చేరుకుంటుంది. సాధారణంగా వారణాసి రైలు ప్రయాణం సుమారు 30 గంటలు పడుతుంది. ఇక విమానంలో వెళ్లాలంటే ఎయిర్ ఇండియా విమానంలో ఢిల్లీకి వెళ్లి అక్కడ నుంచి వేరొక విమానంలో వారణాసి చేరుకునేవారు. అయితే గన్నవరం నుంచి నేరుగా విమాన సేవలు అందుబాలులోకి రావడంతో కేవలం నాలుగు గంటల్లోనే వారణాసికి చేరుకోవచ్చని మధుసూధరరావు తెలిపారు. టికెట్ ధర రూ.5వేల నుంచి ప్రారంభమవుతుందన్నారు. కాశీవిశ్వనాథ దర్శనం అందుబాటులోకి రావడం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది.

రైల్వేజోన్‌కూడా హోదాలా చేస్తారా ?

న్యూఢిల్లీ : ఆంధ్రప్రదేశ్ ప్రజానీకం దీర్ఘకాలంగా రావాలని కోరుకుంటున్న వైజాగ్ రైల్వే జోన్ భవితవ్యం ప్రశ్నార్థకంగా నిలిచింది. రాష్ట్ర విభజనకు ముందు నుంచీ ఈ కోరిక ఒక బలమైన డిమాండ్‌గా ఉన్న సంగతి తెలిసిందూ. రాష్ట్ర విభజన అనంతరం ఈఇమాండ్ మరింతగా బలపడింది. 2014 ఎన్నికల్లో బీజేపీ -టీడీపీ కూటమి తాము అధికారంలోకి వస్తే ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా, వైజాగ్ రైల్వే జోన్ రెండు డిమాండ్లను నెరవేరుస్తామని హామీ ఇచ్చి ఉన్నాయి. రాష్ట్ర విభజన సందర్భంగా రూపొందించిన ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టంలోనూ ప్రధానమైన ఈ రెండు డిమాండ్లు ఉన్నాయి. ఇందులో ప్రత్యేక హోదా అంశాన్ని పాలక బీజేపీ -టీడీపీ కూటమి ఒక పథకం ప్రకారం నీరుగార్చిందనే విమర్శలు సర్వత్రా వినవస్తున్న సంగతి తెలిసిందే. ఇక రెండవ ప్రాధన్యమైన వైజాగ్ రైల్వేజోన్ విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు బయటకు మాత్రం చాల గట్టి స్వరాన్నే వినిపిస్తూ ఉన్నారు. కేంద్రంలోని బీజేపీ అగ్రనేలతో దీని విషయంలో ఏవిధమైన మంతనాలు లేదా చర్చలు జరిపా రనేది తెలియరాలేదు. ప్రత్యేక హోదా రాదని తెలుగు ప్రజలకు కాస్తనిదానగ్గైనా తెలిసిపోయంది. ఇక ఇపుడు అందరి దృష్టి వైజాగ్ రైల్వేజోన్ మీదనే కేంద్రీకృతమై ఉంది. కాగా, పొరుగు రాష్ట్రం ఒడిషా పాలక పక్షం బీజేడీ నుంచి ఎదురవుతున్న వ్యతిరేకత , కేవలం రాజకీయ లబ్ధికోసమే పాకులాడుతున్న బీజేపీ వైఖరీ వెరసి వైజాగ్ రైల్వే జోన్ సాధన ఎంత వరకు సాధ్యమనే ఆలోచనను రేపుతున్నాయి. 1996-97లో ఆగ్నేయ (సౌత్ ఈస్ట్రన్) రైల్వేజోన్ నుంచి వేరు చేసి ఈస్ట్‌కోస్ట్ రైల్వే జోన్‌ను ఏర్పాటు చేశారు. అనంతరం సాధ్యమనే ఆలోచనను రేపుతున్నాయి.

1996-97లో ఆగ్నేయ(సౌత్ ఈస్ట్రన్) రైల్వేజోన్ నుంచి వేరు చేసి ఈస్ట్‌కోస్ట్ రైల్వే జోన్‌ను ఏర్పాటు చేశారు. అనంతరం 2003లో వాల్తేర్ డివిజనును ఈస్ట్‌కోస్ట్ రైల్వే జోన్‌లో కలిపేశారు. వాల్తేరు డివిజనులోని 30 కిపైగా రైల్వేస్టేషన్లు ఒడిషాలోనే ఉన్నాయి. ఈస్ట్‌కోస్ట్ రైల్వేజోన్‌కు సమాకూరే ఆదాయంలో 52శాతంపైగా ఆదాయం ఒక్క వాల్తేరు డివిజన్ నుంచే సమకూరుతోంది. వాల్తేరు డివిజననును వదులుకునేందుకు ఒడిషా ఇష్టపడటం లేదు. ఈనేపథ్యంలో ఒడిషా ఇష్టాన్ని ఇష్టపడటం లేదు. ఈనేపథ్యంలో ఒడిషా ఇష్టాప్పి వ్యతిరేకిస్తూ ఆంధ్రప్రదేశ్ డిమాండ్ చేస్తున్న వైజాగ్ రైల్వే జోన్ ఏర్పాటుకు బీజేపీ కేవలం ఏడిటింగ్‌లోనే గెలుపొందగలిగింది. ఈఫలితాలను రానున్న 2019 సార్వత్రిక ఎన్నికల ప్రయోజనాలకు మలచుకోవాలనే రాజకీయ వ్యూహంతో ఉన్న బీజేపీ ప్రతిపాదిత రైల్వే జోన్ విషయంలోనూ రాజకీయకోణంతోనే ముడిపెట్టి వ్యవహరిస్తోందనే అనుమానాలు

బలపడుతున్నాయి. దరిమిలా, 2019 ఎన్నికల్లో ఒడిషాలో బీజేడీ ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్‌తోను ఎక్కువ అవసరాలున్నట్లు బీజేపీ వ్యవహరిస్తోంది. 2004లోనే వాల్తేరు డివిజనను వదులుకునేది లేదంటూ నవీన్‌పట్నాయక్ కేంద్రానికి రాసిన లేఖను అడ్డుపెట్టుకుని రాజకీయ పబ్బం గడుపుకోవచ్చనే తలపుల్లో బీజేపీ ఉన్నట్లు సమాచారం.

అదే జరిగితే ఆంధ్రుల డిమాండ్ వైజాగ్ రైల్వేజోన్ సాధనకు రాజకీయ అడ్డంకులు ఎదురైనట్లే ఈ అడ్డంకులను ఎదురైనట్లే ఈ అడ్డంకులు ఎదురైనట్లే ఈ అడ్డంకులను అధిగమించే రాజకీయ బలం, చిత్తశుద్ధి రెండూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు లేవని సగటు తెలుగు పౌరుడు అభిప్రాయపడుతున్నారు. వైజాగ్ రైల్వే జోన్ సాధన సమితి కన్వీనరు, సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జేవీ సత్యనారాయణ మూర్తి మాట్లాడుతూ వైజాగ్ ప్రధాన కార్యాలయంగా చేసుకుని ఆంధ్రప్రదేశ్‌లో ప్రత్యేక రైల్వేజోన్ ఏర్పాటుకు బీజేపీ సుముఖంగా లేదనేది బహిరంగ రహస్యమేనని ఘాటుగా విమర్శించారు. 2019 ఎన్నికల్లో లబ్ధికోసం తంటాలుపడుతు వాల్తేరు డివిజననును కోల్పోవడానికి ఇష్టపడని నవీన్‌పట్నాయక్ మాటను బేఖాతరు చేసే పరిస్థితి లేదని వివరించారు.

1 నుంచి ఇంటర్ పరీక్షలు

- ఎమ్మెల్సీ ఎన్నికల దృష్ట్యా మార్చి 9న పరీక్ష 19కి వాయిదా
- మంత్రి గంటా శ్రీనివాసరావు వెల్లడి

రాజధాని ప్రతినిధి- అమరావతి : మార్చి 1వ తేదీన ఇంటర్‌మీడియట్ పరీక్షలు ప్రారంభం కానున్నట్లు ఉన్నత విద్యాశాఖా మంత్రి గంటా శ్రీనివాసరావు చెప్పారు. సచివాలయంలోని తన ఛాంబర్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో గంటా మాట్లాడుతూ ఇంటర్ పరీక్షల నిర్వహణలో విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కల్గుకుండా ఏర్పాటు చేసినట్లు చెప్పారు. గత ఏడాదితో పోలిస్తే ఈ సంవత్సరం 14 శాతం మంది విద్యార్థులు ఎక్కువగా పరీక్షలు రాస్తున్నట్లు తెలిపారు. ఇంటర్ ప్రాక్టికల్స్‌ను ఈ ఏడాది తొలిసారిగా జంబ్లింగ్ పద్ధతిలో నిర్వహించామన్నారు. అయితే ఆరకొర ల్యాబ్ సౌకర్యాలు వున్న కొన్ని కళాశాలలు తమ దృష్టికి వచ్చాయని, వీటిపై చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఇంటర్ పరీక్షలకు ఈ సంవత్సరం మొత్తం 10,31,285 మంది హాజరుకానుండగా, వీరిలో మొదటి సంవత్సరం విద్యార్థులు 5,23,099 మంది, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 5,08,186 మంది వున్నారని వివరించారు. మొత్తం రాష్ట్రవ్యాప్తంగా 1445 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. పరీక్షా కేంద్రాలకు విద్యుత్ నిరంతరం సరఫరా జరిగేలా, దగ్గరలో జిరాక్స్ సెంటర్లను మూసివేసేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఆర్టీసీ అధికారులతో చర్చించి పరీక్షా కేంద్రాలకు రవాణాపరంగా ఎటువంటి ఇబ్బందుల్లేకుండా బస్సులు ఏర్పాటు చేస్తామన్నారు. మార్చి 9వ తేదీ ఉపాధ్యాయ గ్రాడ్యుయేట్స్ నియోజకవర్గాలకు సంబంధించిన ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ జరగనున్న నేపథ్యంలో ఆ రోజు జరగాల్సిన పరీక్షను మార్చి 19వ తేదీ నిర్వహిస్తామని చెప్పారు. సిట్టింగ్, ఫ్లయింగ్ స్క్వాడ్స్‌ను ఏర్పాటు చేయడంతోపాటు ఇప్పటికే పరీక్షల్లో పాల్గొనే సిబ్బందికి గుర్తింపు కార్డులు అందజేశామన్నారు. 35 సమస్యాత్మక పరీక్షా కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామని, అలాగే స్పాట్ వాల్యూయేషన్ కేంద్రాల్లోనూ సీసీ కెమెరాలు, బయోమెట్రిక్ మెషిన్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే కలెక్టర్లు, ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించామని, ఎలాంటి ఇబ్బందులు రాకుండా అవసరమైన అన్ని రకాల చర్యలకు ఆదేశాలు జారీ చేశామని మంత్రి గంటా చెప్పారు. విలేకరుల సమావేశంలో విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి ఆదిత్యనాథ్‌దాస్, ఇంటర్‌బోర్డు కమిషనర్ ఉదయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

సైనిక నిఘా సంస్థకు 'నల్లధనం' బాధ్యతలు

న్యూఢిల్లీ :

సైనిక నిఘా సంస్థ (డిఫెన్స్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీ-డీఐఏ)కు కేంద్ర ప్రభుత్వం నల్లధనం వివరాలను సేకరించే అధికారాన్ని కట్టబెట్టింది. అది ఇకపై విదేశాల నుంచి అనుమానాస్పద రీతిలో డిజిటల్ మార్గాలు, బ్యాంకుల ద్వారా జరుగుతున్న నగదు లావాదేవీల వివరాలను ఆర్థిక నిఘా విభాగం (ఫైనాన్సియల్ ఇంటెలిజెన్స్ యూనిట్-ఎఫ్ఐయూ) నుంచి తీసుకోవచ్చు హవాలా రూపంలో జరిగే లావాదేవీలు, ఉగ్రవాదులకు అందుతున్న నిధులను ఆరికట్ట చర్యల్లో భాగంగా ఈ నిర్ణయం తీసుకొంది.

ముఖ్యంగా జమ్మూ-కశ్మీర్, ఈశాన్య రాష్ట్రాల్లోని ఉగ్రవాదులకు అందుతున్న నిధులపై పూర్తి సమాచారం తెలుసుకోనున్నట్టు సంబంధిత అధికారులు తెలిపారు. వీటి ఆధారంగా ఆర్థిక నేరాలు అరికట్టడానికి కార్యాచరణ రూపొందిస్తుంది. గతంలో ప్రమాణ వ్యూహకర్త కె.సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో ఏర్పాటయిన కార్గిల్ కమిటీ చేసిన సూచన మేరకు డీఐఏ ఏర్పాటయింది. నల్లధనాన్ని గుర్తించే అధికారాన్ని ప్రస్తుతం 20 సంస్థలకు అప్పగించారు. అందులో సుప్రీంకోర్టు నియమించిన ప్రత్యేక దర్యాప్తు బృందం ఇంటెలిజెన్స్ బ్యూరో (ఐబీ) కూడా ఉన్నాయి. ఇవన్నీ ఆర్థిక నిఘా విభాగం నుంచి సమాచారం తీసుకోవచ్చు. ఇది నగదు లావాదేవీల నివేదికలు, సీమాంతర నగదు బదిలీలు, స్థిరాస్తుల కొనుగోళ్లు, అమ్మకాలు, అనుమానాస్పద లావాదేవీలపై సమాచారం సేకరిస్తుంది. నల్లధనం వివరాల సేకరణ డీఐఏ ప్రాథమిక బాధ్యత కానప్పటికీ మరో మార్గం ద్వారా కూడా సమాచారం సేకరించాలన్న ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నారు.

ఐఐటీల్లో అధ్యాపకుల కొరత

పార్లమెంటు స్థాయిగా సంఘం ఆవేదన

న్యూఢిల్లీ : ఐఐటీ, ఐఐఎం, వంటి ప్రతిష్ఠాత్మక విద్యా సంస్థల్లోనూ బోధన సిబ్బంది కొరత తీవ్రంగా ఉండడంపై పార్లమెంటు స్థాయి సంఘం ఆవేదన వ్యక్తం చేసింది. వీటిని వెంటనే భర్తీ చేసి, బోధనను మరింత ఆకర్షణీయ వృత్తిగా మార్చాలనియసూచించింది. భాజపా ఉంపీ సత్యనారాయణ జతియా అధ్యక్షతన 31 మంది సభ్యులతో మానవ వనరుల అభివృద్ధి శాఖపై ఏర్పాటయిన ఈ స్థాయి సంఘం వివిధ అంశాలను అధ్యయనం చేసింది. అధ్యాపకుల కొరత కారణంగా విద్యా ప్రమాణాలకు విఘాతం కలుగుతున్నట్టు గుర్తించింది. సమీప భవిష్యత్తులో పరిస్థితుల్లో మార్పు వచ్చే అవకాశాలు కనిపించడం లేదని వ్యాఖ్యానించింది. 'అధ్యాపక ఉద్యోగాలు ఖాశీగా ఉండడానికి రెండు కారణాలు కనిపిస్తున్నాయి. ఒకటి ..అధ్యాపక వృతిపై యువకులు ఆకర్షితులు కావడం లేదా? రెండు..పలు నిబంధనలతో భర్తీ ప్రక్రియ చాలా సుదీర్ఘ కాలం పాటు ఉండడమా?' అని ప్రశ్నించింది. దేశంలోని వనరుల అభివృద్ధి శాఖ పరిధిలోని ఉన్నత విద్యావిభాగం చర్యలు తీసుకోవాలని సూచించింది. సాంకేతిక విద్యా సంస్థల నుంచి ఉత్తీర్ణులవుతున్న వారికి ఉద్యోగ నైపుణ్యత ఉండడం లేదని. దీనిపై దృష్టి సారించాలని పేర్కొంది.

సిబ్బంది విద్యార్థులను సొంత పిల్లల్లా చూసుకోవాలి...

పాఠశాల సిబ్బంది విద్యార్థులను సొంత పిల్లల్లా చూసుకోవాలని.. ముఖ్యంగా ఇబ్బందుల్లో ఉన్నవారి పట్ల అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని జాతీయ వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్ (ఎన్‌సీడీఆర్‌సీ) వ్యాఖ్యానించింది. 2003లో ఉత్తర్‌ప్రదేశ్‌లోని మేరఠ్‌లో ఓ విద్యార్థి చనిపోయిన ఘటనకు సంబంధించి.. నిర్లక్ష్యంగా వ్యవహరించిన సెయింట్ మేరీస్ అకాడమీ పాఠశాలను బాధితుడి తల్లిదండ్రులకు రూ.10లక్షలు పరిహారంగా చెల్లించాలని ఆదేశించింది. ఆస్థమాతో బాధపడుతున్న సదరు విద్యార్థి విషను పరిస్థితుల్లో ఉన్న ప్పుడు పాఠశాల సిబ్బంది వెంటనే వైద్యం అందేలా చూడకుండా..తాము వచ్చే వరకూ వేచిచూశారని అతడి తల్లిదండ్రులు వినియోగదారుల ఫోరంలో ఫిర్యాదు చేశారు. దీనిపై విచారణ జరిపిన కమిషన్... పాఠశాల సిబ్బంది విలువైన సమయాన్ని వృథా చేశారని వ్యాఖ్యానించింది. కనీస జాగ్రత్త చర్యలైనా తీసుకోవాల్సిన బాధ్యత వారిపై ఉంటుందని పేర్కొంది.

దేశం అంటే శ్రద్ధలేదా ?

కేంద్రంపై సుప్రీం ఆగ్రహం

న్యూఢిల్లీ : విదేశాలు ప్రమాదకర వ్యర్థాలను మనదేశంలో పారవేసేందుకు అనుమతించి, అందుకు పరిహారంగా కేంద్ర ప్రభుత్వం డబ్బుతీసుకోవడంపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. దేశ పౌరుల ఆరోగ్యాన్ని పణంగా పెట్టి ప్రభుత్వం డబ్బు సంపాదిస్తోందని కోర్టు విమర్శించింది. విదేశాలు ప్రమాదకర వ్యర్థాలను మన దేశంలో పడేసేందుకు అధికారులు అనుమతి ఇస్తున్నారనీ, దీనివల్ల'అనే పౌరులపై ద్రుష్పభావాలు పడుతున్నాయని 'రీసెర్చ్ ఫౌండేషన్ ఫర్‌సైన్స్' అనే స్వచ్ఛంద సంస్థ గతంలో సుప్రీంకోర్టులో పిటిషన్ వేసింది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ జేఎస్ ఖేహర్, ధర్మాసనం ఈకేసును విచారించింది. స్వచ్ఛదం సంస్థ తరపు ఆదేశాలిచ్చినా అధికారులు అమలు చేయడం లేదనీ, కలుషిత పదార్థాలను భారత్‌లో పారవేసేందుకు అనుమతిస్తుండటంతో పౌరుల ఆరోగ్యం దెబ్బతింటోదని కోర్టుకు చెప్పారు. ఇది చాలా ముఖ్యమైన అంశమనీ, అధికారులు నిబంధనలను అతిక్రమించకూడదని జస్టిస్ జేఎస్ ఖేహర్ అన్నారు. సమగ్ర వివరాలతో ఒక అఫిడవిట్‌ను సమర్పించాల్సినదిగా సుప్రీంకోర్టు ప్రభుత్వాన్ని ఆదేశిస్తూ తదుపరి విచారణను మార్చి 31కి వాయిదా వేసింది. గతంలో అలస్కా ఆయిల్ లీకేజీ (1989) తో సంబంధం ఉన్నోడను గుజరాత్ గతంలో నాశనం చేయడానికి ప్రయత్నించగా సుప్రీంకోర్టు అనుమతి ఇవ్వలేదు.

విశ్వబ్రాహ్మణ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

అమలాపురం ప్రతినిధి : పట్టణ విశ్వబ్రాహ్మణ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం స్థానిక సామాజిక భవనంలో జరిగింది. దాకోజు భీమశంకరం అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి కట్టోజు సన్నయ్యదాసు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నూతన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా అనుపోజు శ్రీనివాస్, ఆవుపాటి వేణుగోపాలకృష్ణ, గౌరవాధ్యక్షుడిగా తాళాబత్తుల అప్పలాచార్యులు, కోశాధికారిగా ఓటూరి సాయికిరణ్, ఉపాధ్యక్షులుగా పట్నాల వెంకటరమణ, మానేపల్లి సత్యప్రకాష్‌లతో పాటు కార్యవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. జిల్లా సంఘ ప్రధాన కార్యదర్శి వీర్ని శేషుబాబు, తాళాబత్తుల లక్ష్మణరావు, దార్ల లోకనాథాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

సొసైటీ యాక్టు కిందకు ఏపీ జేఏసీ

జేఏసీ చైర్మన్ అశోక్‌బాబు

రాజధాని ప్రతినిధి ,(గుంటూరు) : ఏపీ జేఏసీని సొసైటీ యాక్టు కింద రిజిస్టర్ చేయించామని, జేఏసీ కార్యకలాపాలు ఇక నుంచి చట్టబద్ధంగానే జరుగుతాయని ఏపీ జేఏసీ చైర్మన్ పి. అశోక్‌బాబు తెలిపారు. గుంటూరులోని ఎన్జీఓ భవన్‌లో ఏపీ జేఏసీ రాష్ట్ర కార్యవర్గ సమావేశానికి హాజరైన అశోక్‌బాబు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జేఏసీ సొసైటీ యాక్టు కిందకు వచ్చిన తరువాత జరుగుతున్న మొదటి సమావేశమని చెప్పారు. తమ జేఏసీలో సంఘాలకు తప్ప వ్యక్తులకు ప్రాధాన్యత ఉండదని స్పష్టం చేశారు. గతంలో రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు ఇచ్చిన హామీలను తక్షణమే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని, జీతాలు పెంచాలని ఆయన డిమాండ్ చేశారు. సమానపనికి సమాన వేతనం ఇవ్వాలన్నారు. ఉద్యోగుల సమస్యలపై చంద్రబాబునాయుడు కలిసి వివరిస్తామని తెలిపారు. ప్రభుత్వ స్పందనను బట్టి భవిష్యత్ కార్యాచరణను సిద్ధం చేసుకుంటామని ప్రకటించారు. ఉద్యోగ సంఘాలన్నీ ఏకతాటిపై ఉంటేనే సమస్యలు పరిష్కారం అవుతాయని చెప్పారు. జేఏసీ ప్రధాన కార్యదర్శి ఐ.వి.రావు మాట్లాడుతూ ఉద్యోగుల ప్రధాన డిమాండ్లను పరిష్కరించడంలో ప్రభుత్వం కాలయాపన చేయడం సరికాదన్నారు. ఉద్యోగస్తులందరికీ హెల్త్ కార్డు అమలు చేయాలన్నారు. సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర ప్రభుత్వం స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగుల సమస్యలను పరిష్కరిస్తామని ముఖ్యమంత్రి హామీ ఇవ్వాలని , లేనిపక్షంలో భవిష్యత్ కార్యాచరణ రూపొందించాల్సి వస్తుందని హెచ్చరించారు.

కోళ్ల పరిశ్రమకు గడ్డుకాలం

- సీఆర్‌డీఏ ఆదేశాలతో బేజారెత్తుతున్న యజమానులు
- బ్యాంకు రుణాలు రద్దుకు రూ. 40 కోట్లు ఇవ్వనున్న సీఆర్‌డీఏ
- మూసివేతకు ఒప్పుకోని యజమానులు

రాజధాని ప్రతినిధి- తుళ్ళూరు : మండలంలో రాజధాని నిర్మాణంతో కోళ్ల పరిశ్రమ నిర్వాహకులకు కష్టకాలం దాపురించింది. రాజధాని గ్రామాల్లో 30కి పైగా ఫారాలు గత 10 సంవత్సరాలుగా నడుస్తున్నాయి. పూర్వీకుల

కంటి వ్యాధులు- లక్షణాలు

నేడు దాదాపుగా అందరికీ కంటిచూపు సమస్య ఎదురవుతున్నాయి. వయస్సుతో పాటు దృష్టిలోనూ తేడా వస్తుంది. ఇది సహజం.కానీ నేడు హైస్కూల్ చదివే పిల్లల నుంచే ఈ సమస్య ప్రారంభమవుతోంది. మరి దీనికి కారణమేంటి? కంటి చూపు తగ్గిపోవడానికి ఇప్పుడు వయస్సు ఒక్కటే కారణం కాదు. చాలా కారణాలు ఉంటున్నాయి. కంటిచూపు సరిగ్గా లేకపోతే మనం ఏ పనీ సరిగ్గా చేసుకోలేం. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకుని కళ్ళు మీద దృష్టి పెట్టాలి. కంటిచూపును కాపాడుకునే విషయంపై శ్రద్ధ వహించాలి. కంటి చూపుని దెబ్బతీసే కారణాల గురించి తెలుసుకోవాలి. కంటి ఆరోగ్యంపై అవగాహన పెంచుకోవాలి. మన దృష్టి తగ్గిపోవడానికి కారణాలు ఇవీ..

మన మనస్సులో ఉన్న భావాల్నే కళ్ళు పలికిస్తాయంటారు. మరి కళ్ళే సరిగ్గా లేకపోతే.... లోకమే శూన్యం అనిపిస్తుంది. అందుకే కళ్ళు వాటి గురించి చెప్పే విషయాలనూ పట్టించుకోవాలి. కళ్ళ వ్యాధుల్ని గురించి అవి ముందుగానే సూచించే లక్షణాలను గుర్తించాలి. తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. ముఖ్యంగా మనం చేయవలసిన పని కంటి మీద ఎక్కువ భారం పడకుండా చూసుకోవడం. ఇది కంటిచూపునే దెబ్బతీస్తుంది. కంటి ఆరోగ్యం గురించి చిన్నతనం నుంచే అవగాహన పెంచుకోవాలి. నేటి రోజుల్లో చాలామంది కంప్యూటర్లు, ఫోన్లు, ఇతరత్రా ఎలక్ట్రానిక్ గాడ్జెట్స్ ఎక్కువగా ఉపయోగిస్తున్నారు. వీటిని అతిగా వాడడం వల్ల కూడా కంటి సమస్యలు అధికంగా వస్తున్నాయి. ఎక్కువ సమయం కంప్యూటర్ మీద పనిచేయడం, అతి ఎక్కువగా ఫోన్లు ఉపయోగించడం వల్ల కంట్లో నరాలు, కంటిలో ఉండే కణజాలం దెబ్బతింటుందని అనేక అధ్యయనాలు చెబుతున్నాయి. అందుకే ఎప్పటికప్పుడు కంటి చూపులో వచ్చే మార్పులను గమనించుకోవాలి. కంటి సమస్యలను, వ్యాధులను ఎంత తొందరగా గుర్తిస్తే అంత తొందరగా మేల్కొనవారు అవుతారు. కళ్లు వాటికొచ్చే సమస్యలు లేదా వ్యాధుల గురించిన లక్షణాలను మనకు తెలియజేస్తూనే ఉంటాయి. మనమే అంత తొందరగా పట్టించుకోము. ఈ నిర్లక్ష్యమే కంటి చూపు కోల్పోయేందుకు కారణమవుతుంది. ఇలాంటి పరిస్థితి రాకుండా ఉండాలంటే కంటి వ్యాధుల లక్షణాలను ముందే తెలుసుకోగలగాలి.

మసక అనిపించడం

తరచుగా కళ్ళు మసకగా అనిపించడం, అక్షరాలుఅస్పష్టంగా కనిపించడం లాంటి లక్షణాలు కనిపిస్తే కంట్లో నరాలు బలహీనమవుతున్నాయని అర్థం. లేదంటే మీరు బీపీతో బాధపడుతున్నట్టే. ఈ రెండింటిలో ఏది కరక్టు అనేది నిర్ధారించుకుని తగిన జాగ్రత్తలు తీసుకోవాలి.

కళ్ళు పొడబారడం

కళ్ళు ఎప్పుడూ దురదగా ఉన్నట్టు ఉండడం, పొడిబారినట్లు ఉంటే అది సీవీఎస్ కంప్యూటర్ విజన్ సిండ్రోమ్‌గా గుర్తించాలి. దీనివల్ల కంట్లో తేమ ఇంకిపోయి పొడిబారిపోయి.

నీరు కారడం

కళ్ళు అస్తమానూ నీళ్ళు కారుతున్నాయా? ఇది కూడా ప్రమాదమే. ఇది ప్రమాదకరమైన ఏ వ్యాధి సంకేతమైనా కావచ్చు.వెంటనే వైద్యుడిని సంప్రదించి మందులు తీసుకోండి.

ఎక్కువ కాంతిని చూడలేకపోవడం

మిరుమిట్లుగొలిపే కాంతి వైపు చూడడం ఎవరికైనా కొంత ఇబ్బందిగానే ఉంటుంది. అయితే, కొంచెం బ్రైట్‌గా ఉన్న కాంతిని కూడా చూడలేకపోతే అది కంటి నరాల్లో వైఫల్యం అని తెలుసుకోవాలి. దీనిని ఫొటో సెన్సిటివిటీ అంటారు.

కనురెప్పల వాపు

కనురెప్పలు వాచాయంటే అక్కడ ఇన్‌ఫెక్షన్ ఉందని అర్థం. వెంటనే డాక్టరుని కలసి మందులు వాడకపోతే కంటి చూపుకే చేటు వస్తుంది.

కళ్ళు ఎరుపెక్కడం

కళ్ళు తరచుగా ఎర్రబారుతున్నాయా? ఇది కంటి మీద పడే తీవ్రమైన ఒత్తిడి వల్ల కావచ్చు లేదా సీవీఎస్ సిండ్రోమ్ కావచ్చు. కళ్ళు ఎరుపెక్కడంతో పాటు దురద కూడా ఉంటే అదొకకళ్లకలకగా లక్షణంగా గుర్తించాలి.

కంటిచూపు తగ్గడానికి కారణాలు!

కాంటాక్ట్ లెన్స్ : ఎక్కువ సమయం కాంటాక్ట్ లెన్స్ పెట్టుకుంటే అది కంటికి హాని చేస్తుంది. ఇది కంటిని పొడిబారిపోయేలా చేస్తుంది. ఇది దుమ్ము, ధూళి, మ్యూకస్ పేరుకు పోయేలా చేస్తుంది. చివరికి ఇవి ఇన్‌ఫెక్షన్‌కి దారితీస్తాయి. కంటికి హాని చేస్తాయి. కంటి చూపును కాపాడుకోవాలంటే మీ కళ్ళను ఎప్పటికప్పుడు శుభ్రపర్చుకోవాలి.

సర్జరీలు : ఇవి కూడా కంటిచూపునకు చేటు తెస్తాయి. ముఖ్యంగా లాసిక్ సర్జరీ ఇందుకు కారణమవుతుంది. సర్జన్ కార్నియాలోని కణాజాలంలోకి వెళ్ళేందుకు కీలకమైన పొరలను కట్ చేస్తారు. ఇది కార్నియాలోని నరాలను దెబ్బతీస్తుంది. అందుకే లాసిక్ సర్జరీ జరిగిన నెల రోజుల తర్వాత కళ్ళు పొడిబారిపోయే సమస్య ప్రారంభమవుతుంది. అందుకే సర్జరీ తర్వాత ఎప్పటికప్పుడు పరీక్షలు చేయించుకోవాలి.తగిన జాగ్రత్తలు తీసుకోవాలి.

గ్లకోమా : ఎలాంటి నొప్పీ లేకుండానే క్రమంగా పూర్తిగా కంటి చూపును కోల్పోయేలా చేస్తుంది. గ్లకోమా, ఇది వయస్సు మీరిన వారికే వస్తుందనుకోవడంపొరపాటు, ఎవరికైనా,ఎప్పుడైనా, ఏ వయస్సు వారికైనా ఈ వ్యాధి వచ్చే ప్రమాదం ఉంది. కళ్ళల్లో పేరుకుపోయే ద్రావణాలు నరాలపై ఒత్తిడి తీసుకొస్తాయి. ఇది చివరకు కంటి చూపు తగ్గిపోయేలా చేస్తుంది. ఈ సమస్యను అధిగమించాలంటే ఎప్పటికప్పుడు చెకప్ చేయించుకోవాలి.

బీపీ మందులు : రక్తపోటు, డిప్రెషన్‌కి వాడే కొన్ని రకాల మందులు కూడా కంటి సమస్యలను తెచ్చిపెడతాయి. ఇవి కళ్ళు పొడిబారిపోయేలా చేస్తాయి.దీర్ఘకాలంలో ఇది కంటిచూపు తగ్గిపోవడానికి కారణమవుతుంది.

అమరావతిలో వాకింగ్ ట్రాక్‌లు

మంత్రి మాణిక్యాలరావు

రాజధాని ప్రతినిధి-విజయవాడ : రాజధానిలో వాకింగ్ ట్రాక్‌లు చేస్తామని రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి పి.మాణిక్యాలరావు చెప్పారు. వాకర్స్ అసోసియేషన్ జిల్లా-202 క్యాబినెట్ ప్రమాణ స్వీకారమహోత్సవం పీబీ సిద్ధార్థ ఆడిటోరియంలో జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి మాట్లాడుతూ లయన్స్, రోటరీ, వాసవి, వాకర్స్ క్లబ్‌లు సమాజ సేవలో తమ వంతు పాత్రను పోషిస్తున్నాయని అభినందించారు. నడక ఆరోగ్యానికి మంచిదని చెప్పారు. ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ మాట్లాడుతూ ఎటువంటి అనారోగ్య సమస్యలు రాకుండా వృద్ధాప్యంలో కూడా సంతోషంగా ఉండాలంటే రోజూ వాకింగ్ చేయాలని సూచించారు. ప్రస్తుతం శరీరానికి వ్యాయామం లేకపోవడం వల్ల చిన్న వయసులోనే బీపీ,షుగర్ వస్తున్నాయన్నారు. వాకర్స్ క్లబ్ ఇంటర్నేషనల్ అధ్యక్షుడు సి.సీతారామయ్య మాట్లాడుతూ మహాత్మాగాంధీ అంతర్జాతీయ నిధి కింద తాము విరాళాలు సేకరించి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ నిధి సేకరణకు సభ్యులు సహకారం అందించాలని కోరారు. తమ సంఘానికి అమరావతి పరిధిలో ఐదు ఎకరాల స్థలాన్ని కేటాయించాలని కోరారు. అనంతరం వాకర్స్ జిల్లా గవర్నర్‌గా కొల్లూరి, ప్రధాన కార్యదర్శిగా సాయిరాం, కోశాధి కారిగా ఎ.శరాబందరావుతో సీతారామయ్య ప్రమాణ స్వీకారం చేయించారు. తొలుత సినీ హాస్యనటుడు జెన్నీ ప్రదర్శించిన మైమ్, చిన్నారుల నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో వాకర్స్ క్లబ్ ఇంటర్నేషనల్ మాజీ అధ్యక్షుడు ఎంవీ రావు, క్లబ్ సభ్యులు కృష్ణారావు, డి.కరుణశ్రీ, ఎ.అమరనాథ్, జీడీవీ ప్రసాదరావు, తొండెపు హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

త్వరలో వాటర్ రిసోర్స్ కార్పొరేషన్ ఏర్పాటు

సాగు ప్రాజెక్టులకు నిధుల కోత రాకుండా : సీఎం చంద్రబాబు వెల్లడి



రాజధాని ప్రతినిధి-అమరావతి : సాగునీటి ప్రాజెక్టులు సత్వర నిర్మాణానికి నిధుల కొరత సమస్య తలెత్తకుండా 'వాటర్ రీసోర్స్ కార్పొరేషన్' ఏర్పాటు చేయనున్నట్లు సీఎం చంద్రబాబు ప్రకటించారు. వెలగపూడి సచివాలయంలో ముఖ్యమంత్రి తన కార్యాలయంలో నీటి ప్రాజెక్టుల పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వచ్చే రెండు సీజన్లలో చిన్న, మధ్యతరహా పెండింగ్ ప్రాజెక్టులన్నీ పూర్తి చేయాలన్నారు. నదులతోపాటు చెరువులు, చెక్‌డ్యామ్‌లను కూడా అనుసంధానించాల్సిన అవసరం వుందని చెప్పారు. వంశధార ప్రాజక్టు నిర్వాసితులకు రూ.422 కోట్ల పరిహారం చెల్లించాలని నిర్ణయించగా, ఇప్పటివరకు రూ.1609 కోట్లు అందించామని అధికారులు సీఎం దృష్టికి తీసుకొచ్చారు. నిధులకు ఎటువంటిలోటు లేదని, మిగిలినవి కూడా నెలాఖరులోగా అందజేయాలని ముఖ్యమంత్రి సూచించారు. అలాగే వంశధర-నాగావి అనుసంధానికి సంబంధించిన ప్రతిపాదనలు త్వరితగతిన సిద్ధం చేయాలని ఆదేశించారు. పురుషోత్తపట్నం స్టేజ్-1 పనులకు ఆటంకం కలగకుండా అవసరమైన భూసేకరణ ఈ వారంలోనే పూర్తిచేయాలన్నారు. రూ.340 కోట్ల వ్యయంతో నిర్మించ తలపెట్టిన కాళంగి రిజర్వాయర్‌కు టెండర్లు పిలవాలని సీఎం సూచించారు. చింతలపూడి, పూలసుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టు, తారకరామ, తోటపల్లి రిజర్వాయర్, గాలేరు-నగరి హంద్రీనీవా, మడకశిర, పోతిరెడ్డిపాడు, గండికోట బాలాజీ,రిజర్వాయర్, మల్లెమడుగు, స్వర్ణముఖి ప్రాజెక్టుల పనులు ఎంతవరకు వచ్చాయో అడిగి తెల్సుకున్నారు. చిత్తూరు, అనంతపురం జిల్లాల తానునీటి అవసరాల కోసం జీడిపల్లి, గొల్లపల్లి ప్రాజెక్టుల నుంచి 6 టీఎంసీలను వినియోగించాలని చెప్పారు. పోలవరం ప్రాజెక్టు అత్యంత కీలకమని, దీనిని ఎట్టిపరిస్థితిల్లో రెండేళ్ళలో పూర్తయ్యేలా అధికారులు, కాంట్రాక్టర్లు కృషి చేయాలని కోరారు. స్పిల్‌వే ఎర్త్‌వర్క్ పనులు ఈనెల 26కి, స్పిల్‌వే చానల్ తవ్వకం పనులు ఊమే 31నాటికి పూర్తిచేయాలని లక్ష్యాన్ని నిర్దేశించారు. ఈ సమీక్షలో మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, ఆర్థికశాఖ ప్రత్యేక ప్రధానకార్యదర్శి అజయ్‌కల్లాంచ సీఎం ముఖ్యకార్యదర్శి జి.సాయిప్రసాద్, జల వనరులశాఖ ముఖ్యకార్యదర్శి శశిభూషణ కుమార్, ఈఎన్‌సీ వెంకటేశ్వరరావు, ట్రాన్స్‌టాయ్, త్రివేణి సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

తానా సదస్సు వెబ్‌సైట్ ప్రారంభం

హైదరాబాద్ : ఈ ఏడాది తానా మహోత్సవాల్ని మే 26,27,28 తేదీల్లో అమెరికా మిసోరి రాష్ట్రం సెయింట్ లూయిస్ నగరంలో నిర్వహించనున్నారు. 'ఎల్లలు లేని తెలుగు.. ఎప్పటికీ వెలుగు' అనే సందేశంతో ఈ ఏడాది ఉత్సవాల్ని నిర్వహిస్తున్నారు. ఈ మహోత్సవాల సమాచారంతో 'తానా 2017.ఆర్గ్ వెబ్‌సైట్‌ను నిర్వాహకులు చదలవాడ కూర్మనాథరావు, అధ్యక్షుడు జంపాల చౌదరి, సతీష్‌వేమన తదితరుల సమక్షంలో ప్రారంభించారు.

28 వరకు నామినేషన్ల స్వీకరణ

- ఏపీలో 9, తెలంగాణలో ఒక స్థానానికి ఎన్నిక
- మార్చి 17న పోలింగ్, 20న ఓట్ల లెక్కింపు

హైదరాబాద్ : ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో స్థానిక సంస్థల కోటాలో ఎమ్మెల్సీ స్థానాలకు ద్వైవార్షిక ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైంది. ఏపీలో 8 స్థానిక సంస్థలకు సంబంధించి 9 ఎమ్మెల్సీ స్థానాలు, తెలంగాణలో ఒక స్థానిక సంస్థకు సంబంధించి ఒక స్థానానికి ఎన్నిక జరగనుంది. 28వ తేదీ వరకు నామినేషన్లు స్వీకరిస్తారు. మార్చి 1న పరిశీలన జరుగుతుంది. నామినేషన్ల ఉపసంహరణలకు తుది గడువు మార్చి 3వ తేదీ పోలింగ్ మార్చి 17వ తేదీ ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు, ఓట్ల లెక్కింపు 20వ తేదీ జరుగుతుంది. ఏపీలోని అనంతపురం, కడప, నెల్లూరు, పశ్చిమగోదావరి, తూర్పుగోదావరి, శ్రీకాకుళం, చిత్తూరు, కర్నూలు స్థానిక సంస్థలు, తెలంగాణలోని హైదరాబాద్ స్థానిక సంస్థ కోటా నుండి ఈ ఎన్నికలు జరగనున్నాయి. అనంతపురం స్థానిక సంస్థల నియోజకవర్గం నుండి ఎమ్మెల్సీగా ఉన్న మెట్టు గోవిందరెడ్డి, కడప ఎమ్మెల్సీ సిహెచ్.నారాయరెడ్డి పదవీకాలం మార్చి 29వ తేదీతో ముగియనుండగా, నెల్లూరు స్థానిక సంస్థల నియోజకవర్గం ఎమ్మెల్సీ వాకాటి నారాయణరెడ్డి, పశ్చిమగోదావరి జిల్లా నుండి అంగర రామ్మోహన్‌రావు, మేకా శేషు బాబు, తూర్పుగోదావరి నుండి బొడ్డు భాస్కర రామారావు, శ్రీకాకుళం నుండి పిరుకట్ల విశ్వప్రసాదరావు, చిత్తూరు నుండి టి. నరేష్‌కుమార్‌రెడ్డి, కర్నూలు స్థానిక సంస్థల నియోజకవర్గ ఎమ్మెల్సీ శిల్పా చక్రపాణిరెడ్డి పదవీ కాలం మే 1వ తేదీతో ముగియనుంది. అలాగే తెలంగాణ నుండి గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ స్థానిక సంస్థ నియోజకవర్గ ఎమ్మెల్సీ సయ్యద్ అమీనుల్ హసన్ జాఫ్రీ పదవీ కాలం మే 1వ తేదీతో ముగుస్తుంది. ఈ ఖాళీల భర్తీకి ఎన్నికలు జరగనున్నాయి.

ఎన్నికల్లో అవినీతిని నేరంగా పరిగణించాలి

ఈసీకి రాష్ట్రాల వినతి

న్యూఢిల్లీ : ఎన్నికల్లో అవినీతిని కాగ్నజబుల్ (వారెంట్ లేకుండా అరెస్టు చేసే) నేరంగా పరిగణించాలని చాలా రాష్ట్రాలు కోరుతున్నాయని ఎలక్షన్ కమిషన్ తెలిపింది. ఎన్నికల్లో ధన వినియోగాన్ని అరికట్టడానికి పథకాలు రూపొందించే దిశలో ఉన్నామని, ప్రస్తుం ఎన్నికల్లో అవినీతి నాన్‌కాగ్నజబుల్ నేరంగా పరిగణిస్తున్నారన్నారు. దీంతో శిక్షాస్మృతిలోని సెక్షన్ 71బి, 171బి,171 ప్రకారం ఒక ఏడాది జైలు శిక్ష, అపరాధ రుసుం, లేదా రెండూ విధించే అవకాశం ఉంది. ఓటర్లకు లంచం ఇవ్వడాన్ని కాగ్నజబుల్ నేరంగా పరిగణిస్తూ చట్టసవరణ చేపట్టాలని కొన్నేళ్ల క్రిందట ఎలక్షన్ కమిషన్, కేంద్ర హోంశాఖను కోరాయి. దీనిపై స్పందించిన హోంశాఖ " చట్టసవరణ బిల్లు 2012" ను చేపట్టింది. దీనికి దేశంలోని సగానికి పైగా రాష్ట్రాలు ఆమోదించాయన్నారు.

అంగీకారం తెలిపిన రాష్ట్రాల్లో అసోం, గుజరాత్, హరియాణ, పంజాబ్, ఉత్తరప్రదేశ్ తది తర రాష్ట్రాలు ఉన్నాయన్నారు. ఈ ముసాయిదాపై సత్వరమే స్పందించాలని చీఫ్ ఎలక్షన్ కమిషనర్ నసీంజైదీ, కేంద్ర హోంశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌కు 2016 డిసెంబరు 1న లేఖ రాశామన్నారు. ఎన్నికల్లో ఓటర్లకు నగదును పంచడం కాగ్నజబుల్ నేరంగా భావిస్తే ఎన్నికల కమిషన్ తీవ్రంగా పరిగణించి కఠినచర్యలు తీసుకునే అవకాశం ఉంటుంది. స్వేచ్ఛగా, స్వతంత్రంగా జరగాల్సిన ఎన్నికల్లో ధనప్రాబల్యం పెరిగిపోతుందని కమిషన్ భావిస్తోంది. ఎన్నికల్లో లంచాలను నివారించడానికి కమిషన్‌కు అధికారాలను బదలాయించాలని న్యాయమంత్రిత్వ శాఖను కోరినా ప్రయోజనం లేకపోయింది.

అయితే ఎన్నికల్లో అంగబలం ప్రదర్శిస్తున్న వారిపై మాత్రం రాజ్యాంగంలో 324 ఆర్టికల్ ప్రకారం ప్రస్తుతం కేసులు నమోదు చేస్తోంది మరోసారి తమ ప్రతిపాదనను హోం మంత్రిత్వశాఖకు పంపామని చీఫ్ ఎన్నికల అధికారి జైదీ వెల్లడించారు.

బడా కంపెనీలకు భూముల ధారాదత్తం

పీసీసీ చీఫ్ డాక్టర్ ఎన్. రఘువీరారెడ్డి



రాజధాని ప్రతినిధి,(విజయవాడ) : అమరావతి రాజధాని నిర్మాణం పేరిట రైతుల నుంచి సేకరించిన వేలాది ఎకరాల భూమిని బడా కంపెనీలకు అత్తపొమ్ము అల్లుడు దానం చేసిన చందంగా సీఎం చంద్రబాబు నాయుడు ధారాదత్తం చేస్తున్నారని పీసీసీ చీఫ్ డాక్టరు ఎన్. రఘువీరారెడ్డి ఆరోపించారు. విజయవాడలోని ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (పీసీసీ) రాష్ట్ర కార్యాలయంలో రఘువీరారెడ్డి అధ్యక్షతన అమరావతి రాజధాని రైతు, రైతుకూలీల పరిరక్షణ కమిటీ సమావేశం జరిగింది. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ, ఏడాదికి మూడు పంటలు పండే... అరుదైన , సారవంతమైన భూములను రైతుల నుంచి రాజధాని నిర్మాణం పేరిట బలవంతంగా తీసుకుని, చివరకు వాటిని విదేశీ కంపెనీలకు, బడా వ్యాపారవేత్తలకూ కట్టబెడుతున్నారని దుయ్యబట్టారు. 29 గ్రామాల్లోని లక్ష 44వేల మంది రైతుల మనోభావాలకు అనుగుణంగా కాంగ్రెస్ ఆధ్వర్యంలో రాజధాని కమిటీ పోరాడుతుందని స్పష్టం చేశారు. ఏపీ రాజధాని ప్రాంతంలో ప్రభుత్వ వైఖరిపై ప్రశ్నించిన వారిని అరెస్టులు చేయడం దారుణమని వాపోయారు. సీఎం అతిథి గృహానికి కూతమేటు దూరంలో రోజూ ఇసుక భారీగా లారీల్లో తరలిపోతున్నా, ప్రభుత్వం పట్టనట్టు ఉందని ఆరోపించారు. అనంతరం రాజధాని రైతు, రైతుకూలీల పరిరక్షణ కమిటీ సమావేశంలో తీసుకున్న నిర్ణయాల్ని రఘువీరారెడ్డి వెల్లడించారు. రాజధాని ప్రాంత రైతులకు సీఎం ఇచ్చిన ఏ హామీ అమలు కాలేదని, దీనిపై ఈ నెల 23న సీఎం చంద్రబాబుకు లేఖ రాస్తామని చెప్పారు. అమరావతి రాజధాని నిర్మాణాన్ని సత్వరమే పూర్తి చేయాలని, రాజధానిలోని 29 గ్రామాల్లోని లక్షా 44వేల మంది రైతుల హక్కులు కాపాడాలని, రాజధాని పరిధిలో అమలులో వున్న 144, 30 పోలీస్ సెక్షన్లను పూర్తిగా తొలగించాలని డిమాండు చేశారు. ఈ సయావేశంలో అమరావతి రాజధాని రైతు, రైతుకూలీల పరిరక్షణ కమిటీ ఛైర్మన్ బండ్ల పున్నారావు (ఛైర్మన్) , కో-ఆర్డినేటరు టీజేఆర్ సుధాకర్ బాబు, గుంటూరు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మక్కెన మల్లికార్జునరావు, విజయవాడ నగర అధ్యక్షులు మల్లాది విష్ణు, వహీద్ అహ్మద్, పాకీల సూరిబాబు , కన్వీనర్ నెలకుదుటి వెంకటయ్య, ప్రధాన కార్యదర్శి గిడుగు రుద్రరాజు పాల్గొన్నారు.

స్మృతికి ఊరట

అలహాబాద్ : కేంద్ర జౌళి శాఖ మంత్రి స్మృతి ఇరానీకి ఢిల్లీ హైకోర్టు ఊరట కల్పించింది. ఆమె చదివిన 10వ, 12వ తరగతుల రికార్డులను పరిశీలించేందుకు అనుమతించాలని సీబీఎస్‌ఈకి కేంద్ర సమాచార కమిషన్ (సీఈసీ) ఇచ్చిన ఆదేశాలను ఢిల్లీ హైకోర్టు నిలుపుదల చేసింది. కేంద్ర సమాచార కమిషనర్ శ్రీధర్ ఆచార్యులు ఇచ్చిన ఆదేశాల్లో స్మృతి ఇరానీ విద్యార్హతల వివరాలు వ్యక్తిగత సమాచారం కాదని స్పష్టం చేశారు. ఆమె చదివిన 10వ, 12వ, తరగతుల రికార్డులను పరిశీలించేందుకు అనుమతి ఇవ్వాలని సీబీఎస్‌ఈని ఆదేశించారు. దీనిపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ సీబీఎస్‌ఈ ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించింది. ప్రదాన మంత్రి నరేంద్ర మోడీ డిగ్రీ విద్యార్హతల గురించి కూడా ఆయన ఇదేవిధంగా ఢిల్లీ విశ్వవిద్యాలయాన్ని ఆదేశించారు.

తిరుపతిలోనూ నీట్ పరీక్షా కేంద్రం

- పీజీ మెడికల్ విద్యార్థులకు క్వాలి ఫైయింగ్ మార్కులు తగ్గింపు
- కేంద్రమంత్రి నడ్డా సానుకూలం
- మంత్రి కామినేని వెల్లడి

రాజధాని ప్రతినిధి-అమరావతి : ఏపీలో నీట్ కేంద్రాల పెంపుకు, పీజీ విద్యార్థులకు క్వాలిఫైయింగ్ మార్క్‌తగ్గింపుకు కేంద్ర ఆరోగ్యవైద్యశాఖా మంత్రి జేపీ నడ్డా సానుకూలత వ్యక్తం చేసినట్లు మంత్రి డాక్టర్ కామినేని శ్రీనివాస్ తెలిపారు. ఆయన ఢిల్లీలో కేంద్ర మంత్రితో భాటీ అయి రాష్ట్రానికి సంబంధించిన పలు సమమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా పై సమస్యలనపై మంత్రి సానుకూలంగా స్పందించారని తెలిపారు. అయితే ఎంత మొత్తంలో పీజీ క్వాలిఫైయింగ్ మార్కులు తగ్గించాలనేది మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా నిర్ణయిస్తుందన్నారు. దీనివల్ల ఒక్క మన రాష్ట్ర పీజీ విద్యార్థులకు మేలు కల్గుతుందన్నారు. అలాగే ప్రస్తుతం విజయవాడ, విశాపట్నం నగరాలకు నీట్ కేంద్రాలు మంజూరు గాక, ఇప్పుడు అదనంగా తిరుపతికి మంజూరవుతుందన్నారు. ఎయిమ్స్ నిర్మాణానికి సంబంధించి చర్చించగా ఇంటర్నేషనల్ ఆర్కిటెక్చర్ సంస్థ అయిన బిట్స్‌కు ఆహ్వానం పంపినట్లు నడ్డా తెలిపారని కామినేని చెప్పారు. త్వరలో ఏపీ ప్రభుత్వంతో ఎయిమ్స్ నిర్మాణంపై సమావేశం కానున్నట్లు కేంద్రమంత్రి వెల్లడించారన్నారు. పీఎంఎస్ఎస్‌వై పథకం కింద రాష్ట్రంలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల అభివృద్ధికి నిధులు ఇవ్వాలని కోరగా, ఇప్పటికే విజయవాడ, అనంతరం మంజూరు చేశామని, అవసరాన్ని బట్టి మరిన్ని మంజూరు చేయడానికి కూడా కేంద్రం సిద్ధంగా వున్నట్లు చెప్పారన్నారు. గుంటూరు ఆసుపత్రిలో వైరజజీ ల్యాబ్, నెల్లూరులో ట్రామాకేర్ ఏర్పాటు, రేఇయో థెరపీకి నిధులు, మెడికల్ కాలేజీల అప్‌గ్రేడేషన్ కింద రెండవ వాయిదా నిధులు త్వరగా మంజూరు చేయలని కామినేని కోరారు. అనంతరం కేంద్ర పర్యావరణ మంత్రి అనిల్ మాదవ్ ధావేను కల్సి కొల్లేటి కోట బ్రిడ్జి శంకుస్థాపనకు రావాలని ఆహ్వానించారు. కాంటూరు కుందిపు, జిరాయితీ భూములపై కామినేని చర్చించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు.

ఒకవైపు ఎమ్మెల్సీసీట్లు... మరొకవైపు కేబినేట్ విస్తరణలో మంత్రి పదవిచోటు

- పశ్చిమ జిల్లాలో ఆశావహుల ఉత్కంఠ...
- శాసనసభ్యుల కోటాలో జిల్లా మహిళకు ఎమ్మెల్సీ సీటు దక్కేనా...?

అన్నంరెడ్డి సుబ్బారావు, రాజధాని ప్రతినిధి-కొయ్యలగూడెం, : స్థానిక సంస్థల ప్రతినిధుల కోటాలో జిల్లాలో గల రెండు ఎమ్మెల్సీ స్థానాలకు రాష్ట్ర శాసనసభలో ఎమ్మెల్యేల కోటాలో ఏడు ఎమ్మెల్సీ స్థానాలకు వచ్చే మార్చిన 17న ఎన్నికలు జరుగుతున్నారు. స్థానిక సంస్థల ప్రతినిధుల కోటా ఎమ్మెల్సీస్థానాలకు నామినేషన్‌ల ప్రక్రియ ప్రారంభమయింది. ఫిబ్రవరి 28వ తేదీతో నామినేషన్‌లకు గడువు ముగుస్తుంది. కాగా ఎమ్మెల్యే కోటాలో ఎన్నిక కావలసిన 7 ఎమ్మెల్సీ స్థానాలకు నామినేషన్‌ల ప్రక్రియ ఈనెల 28న ప్రారంభమై మార్చి 7న ముగుస్తుంది. రాష్ట్రంలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రక్రియ మార్చి 20వ తేదీ ముగుస్తుంది. ఆ తర్వాత మార్చి 29 ఉగాది పండుగలోపే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తన మంత్రి వర్గాన్ని పునర్‌వ్యవస్థీకరించే అవకాశాలు ఉన్నాయని అధికార పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. జిల్లాలో తెలుగు దేశంపార్టీకి చెందిన శాసనసభ మండలి విప్ అంగరరామ్మోహనరావు, వైఎస్సార్ కాంగ్రెస్‌కి చెందిన మేకాశేషు బాబుల ఎమ్మెల్సీల పదవీకాలం ముగియునుండటంతో ఆరెండు స్థానాలకు ప్రస్తుతం ఎన్నికలు జరుగుతున్నాయి. అధికార తెలుగుదేశం పార్టీ కే దక్కే ఆ రెండు స్థానాలకు ఇంకా అభ్యర్థులను ఆ పార్టీ నాయకత్వం ఖరారు చేయలేదు. ప్రస్తుతం ఎమ్మెల్సీగా ఉన్న అంగరరామ్మోహన్‌రావుతో పాటు వివిధ సామాజిక వర్గాల వారు తమసామాజిక వర్గాలను గురిచేస్తున్న తమకు ఈ సారి ఎమ్మెల్సీ టిక్కెట్ ఇవ్వాలని అధిష్టానంపై వత్తిడి పెంచుతున్నారు. పార్టీ అధినేత గతంలో ఇచ్చిన హామీమేరకు తనకు ఈ సారి అవకాశం ఇవ్వాలని ఏలూరు మాజీ ఎమ్మెల్యే అంబికాకృష్ణ, మాజీ మంత్రి కొత్త పల్లి సుబ్బారాయుడు కూడా ఎమ్మెల్సీ సీటుకోసం తనదైనశైలిలో ప్రయత్నిస్తున్నారు. రెండు స్థానాల్లో ఒకటి బి.సి.సామాజిక వర్గాల వారికి మరొకటి ఇతర సామాజిక వర్గాల వారికి కేటాయించే అవకాశం ఉందని పార్టీవర్గాల విశ్లేషిస్తున్నాయి. కాపు సామాజిక వర్గానికి కేటాయించే స్థానం విషయంలో ఉభయగోదావరి జిల్లాలను కలిపి యూనిట్‌గా పరిశీలించే పరిస్థితి కూడా లేకపోలేదని ఆ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. ఇదిలా ఉండగా శాసనసభ్యులు కోటాలో ఖరారు అవుతున్న 7 ఎమ్మెల్సీ స్థానాలలో మాజీస్పీకర్ కె.ప్రతిభా భారతిస్థానం కూడా ఉంది. శాసనసభ్యుల కోటాలో ఎన్నికలు జరిగే 8 ఎమ్మెల్సీ స్థానాలలో మహిళలకు ఎన్నిస్థానాలు కేటాయిస్తారన్నది చర్చనీ యాంశంగా మారింది., ఈనెల రెండవ వారంలో జాతీయ మహిళా పార్లమెంటరియన్ సదస్సును ఘనంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించింది. ఈ నేపథ్యంలో కనీసం రెండు ఎమ్మెల్సీ స్థానాలకై మహిళలకు కేటాయించకపోతారా అని జిల్లాకు తెలు

ఏబీవీపీ బరితెగింపు

- ఢిల్లీ విద్యార్థులు, ఉపాధ్యాయులపై దాడి
- మౌన ప్రేక్షకులైన పోలీసులు
- సెమినార్‌ని అడ్డుకున్న గూండాలు

ఢిల్లీ: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అండ చూసుకుని ఆర్ఎస్ఎస్ పరివార్‌లో భాగమైన ఏబీవీపీ ఢిల్లీలో మరోసారి రెచ్చిపోయింది. ఢిల్లీ యూనివర్సిటి పరిధిలోని రమ్‌జాస్ కాలేజిలో సెమినార్‌కు ఆల్ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్(ఏఐఎస్ఏ) కార్యకర్తలు రాకుండా ఏబీవీపీ అడ్డుకుంది. సెమినార్‌కు జేఎన్‌యూ విద్యార్థులు ఒమర్ ఖలీద్, షెహ్లా రషీద్‌ను ఆహ్వానించినందుకు ఏఐఎస్ఏ కార్యకర్తలు, వారిని సమర్థిస్తున్న విద్యార్థులపైన ఏబీవీపీ దాడికి దిగింది. ఏబీవీపీ వైఖరిని నిరసిస్తూ అనేక మంది విద్యార్థులు, ఉపాధ్యాయులు జరిపిన ప్రదర్శనపైన ఏబీవీపీ గూండాలు దాడిచేసి కొట్టారు. ఈ సందర్భంగా రెండు గ్రూప్‌ల మధ్య జరిగిన ఘర్షణలో అనేక మందికి గాయాలయ్యాయని,40 మంది విద్యార్థులను అదుపులోకి తీసుకున్నట్టుగా పోలీసులు తెలిపారు. ఏబీవీపీ హింసాకాండకు వ్యతిరేకంగా ప్రదర్శన జరిపిన విద్యార్థులు, ఉపాధ్యాయులపైన దాడిచేయటంతో ఘర్షణ చోటుచేసుకుంది. మంగళవారం రంజాస్ కాలేజిలో సెమినార్ జరగకుండా ఏబీవీపీ గూండాలు అడ్డుకున్నారు. సెమినార్ జరిగే గదికి తాళంవేసేసి జేఎన్‌యూ విద్యార్థులను సెమినార్‌కు అనుమతించిన వారంతా జాతి వ్యతిరేకులని, వారిపైన రాళ్లు విసిరారు. ఈ దశలో జేఎన్‌యూ విద్యార్థులకు పంపిన ఆహ్వానాలను కాలేజి అధికారులు ఉపసంహరించుకున్నారు. గూండాయిజానికి పూనుకున్న ఏబీవీపీ కార్యకర్తలపై చర్య తీసుకోవాలని విద్యార్థులు, ఉపాధ్యాయులు డిమాండు చేశారు. మౌరీస్ నగర పోలీసు స్టేషన్ వద్ద నిరసన ప్రదర్శనకు యత్నించారు. అయితే, ఈ ప్రదర్శన జరగకుండా ఏబీవీపీ వారు అడ్డుకున్నారు. రంజాస్ కాలేజీ ఆవరణలోనే ' చిక్కుకుపోయిన విద్యా ర్థులను'ఏబీవీపీ నుంచి రక్షించేందుకు ఏఐఎస్ఏ సభ్యులు ప్రయత్నించారు. ఏబీవీపీ వారు రాళ్లురువ్వి జరిపిన దాడిలో అనేక మంది విద్యార్థులు, ముగ్గురు ఉపాధ్యాయులు గాయపడినట్టు ఢిల్లీ యూనివర్సిటీ ఉపాధ్యాయ అసోసియేషన్ సభ్యులు అభదేవ్ తెలిపారు.

ఏబీవీపీ గూండాలు విద్యార్థులని బూతులు తిడుతూ మహిళలు చివరకు జర్నలిస్టులపై కూడా దాడిచేశారు. హింసాకాండకు పాల్పడిన ఏబీవీపీ గూండాలను ఇంతవరకు ఎందుకు అరెస్టు చేయలేదని జేఎన్‌యూ విద్యార్థి యూనియన్ మాజీ సభ్యురాలు షెహ్లా రషీద్ ప్రశ్నించారు. పోలీసులు ఏబీవీపీ గూండాలతోనే చేరిపోయారని ఆమె విమర్శించారు. హింసాకాండ జరుగుతున్న సమయంలో పెద్ద సంఖ్యలో పోలీసులు ఉన్నప్పటికీ మౌనంగా ఉండి పోయారని ఆమె విమర్శించారు. పరిస్థితి మరింత ఉద్రిక్తం కాకుండా 46 మందిని అదుపులోకి తీసుకున్నామని, ప్రస్తుతం పరిస్థితి అదుపులో ఉందని పోలీసులు తెలిపారు.

దివ్యాంగులకు ఉచిత ఆపరేషన్లు

జిఎన్.రావ్,అమలాపురం ప్రతినిధి : పోలియో, రెండు కాళ్ళతో నడవలేనివారు, కాలు వంగి ఉన్నవారికి చిన్నతిరుపతి, పెద్దతిరుపతిలో బాలాజీ వికంలాంగుల ఆసుపత్రిలో ఉచితంగా ఆపరేషన్లు చేయనున్నారు. ఈ అవకాశాన్ని రాష్ట్రవ్యాప్తంగా ఉన్న దివ్యాంగులు వినియోగించుకోవాలని ఆంధ్రప్రదేశ్ దివ్యాంగుల మహాసంఘటన్ రాష్ట్ర అధికార ప్రతినిధి నిమ్మకాయల సురేస్ ఒక ప్రకటన ద్వారా తెలిపారు. సోమ, బుధ, శుక్రవారాల్లో దివ్యాంగులకు పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి అపరేషన్లు చేస్తారన్నారు. పరీక్షలు చేయించుకునేవారు 2ఫొటోలు, సదరం మెడికల్ బోర్డు సర్టిఫికెట్, ఆధార్, రేషన్ కార్డులను వెంట తీసుకువెళ్ళాలని సురేష్ తెలిపారు.

అయినవిల్లి వినాయకుడి అన్నదాన ట్రస్టుకు రూ.లక్ష విరాళం

పి.గన్నవరం ప్రతినిధి : అయినవిల్లి సిద్ధివినాయక ఆలయంలో నిత్య అన్నదాన ట్రస్టుకు అమలాపురం రూరల్ మండలం బండారులంకకు చెందని గంటి సుబ్బలక్ష్మి సిద్ధివినాయక స్వామివారిని దర్శించుకుని పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామివారి అన్నదాన ట్రస్టుకు వారి తల్లితండ్రులు తాతా కామేశ్వరరావు, సత్యవతి పేరున రూ.లక్ష విరాళాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ రావిపాటి సుబ్బరాజు, ప్రధాన అర్చకులు మాచరి సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

కళాశాలల్లో వీడ్కోలు వేడుకలు.. అధ్యాపకులకు సన్మానం

కోనసీమ-జిఎన్.రావ్ : ముమ్మిడివరం రావుబహుదూర్ రఘుపతి వెంకటరత్నం నాయుడు డిగ్రీ కళాశాలు, శ్రీకృష్ణదేవరాయ జూనియర్ మహిళా కాలశాలల్లో విద్యార్థినిలు వీడ్కోలు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాలలో విద్యార్థినీలు ఆటపాటలతోను, అలాగే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని పురస్కరించుకుని తెలుగు అధ్యాపకులు వైవి.రమణమూర్తి, గాయత్రీలను ఘనంగా సత్కరించారు. ఈ వేడుకల్లో కళాశాల కరస్పాండెంట్ టిఎస్‌కె.చక్రవర్తి డైరక్టర్ గణేశుల బ్రహ్మానందం, పి.వేణుగోపాల్, జివి.శ్రీరామ్మూర్తి, కెబివి.మోహనరావు, వై.వీరాస్వామి తదితరుతరులు పాల్గొన్నారు.

క్రమశిక్షణతో విద్యాభ్యాస్యం సాగాలి : సిఐ వైఆర్‌కె

జిఎన్.రావ్ , అమలాపురం ప్రతినిధి : విద్యార్థులు లక్ష్య సాధన కోసం ఇష్టపడి చదవాలని, క్రమశిక్షణతో విద్యాభ్యాసం కొనసాగించాలని పట్టణ సిఐ వైఆర్‌కె.శ్రీనివాస్ అన్నారు. స్థానిక వెత్సావారి అగ్రహారంలో మహాత్మాగాంధీ మున్సిపల్ పాఠశాలలో ఏర్పాటుచేసిన చైతన్య సదస్సులో సిఐ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బిఆర్.కామేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో దాత కె.భాస్కరరావు సమకూర్చిని పుస్తకాలు, పెన్నులను సిఐ శ్రీనివాస్ విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ నేదునూరి సావిత్రి, పిండి వెంకటసత్యసాయిబాబా, కె.భాస్కరరావు, హనుమాన్ ఛారిటబుల్ ట్రస్టు చైర్మన్ కె.వాగ్దేవి, కె.సత్తినాయుడు తదితరులు పాల్గొన్నారు.

కాపు సత్యాగ్రహ దీక్షలు విజయవంతం చేయండి

జెఏసి నేత కల్వకొలను

జిఎన్.రావ్,అమలాపురం ప్రతినిధి : కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మనాభం ఈ నెల 26న చేపట్టే సత్యాగ్రహ దీక్షను విజయవంతం చేయాలని టిబికె జెఏసి అమలాపురం డివిజన్ కన్వీనర్ కల్వకొలను తాతాజీ పిలపునిచ్చారు. ఈ సత్యాగ్రహ యాత్ర పురస్కరించుకుని కల్వకొలను తాతాజీ స్వగృహం వద్ద టిబికె జెఏసి నాయకుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కల్వకొలను తాతాజీ మాట్లాడుతూ ప్రతి మండల కేంద్రంలోను ఉదయం 10 నుండి సాయంత్ర 5 గంటల వరకు సత్యాగ్రహ దీక్ష చేయించాలని అన్నారు. ఈ సమావేశంలో టిబికె జెఏసి నాయకులు అడబాల తాతకాపు, పత్తి దత్తుడు, గణేశుల బ్రహ్మానందం, కర్రి లక్ష్మణ్, చిట్టినీడి శ్రీను, కడియం సందీప్, ఆర్లపల్లి ముత్యం, ఆకుల సూర్యనారాయణ, కంకిపాటి వీరబాబు, ఏడిద శ్రీను, వంగా దొరయ్యనాయుడు, కల్వకొలను బాబి పాల్గొన్నారు.

త్వరలో మధ్యాహ్న భోజనం వర్కర్ల జీతాల బకాయిలు

మంత్రి గంటా

రాజధాని ప్రతినిధి ,అమరావతి : ఆరు నెలలుగా పెండింగ్ వున్న మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు త్వరలోనే జీతాలు చెల్లిస్తామని, వారి ఇతర సమస్యలపై పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని విద్యాశాఖా మంత్రి గంటా శ్రీనివాసరావు హామీ ఇచ్చారు. వెలగపూడి సచివాలయంలో ఆంధ్రప్రదేశ్ మాధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్‌కు సంబంధించిన సమస్యలపై సీపీఐ ఎమ్మెల్సీ పీజే చంద్రశేఖరరావు, ఎఐటీయూసీ రాష్ట్ర సమితి ప్రధాన కార్యదర్శి జి.ఓబులేసు, ఉప ప్రధాన కార్యదర్శి రావులపల్లి రవీంద్ర నాథ్‌లు మంత్రి గంటాకు అందజేయగా ఆమేరకు సానుకూలంగా స్పందించారు. ప్రభుత్వ పాఠశలలో మధ్యహ్న భోజన పథకంలో వంటచేస్తున్న కార్మికులు ఎన్ని ఇబ్బందులు ఎదురైనా విధులు నిర్వహిస్తున్న విషయాన్ని ఈసందర్భంగా యూనియన్ నాయకులు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. మధ్యాహ్న భోజన పథక కార్మికులకు నెలకు రూ.18,000 లు ఇవ్వాలని , వారానికి మూడు కోడిగుడ్లు ప్రభుత్వమే సరఫరా చేయాలని, పెరిగిన నిత్యావసర ధరల ప్రకారం ప్రతి విద్యార్థికి మెస్ బిల్లులు , కార్మికులకు జీతాలు ఇవ్వాలని, వంటకు సరిపడా గ్యాస్ సిలెండర్లు సరఫరా చేయాలని వర్కర్స్ యూనియన్ వినతిపత్రంలో కోరింది. మధ్యాహ్న భోజన పథకాన్ని తమిళనాడు తరహాలో నిర్వమించినట్లయితే ప్రభుత్వ లక్ష్యం మరింత మెరుగుగా నెరవేరుతుందని యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు పి.సత్తార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి. భాగ్యలక్ష్మి వినతిపత్రంలో విజ్ఞప్తిచేసారు. మధ్యాహ్న భోజన పథకం వర్కర్ల సమస్యలపై సానుకూలంగా స్పందించిన మంత్రి గంటా శ్రీనివాసరావుకు యూనియన్ గౌరవ అధ్యక్షులు చలసాని వెంకట రామారావు, ప్రధాన కార్యదర్శి భాగ్యలక్ష్మి కృతజ్ఞతలు తెలిపారు.

కార్తీక వనసమారాధనకు రూ.5వేలు విరాళం

జిఎన్.రావ్,అమలాపురం ప్రతినిధి,: అమలాపురం వాసవీ కన్యకా పరమేశ్వరి వైశ్యసంఘ కార్యవర్గ సమావేశం ఫిబ్రవరి 22వ తేది బుధవారం జరిగింది. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధి, కల్యాణ మండపం అభివృద్ధిపై సమావేశంలో చర్చించారు. సంఘం ఆధ్వర్యంలో జరిగే కార్తీక వనసమారాధనకు శాశ్వత నిధి సేకరణలో భాగంగా పాబోలు నూకరత్నం, వరదా వెంకటానందం, కూరపాటి రాధాకృష్ణమూర్తి ఛారిటబుల్ ట్రస్టు ద్వారా మరో రూ.5వేలు విరాళంగా అందజేశారు. కార్తీక వనసమారాధన కమిటీ చైర్మన్ నందిపాటి శ్రీను, సంఘ అధ్యక్ష, కార్యదర్శులు యెండూరి నాగేశ్వరరావు, నంబూరి మూర్తి, కోశాధికారి వరదా సూరిబాబు, వంకాయల కాశీ, యక్కల వీరభద్రరకుమార్, అప్పన వీరన్న, కాళ్ళకూరి బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

ముద్రగడ దీక్షకు సంఘీభావం..

అమలాపురం ప్రతినిధి : కాపు అనుబంధ కులాలకు రిజర్వేషన్లు కల్పించాలనే ప్రధాన డిమాండ్‌తో ఈ నెల 26న కర్నూలులో కాపుఉద్యమ నేత ముద్రగడ పద్మనాభం చేపట్టనున్న నిరవధిక దీక్షకు ప్రతిఒక్కరూ సంఘీభావం తెలపాలని కాపు జెఏసి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు ఆకుల భాగ్యసూర్యలక్ష్మి అన్నారు. స్థానిక సూర్య నగర్‌లో జరిగి కొల్లాటి దుర్గాబాయి అధ్యక్షతన జరిగిన సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా భాగ్యసూర్యలక్ష్మి మాట్లాడుతూ ముద్రగడకు సంఘీభావం తెలిపే యువకులపై అక్రమ కేసులు పెట్టడం తగదని ఆరోపించారు. ప్రభుత్వం 144 సెక్షన్ అమలుచేస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. కాపులు నివసించే ప్రాంతాల్లో పోలీస్ పికెట్లు ఏర్పాటుచేసి రాక్షస పాలనను సాగిస్తున్నారన్నారు. ఎటువంటి అక్రమ అరెస్టులు అయినా ఎదుర్కొనడానికి మహిళలు సిద్ధంగా ఉన్నారన్నారు. కాపు రిజర్వేషన్ పోరాట సమితి నాయకుడు నల్లా విష్ణుమూర్తి మాట్లాడుతూ శాంతియుతంగా ముద్రగడ దీక్షలు చేస్తుంటే అక్రమ అరెస్టు చేస్తున్నారన్నారు. ఈ సమావేశంలో నాయకులు కల్వకొలను తాతాజీ, మిండగుదటి మోహన్. సూదా గణపతి, నల్లా శివాజీ, నల్లా వపన్, సాధనాల వెంకన్నబాబు, కొర్లపాటి వెంకటలక్ష్మి, తిక్కిరెడ్డి గౌరి, సలాది దుర్గ, మేడిద దేవి, జంగా నాగమణి, కోలా లక్ష్మి, తిక్కిరెడ్డి ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

28న అమరావతి భవనాల డిజైన్లు

- సీఎంకు అంజేయనున్న నార్మన్ ఫోస్టర్..
- మొత్తం 3 రకాల డిజైన్లు ప్రజాభిప్రాయం మేరకు ఒకటి ఖరారు
- ఆర్కిటెక్ట్ సంస్థతో చర్చల కోసం లండన్‌కు మంత్రి నారాయణ..
- ఇప్పటికే చర్చలు జరపుతున్న శ్రీధర్

రాజధాని ప్రతినిధి-అమరావతి : రాజధానిలోని 900 ఎకరాల్లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగానిర్మించి తలపెట్టిన ప్రభుత్వ సముదాయం, 2 ఐకానిక్ భవనాల (అసెంబ్లీ, హైకోర్టు)కు సంబంధించిన డిజైన్లను ఆర్కిటెక్ట్ సంస్థ ఈనెల 28న సీఎం చంద్రబాబుకు అందజేయనుంది. మునిసిపల్ శాఖ మంత్రి, ఏపీసీఆర్డీయే ఉపాధ్యక్షుడు పి.నారాయణ సచివాలయంలో ఈ విషయం తెలిపారు. అండన్‌కు చెందిన నార్మన్ ఫోస్టర్ సంస్థ డిజైన్లను రూపొందిస్తోంది. నార్మన్ ఫోస్టర్ ప్రతినిధులు సంస్థ డిజైన్లను సీఎంకు సమర్పిస్తారని నారాయణ వెల్లడించారు. వాటిని పబ్లిక్ డొమైన్‌లో ఉంచి ప్రజాభిప్రాయం తెలుసుకుంటుందని చెప్పారు. అత్యధికులు మెచ్చిన డిజైన్‌ను రాష్ట్ర ప్రభుత్వం ఆమోదిస్తుందని అభిప్రాయాలు, సూచనలు తెలియజేసేందుకు తానుమరోసారి లడన్ వెళ్తున్నట్టు చెప్పారు. ఇప్పటికే సీఆర్డీయే కమిషనర్ సీహెచ్ శ్రీధర్, ఏడీసీ ఉన్నతాధికారులు అమరావతి నిర్మాణానికి సంబంధించి వివిధ అంశాలపై ఇంగ్లండ్‌కు చెందిన వివిధ ప్రసిద్ధ సంస్థల నిపుణులతో చర్చలు జరుపుతున్నట్టు చెప్పారు. అమరావతిలోని అడుగడుగూ, ప్రతి నిర్మాణమూ అటు మన వారసత్వ సంపద, సంస్కృతీ సంప్రదాయాలకు అద్దం పడుతూనే ఇటు అత్యధునాతనంగానూ,విన్నూత్నంగానూ ఉండాలన్న విషయాన్ని నార్మన్ ఫోస్టర్‌తో జరిపే చర్చల్లో ప్రముఖంగా ప్రస్తావించనున్నట్టు తెలిపారు.

డిజైన్లపై 'నిపుణుల కమిటీ' సమావేశాలు

అమరావతిలోని అణువణువూ ఒకపక్క వైవిధ్యం, సృజనాత్మకతకు పట్టం గడుతూనే మరోపక్క వేలాది సంవత్సరాల ఘన చరిత్ర, సంస్కృతి, వారసత్వసంపద కలిగిన ఈ ప్రదేశపు విశిష్టతలకు నిలువెత్తు నిదర్శనంగా నిలవాలన్న ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం నియమించిన నిపుణుల కమిటీ విజయవాడలో సమావేశవం కానుంది. రాష్ట్ర మీడియా సలహాదారు డాక్టర్ పరకాల ప్రభాకర్ సమన్వయకర్తగా వ్యవహరించనున్న ఈ ఉన్నతస్థాయి కమిటిలో పలు రంగాలకు చెందిన మొత్తం 11 మంది నిపుణులను రాష్ట్ర ప్రభుత్వం సభ్యులుగా నియమించింది. పరకాల ప్రభాకర్, డాక్టర్ కె.పద్దయ్య, ప్రొఫెసర్ డి.కిరణ్‌క్రాంతి చౌదరి, కె.వి.రావు, డాక్టర్ ఈ.శివనాగిరెడ్డి, ఆనందసాయి, అమరేశ్వర్ గల్లా, పాపినేని సాయి, విరామకృష్ణ, విజయభాస్కర్, ప్రొఫెసర్ రంగనాయకులు సభ్యులుగా ఉన్న ఈ కమిటీ ముందే ప్రస్తావించిన విధంగా అమరావతి డిజైన్లు అందరినీ అలరించేలా రూపొందేందుకు ఉపకరించే సలహాలు, సూచనలను ఇవ్వనుంది. 2 రోజుల సమావేశాల్లో చర్చించిన అంశాల సారాంశాన్ని డాక్టర్ పరకాల నివేదిక రూపంలో రాష్ట్ర ప్రభుత్వానికి అందజేస్తారని, దానిని పరిశీలించిన తర్వాత అది మాస్టర్ ఆర్కిటెక్ట్ సార్మన్ ఫోస్టర్‌కు పంపనున్నట్టు తెలిసింది. ఆ నివేదికలోని సలహాలు, సూచనల ప్రకారం అది అమరావతి గవర్నమెంట్ కాంప్లెక్స్ డిజైన్లురూపొందించాల్సి ఉంటుందని సమాచారం.

నామధేయాలపై సైతం చర్చ

ఇదిలా ఉండగా.. నిపుణుల కమిటీ కేవలం రాజధాని డిజైన్లకే పరిమితంకాకుండా అమరావతికి వివిధ దిశల్లో ముఖద్వారాలుగా ఉన్న ప్రదేశాలను మన ప్రత్యేకతలను చాటేలా రమణీయంగా రూపొందించడమెలాగన్న అంశంపై కూడా చర్చించి, సీఆర్డీయే, ఏడీసీలకు సలహాలను ఇవ్వనుందని భోగట్టా. దీంతోపాటు రాజధానిలోని వివిధ ప్రధాన కూడళ్లు, ముఖ్యమైన ప్రదేశాలు, ఐకానిక్ కట్టడాలకు పెట్టాల్సిన పేర్లపై కూడా కమిటీ చర్చించే అవకాశముంది. 7 నెలల వ్యవధిలోనే నిర్మితమవడం ద్వారా రికార్డు నెలకొల్పిన వెలగపూడి సచివాలయ సముదాయంలోని 6 బ్లాక్‌లకు కూడా చక్కటి తేటతెలుగు పేర్లను పెట్టే విషయంపై కూడా ఈ కమిటీ చర్చించనుందని సమాచారం.

సొంతోళ్లు పనికిరారా?

చంద్రబాబుపై కాంట్రాక్టర్లు బిల్డర్ల ఆగ్రహం

రాజధాని ప్రతినిధి ,(కాకినాడ) : నూతన రాజధాని అమరావతి నిర్మాణ విషయంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి వ్యవహారశైలికి క్రమేపి వ్యతిరేకత పెరుగుతోంది. రైతుల నుంచి ఎదురవుతున్న ఒత్తిడి ఒక ఎత్తుగా ఉంది. దీనికి సమాధానం చెప్పలేక అదికార పక్షం నానా తంటాలూ పడుతోంది. తాజాగా రాజధాని నిర్మాణ పనుల్లో తమను పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నారంటూ రాష్ట్రంలోని కాంట్రాక్టర్లు, బిల్డర్లు విమర్శిస్తున్నారు. రాజధాని నిర్మాణ పనుల్లో సొంతోళ్లు పనికి రాకుండా పోయరా? అంటూ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కొన్ని విదేశాల్లో పార్లమెంటు భవన సముదాయాలనూ నిర్మించిన అనుభవమున్న స్థానిక కాంట్రాక్టర్లను కాదని విదేశీ సంస్థలకు పెద్దపీట వేయడాన్ని నిరసిస్తున్నారు. భారీ సాగునీటి ప్రాజెక్టులు, పెద్ద పెద్ద భవన సముదాయాల నిర్మాణానికి ఏపీ కాంట్రాక్టర్లు నైపుణ్యానికి అంతర్జాతీయంగా మంచి పేరు ఉంది. భారీ ప్రాజెక్టులు చేపట్టగల మౌలికసదుపాయాలున్న కంపెనీలు రాష్ట్రంలో సుమారు 50 వరకు ఉంటాయి. తమ అంతర్జాతీయ ఖ్యాతిని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గుర్తించడం లేదని ఆగ్రహిస్తున్నారు. అంతర్జాతీయ ఖ్యాతి గడించిన కాంట్రాక్టర్లకు రాజధాని నిర్మాణ పనులు అప్పగించకుండా ఎల్ అండ్ టీ వంటి రాష్ట్రేతర, విదేశీ నిర్మాణ సంస్థల కోసం చంద్రబాబు పరుగులు పెడుతున్న తీరుపై మండిపడుతున్నారు. తీరా కాంట్రాక్టు దక్కించుకున్న కంపెనీలు పనులు సకాలంలో పూర్తి చేయడానికంటూ స్థాని కంపెనీలను ఆశ్రయిస్తున్న పరిస్థితిని ఎత్తి చూపుతున్నారు. ఎంతటి భారీ ప్రాజెక్టునైనా చేపట్టగల సత్తా స్థానిక కాంట్రాక్టర్లకుందని గుర్తు చేస్తున్నారు. రూ.750 కోట్ల పెట్టుబడులను సమాకూర్చుకోగల ఆర్థిక సత్తా, నిర్ణీత గడువులోగా పనులు పూర్తి చేయగల సామర్థ్యమూ ఉన్న కాంట్రాక్టర్లకు కొదవే లేదని వ్యాఖ్యానిస్తున్నారు. స్థానిక కాంట్రాక్టర్లక పనులు అప్పగిస్తే బాధ్యత, జవాబుదారీతనం ఎక్కువగా వహించే పరిస్థితి ఉంటందని చెబుతున్నారు. భారీ నదుల మీద ఆనకట్టల రూపకల్పన సర్ ఆర్థర్ కాటన్ కారకుడైతే వాటి నిర్మాణ బాధ్యతలు ఆసాంతం మోసింది స్థానికులేనని గుర్లు చేస్తున్నారు. ఈక్రమంలో మోక్షగుండం విశ్వేశ్వరయ్య, కేఎల్ రావు వంటి విఖ్యాతుల అనుభవాలను చంద్రబాబు ఒక సారి గమనంలోకి తీసుకోవాలని హితవు పలికారు. రాజధాని నిర్మాణ పనుల్లో తమకూ భాగస్వామ్యం కల్పించాలని స్థానిక కాంట్రాక్టర్లు తొలి నుంచీ డిమాండ్ చేస్తున్నారు. ఈ డిమాండ్‌ను నిర్లక్ష్యం చేస్తున్న చంద్రబాబుకు వ్యతిరేకంగా ప్రస్తుతం రాష్ట్రంలోని పెద్ద పెద్ద కాంట్రాక్టర్లు, బిల్డర్లు చేతులు కలుపుతున్నారు. రాజధాని నిర్మాణ పనులు తమకే అప్పగించాలనేది వారి ప్రధాన డిమాండ్ వినవస్తోంది.

మోడీ పాలన 1000 రోజులు

సాధించింది శూన్యం



న్యూఢిల్లీ : దేశ ప్రధానిగా నరేంద్ర మోడీ పాలనా పగ్గాలు చేపట్టి ఫిబ్రవరి 19కి 1,000 రోజులు పూర్తయింది. స్వచ్ఛభారత్, మేక ఇన్ ఇండియా ముద్ర పథకం , భేటీ బచావో .. భేటీ పడావో, రైతులకు మద్దతుగా ఫసల్ భీమా, ప్రధాన ఆవాస్ యోజన అంటూ పథకాలు, కార్యక్రమాల ప్రహసనమయితే కొనసాగుతోందిగానీ పేదలకు అవి చేరవవుతున్న దాఖలాలే కనిపించడం లేదు. పైగా అవినీతిని అంతమొందిస్తానంటూ నోట్ల రద్దు పేరుతో పేదల పొట్టకొట్టారు. వారి మరణాలకూ కారణమయ్యారు. అధికారమే పరమావధిగా ఎన్నికల రాష్ట్రాల్లో ప్రచారం కొనసాగిస్తున్నారే తప్ప పేదల సంక్షేమాన్ని పట్టించుకోవడం తప్ప ప్రతిపక్షాలు నిశితంగా పట్టించుకోవడం లేదంటూ ప్రతిపక్షాల నిశితంగా విమర్శలు చేస్తూనే ఉన్నాయి.

అయితే ఇటీవల పార్లమెంటులో మోడీ మాజీ ప్రధాని డాక్టర్ మన్‌మోహన్ సింగ్‌ను ఎద్దేవా చేస్తూ మాట్లాడిన తీరు ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్ ఒటర్లకోసమే కాకుండా 2019 ఎన్నికల ఎజెండాను దృష్టిలో పెట్టుకుని ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు మార్చి 11న వెలువడనున్నాయి. ముఖ్యంగా దేశంలో అతిపెద్ద రాష్ట్రమైన ఉత్తరప్రదేశ్ ఫలితాలు అత్యంత ఉత్కంఠ రేపుతున్నాయి. అనంతరం ఉపరాష్ట్రపతి, రాష్ట్రపతి పదవికి సంబంధించి చర్చలు తెరమీదకు రానున్నాయి. ఈ ఏడాది చివరిలో గుజరాత్, హిమాచల్ ప్రదేశ్ ఎన్నికల అనంతరం దాదాపు 18 నెలల తర్వాత జరిగే 2019 లోక్‌సభ ఎన్నికలు ప్రధాన అంశంగా ఉండబోతున్నాయి.

ఫిబ్రవరి 7న పార్లమెంటులో మోడీ ప్రసంగించిన తీరుచూస్తే, యూపీ, ఉత్తరాఖండ్ ఎన్నికల దృష్ట్యా ఓటర్లను దృష్టిలో పెట్టుకునే కాకుండా భవిష్యత్ పరిణామాలపై మాట్లాడినట్లుగా ఉంది. తద్వారా, మార్చి 11 తదనంతర కాలం గురించి చర్చించినట్లుగా సాగింది కనుకనే విమర్శలన్నీ మిగతా ప్రతిపక్షపార్టీలకంటే కాంగ్రెస్ మీదే కేంద్రీకరించినట్లుగా సాగింది. కనుక పార్లమెంటులో ప్రముఖంగా మిగిలిన నాయకులకన్నా ప్రతిపక్షనాయకుడు ఖర్గేను ఉద్దేశించి పేరుపెట్టి సంభోదిస్తే తమ ప్రభుత్వంపై చేసిన విమర్శలకు సమాధానం ఇచ్చేందుకు ప్రయత్నించారు. అదే సమయంలో రాహుల్ వారసత్వ రాజకీయాల ద్వారా కాంగ్రెస్‌పార్టీని ఎండగట్టేందుకు ప్రయత్నించారు. కాంగ్రెస్, రాహుల్ గాంధీ తనకు ఒక ఛాలెంజ్ కాబోతున్నాడని ఊహించి ఇలా చేశారన్నది సుస్పష్టం

2017 చివరినాటికి గుజరాత్, హిమాచల్ ప్రదేశ్‌లో ఎన్నికలు, 2018లో కర్ణాటక, రాజస్థాన్ ,మధ్యప్రదేశ్, చత్తీస్‌ఘడ్ ఎన్నికలు కాంగ్రెస్, బీజేపీ రెండూ కర్ణాటక, రాజస్థాన్ మధ్యప్రదేశ్, చత్తస్‌ఘడ్ ఎన్నికలు కాంగ్రెస్, బీజేపీ రెండూ పోటీపోటీగానే తలపడనున్నాయి. 2019 సాధారణ ఎన్నికల నాటికి మోడీ తన వ్యక్తిగత ప్రతిష్టను పెంచుకునేందుకు తీవ్ర ప్రయత్నం చేస్తున్నట్లు కనిపిస్తోంది. ముఖ్యంగా అవినీతికి వ్యతిరేకంగా విస్తృత ప్రాతిపదికలో మోడీ యుద్ధం చేస్తున్నట్లు ఆయన భ్రమలు కన్పిస్తున్నారు. దీనిలో భాగంగానే పెద్దనోట్ల రద్దు చర్య తీసుకున్నట్లు చెపుతున్నారు. పన్ను ఎగవేతదారులపై కొరడా ఝుళిపించేందుకే ఈ చర్యలన్నీ అని చెప్పుకొస్తున్నారు.

క్రైస్తవుల మీద దాడులు చేస్తున్న వారిని శిక్షించాలి

రాజధాని ప్రతినిధి-హనుమాన్‌జంక్షన్ : దేశంలోను, రాష్ట్రంలోను క్రైస్తవులు, చర్చ్‌లపై ఛాందసవాదులు దాడులకు పాల్పడుతున్నారని, వారిని చట్ట ప్రకారం కఠినంగా శిక్షించాలని పాస్టర్‌లు ప్రభుత్వాలను డిమాండు చేసారు. ఆల్ ఇండియా ట్రూ క్రిస్టియన్ కౌన్సిల్ కృష్ణాజిల్లా కమిటీ అధ్వర్యంలో దాడులకు వ్యతిరేకంగా స్థానిక గుడివాడ రోడ్డులోని ఆర్‌సియం చర్చ్‌నుండి తాహశీల్దారు కార్యాలయం వరకు నిరసన ప్రదర్శన నిర్వహించారు. అనంతరం తహశీల్దారుకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా కౌన్సిల్ జిల్లా అధ్యక్షుడు వై.సుకుమార్‌బాబు మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన మత స్వాతంత్ర్యానికి కొంతమంది మత ఛాందసవాదులు భంగం కలిగిస్తున్నారని, హైదరాబాద్ ట్యాంక్‌బండ్ మీద క్రీస్తు సువార్తను ప్రకటిస్తున్న పాస్టర్ డాక్టర్ కె.స్వామిని వి.హెచ్.పి, భజరంగ్ దళ్ కార్యకర్తలు, స్వామిని అడ్డుకొని దారుణంగా కొట్టారని ఆగ్రహం వ్యక్తం చేసారు. అంతేకాకుండా సోషల్ మీడియాలో కూడా వ్యంగ్య పదజాలలతో క్రీస్తును,క్రైస్తవ్యాన్ని అవహేళన చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. క్రైస్తవులు శాంతికాముకులు కావడంతో సహనం వహిస్తున్నారని, రాజ్యాంగం కల్పించిన హక్కులకు విఘాతం కలిగిస్తున్న వారిని దేశద్రోహులుగా పరిగణించి, క్రైస్తవులను, చర్చిలకు ప్రభుత్వాలు రక్షణ కల్పించాలని వారు డిమాండ్ చేసారు.

స్వల్పంగా పెరిగిన వెండి,బంగారం ధరలు

ముంబై : బంగారం ధర రూ.100లు పెరిగి 10గ్రాములు 29,850కు చేరింది. అంతర్జాతీయంగా బంగారానికి డిమాండ్ పెరగడం, స్థానిక ఆభరణాల వర్తకులు నుండి గిరాకీ ఏర్పడటంత బంగారం ధర స్వల్పంగా పెరిగిది. 0.15 శాతం పెరిగిన బంగారం ఔన్స్ 1237.20 డాలర్లకి చేరింది. వెండి కూడా 0.28 శాతం పెరిగి ఔన్స్ 17.98 డాలర్లకు చేరింది. 99.5 శాతం మరియు 99.9 శాతం స్వచ్ఛమైన బంగారం రూ. 100లు పెరిగి రూ. 29,850 మరియు రూ.29,700 కు చేరింది.

ఇద్దరు చంద్రులకూ భక్తి బాగా పెరిగింది

కె. నారాయణ

తిరుపతి : ఆంధ్ర, తెలంగాణా రాష్ట్రాల ముఖ్యమంత్రులు చంద్రబాబు నాయుడు, కేసీఆర్‌లకు భక్తి బాగా పెరిగిందని, వారిద్దరూ ఒక వైపు ఉద్యమాల్ని అణచివేస్తూ, మరొకవైపు దొంగచాటుగా దేవుళ్లకు మొక్కుతున్నారని సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె.నారాయణ వ్యాఖ్యానించారు. డాక్టర్ సీఎల్ రాయుడు శతజయంతి సభానంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఖర్ని తుర్పారబట్టారు. నిన్న తెలంగాణాలో విద్యార్థి సంఘాల ఉద్యమంపై కేసీఆర్ పోలీసులతో అణచివేతకు ఆదేశించగా, చంద్రబాబు కుప్పంలోకి తమ జాతాను అడ్డుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబు, కేసీఆర్‌లు ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాలయాపం చేస్తున్నారని మండిపడ్డారు. బీజేపీ మత రాజకీయాలతో దేశాన్ని కలుషితం చేస్తోందని ఆరోపించారు. అంతకుముందు కాంగ్రెస్ పార్టీ రాజకీయ పార్టీలను ఒక వ్యాపారంగా మార్చి, అధికారం చేపట్టిందని, ఇప్పుడు కులపార్టీలూ రంగ ప్రవేశం చేస్తున్నాయని ఎద్దేవా చేశారు. పవన్ కళ్యాణ్ ఒక రాజకీయ ధృక్పథంతో కార్యక్రమాలు చేస్తేనే దానికి సార్థకత ఉంటుందని నారాయణ సూచించారు. చేనేత కార్మికుల కోసం ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా వున్న సమయంలో కొనసాగించిన రాయితీలను చంద్రబాబు ప్రభుత్వం అమలు చేయాలని డిమాండు చేశారు. రైతాంగ సంక్షేమాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విస్మరించాయని ఆరోపించారు.

ఏడుకొండలవారికి కేసీఆర్ భారీ కానుకలు

- 14.148 కిలోల సాలిగ్రామ హారం
- 4.924 కిలోల కంఠహారం బహూకరణ

తిరుమల : తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట చంద్రశేఖర్‌రావు కుటుంబ సభ్యులతో తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. సుమారు రూ.5. కోట్లు విలువైన 19.072 కిలోల బరువు గల రెండు స్వర్ణాభరణాలను స్వామి వారికి కానుకగా సమర్పించారు. వీటిలో 14.148 కిలోల బంగారు సాలిగ్రామ హ్యారం,4,924 కిలోల ఐదు పేటల కంఠహారం ఉన్నాయి. తెలంగాణ ముఖ్యమంత్రి ముందుగా స్వామి పుష్కరిణిలో నీటిని ప్రోక్షణం చేసుకుని శ్రీ భూవరాహ స్వామి వారిని దర్శించుకున్నారు.అనంతరం శ్రీవారి ఆలయం వద్ద టీటీడీ ధర్మకర్తల మండలి ఛైర్మన్ డాక్టర్ చదలవాడ కృష్ణమూర్తి, ఈఓ డాక్టర్ డి.సాంబశివరావు, తిరుమల జెఇఓ కె.ఎస్.శ్రీనివాసరాజు కలిసి ముఖ్యమంత్రికి సంప్రదాయ బద్ధంగా స్వాగతం పలికారు. ఈయన వెంట ఎపి రాష్ట్రమంత్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి, టీటీడీ ధర్మకర్తల మండలి సభ్యులు రామచంద్రారెడ్డి, జి.భానుప్రకాష్ రెడ్డి, డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ ఉన్నారు.

కేసీఆర్ కుటుంబానికి వేదపండితుల ఆశీర్వచనం : రంగనాయకుల మండపంలో జరిగిన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున తయారు చేయించిన స్వర్ణాభరణాలను తెలంగాణ ముఖ్యమంత్రి శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి కానుకగా సమర్పించారు. ఈ అభరణాలను టీటీడీపీకి అప్పగించారు. అనంతరం స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాశస్త్యాన్ని, మూలమూర్తికి అలంకరించిన ఆభరణాల విశిష్ఠతను ఆలయ అర్చకులు వివరించారు. ఆ తరువాత రంగనాయకుల మండపంలో తెలంగాణ ముఖ్యమంత్రికి, వారి కుటుంబ సభ్యులకు వేదపండితుల ఆశీర్వచనం అందించారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు తీర్థప్రసాదాలు, శ్రీవారి చిత్రపటాన్ని ముఖ్యమంత్రికి అందించారు.

తెలుగు జాతి శ్రేయస్సుకు శ్రీవారి ప్రార్థించా

ఆలయం వెలుపల తెలంగాణ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్‌రావు మీడియాతో మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల శ్రేయస్సు కోసం శ్రీవారిని ప్రార్థించినట్లు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం తరపున శ్రీవారికి ఆభరణాలు కానుకగా ఇచ్చి మొక్కు చెల్లించుకున్నట్టు చెప్పారు. టీటీడీ అధికారులు చక్కటి దర్శనం ఏర్పాటు చేశారని కొనియాడారు.

లండన్‌లో గంటల పంచాంగం!

- రాజధాని నిర్మాణంలో ముఖ్య భూమిక
- వాస్తు, ముహూర్తాలపై ముదిరిన పిచ్చి

రాజధాని ప్రతినిధి-విజయవాడ : రాజధాని అమరావతి నిర్మాణంలో గంటల పంచాంగాలు కూడా ముఖ్యమైన పాత్రను పోషిస్తున్నాయి. రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ (సీఆర్‌డీఏ) అధికారులు వివిధ ప్రభుత్వ భవనాల నిర్మాణాల పరంగా పంచాగాలను తిరగేస్తున్నారు. ఇంతటితో ఆగకుండా వాటిని అధికారిక పర్యటనలో లండన్‌కు తమ వెంట తీసుకెళ్లారు. రాజధానిలో ప్రభుత్వ భవనాల నిర్మాణానికి సంబంధించిన ఆకృతులను తయారుచేసే బాధ్యతను లండన్‌కు చెందిన నార్మన్ ఫోస్టర్ సంస్థకు అప్పగించిన విషయం తెలిసిందే. చివరి దశకు చేరుకున్న వీటిని పరిశీలించేందుకు ఇటీవల మంత్రి నారాయణతోపాటు సీఆర్‌డీఏ అధికారులు చెరుకూరి శ్రీధర్, మల్లికార్జున తదితరులు అండన్ వెళ్లారు. అక్కడ ఆకృతులను పరిశీలించి కొన్ని మార్పులను వీరు సూచించారు. అంతాబాగానే ఉంది కానీ.. సీఆర్‌డీఏ అధికారుల ముందు టీటీడీ-రేలంగీ తంగిరాల వారి గంటల పంచాంగం'తోపాటు మరికొన్ని పంచాంగాల దొంతర ఉంది. వివిధ పత్రికల్లో ఈ చిత్రం ప్రచురితం కావడం.. ముఖ్యమైన ఫైళ్లు, పత్రాల స్థానంలో గంటల పంచాగాలు ఉండడం ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా చర్చనీయాంశమైంది. ప్రపంచస్థాయిలో అమరావతి నిర్మాణం జరగాలని ముఖ్యమంత్రి చంద్రబాబు పదేపదే చెబుతూనే ఉన్నారు. ముఖ్యంగా ప్రభుత్వ భవన నిర్మాణాల్లో ఆంధ్ర ప్రాంత సంస్కృతీ సంప్రదాయాలు, చరిత్ర, వారసత్వ సంపదకు సంబంధించిన ఆకృతులకు ప్రాధాన్యం సిద్ధాంతానికి కూడా పెద్దపీట వేస్తున్నారు. వెలగపూడిలో నిర్మించిన తాత్కాలిక సచివాలయంలో పలు దఫాలుగా చేసిన మార్పులు, చేర్పులే దీనికి ఉదాహరణగా నిలుస్తాయి. అధికారులు కూడా వాస్తు, పంచాంగాలను పరిగణనలోకి తీసుకొని ఆకృతుల రూపకల్పనలో తోడ్పాటును అందచేస్తున్నారని చెప్పడానికి పై చిత్రమే నిదర్శనం. సాధారణంగా విదేశాలు, ఇతర రాష్ట్రాల్లో ఉంటున్న తెలుగు వారు రాశిఫలాలు సమా ఏయే నెలల్లో మంచి ముహూర్తాలున్నాయి.. రాహుకాల దోషాలు.. అమృతి ఘడియలు.. గృహోపయోగం పరంగా శుభాలు, అశుభాలే కాకుండా గోచారఫలితాలను తెలుసుకునేందుకు కాలెండర్లతో పాటు పలువురు సిద్ధాంతులు రచించిన గంటల పంచాగాలను ఆశ్రయిస్తుంటారు. పొంతూళ్లకు వచ్చి తిరిగి వెళుతున్న సమయంలోనే, బంధుమిత్రులు తాముంటున్న ప్రదేశాలకు వస్తుంటేనో వీటిని ప్రత్యేకంగా అడిగి మరీ తెప్పించుకోవడం రివాజు. అయితే విదేశీ సంస్థరూపొందిస్తున్న ప్రభుత్వ భవనాల డిజైన్లలో పంచాంగాలు ఏవిధంగా ఉపయోగపడతాయో అర్థం కాక మరికొందరు తలలు పట్టుకుంటున్నారు. మూఢనమ్మకాలను ప్రోత్సహించేవారిపై కఠిన చర్యలు తప్పవని ప్రభుత్వం ఒక పక్క చెబుతూనే ఎంతవరకూ సబబని.

ఎస్బీఐ ఏటీఎంలో 'సీబీఐ' నోట్లు

న్యూఢిల్లీ : ఓ యువకుడు ఢిల్లీలోని సంగమ్ విహార్‌లో ఉన్న ఎస్‌బీఐ ఏటీఎంలో రూ.8వేలు డ్రా చేశాడు. నాలుగు రూ.2వేల నోట్లు వచ్చాయి. కానీ అవి అసలు నోట్లు కావు. బొమ్మ నోట్లు. ఈ విషయం తెలిసి ఆ యువకుడు షాక్ అయ్యాడు. వెంటనే సమీపంలోని పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ నోట్లపై రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా అని ఉండాల్సిన చోట 'చిల్డ్రన్స్ బ్యాంక్ ఆఫ్ ఇండియా' (సీబీఐ) అని ఉంది. ఇండియన్ గవర్నమెంట్ అనే చోట చిల్డ్రన్ గవర్నమెంట్ అని, వాటర్ మార్క్ వద్ద చూరన్ పట్టి అని ఉంది. దీనిపై కేసు నమోదు చేసిన పోలీసులు ఆ సమాచారాన్ని ఎస్‌బీఐ అధికారులకు పంపగా ఆ బ్యాంకు అధికారులు ఈ విషయంపై తీవ్రస్థాయిలో దర్యాప్తు జరుగుతున్నారు. ఈ ఘటనపై ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రివాల్ స్పందిస్తూ.."నోట్లను కూడా సరిగ్గా ముద్రించలేని ప్రధాని.. దేశాన్ని ఎలా పరిపాలిస్తారని.." ప్రశ్నించారు.

చిత్తశుద్ధి ఏదీ..?

హైదరాబాద్ : రాష్ట్రానికి ప్రత్యేక హోదావిషయంలో ఊరించిన కేంద్ర ప్రభుత్వం చివరకు శఠగోపం పెట్టింది. ఇప్పుడేమో ప్రత్యేక ప్యాకేజీ ఇస్తామంటూ ఆశచూపుతోంది. మొదటి నుంచి రాష్ట్రంపై నిర్లక్ష్య వైఖరిని ప్రదర్శిని ప్రదర్శిస్తున్న ఎన్డీఏ సర్కార్ ప్యాకేజీకి చట్టబద్ధత కల్పించే విషయంలోనూ అంతే అశ్రద్ధకనబరుస్తోంది. జరిగిన కేంద్రమంత్రి మండలి సమావేశంలో ఈ విషయంపై చర్య జరుగుతుందనీ, ఏదో ఒక నిర్ణయం వెలువడుతుందనా అందరూ భావించారు. కానీ ఈ విషయమే చర్చకు రాలేదు. దానికి కారణం తెలిస్తే ఆశ్చర్యం కలిగించడమే కాదు, రాష్ట్రపై ఉన్న శ్రద్ధఏపాటితో ఇట్టే అర్థం అవుతుంది. ఏపీకిచ్చిన వాగ్దానం మేరకు ప్రత్యేక నిధుల మంజూరులో జరుగుతున్న జాప్యానికి కేరణం భాష కారణమా? అంటే నమ్మదగినదా లేదు. హిందీ భాషలో భేటీ ఏ నిర్ణయమూ తీసుకోలేదనే సమాచారం విడ్డూరంగా ఉంది. ఒక సారి పొరపాటు జరిగిందంటే కాబోలుననుకోవచ్చు. వరుసగా రెండు సార్లు అదే పునరావృతమైతే ఇచ్చిన హామీ లేదా చేసిన వాగ్దానం నిలబెట్టుకోవడంలో చిత్తశుద్ధిలోపించిందని అనుకోవాల్సి వస్తోంది. ఏపీకి ప్రత్యేక నిధుల మంజూరు విసయంలో బీజేపీ అనుసరిస్తున్న ధోరిణి ఇందుకు ఉదాహరణగా నిలుస్తోంది. దక్షిణాది రాష్ట్రాల్లో రాజకీయ ప్రాబల్యం పెంచుకోవాలనే బీజేపీ దుష్టతలపుకు తెలుగు ప్రజలు మోసపోతున్నారు. బీజేపీ రాజకీయ వైఖరిని నిలదీయలేని స్థితిలో టీడీపీ ఉంది. వివరాల్లోకి వెలితే... ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక నిధులు మంజూరు చేయడంపై ఒక నిర్ణయం తీసుకోవాల్సిన కేంద్రకేబినేట్ భేటీ న్యూఢిల్లీలో జరిగింది. రాష్ట్ర విభజన కారణంగా వాటిల్లే లోటును భర్తీ చేసుకునేందుకు ఏపీకి ప్రత్యేక నిధులు మంజూరు చేయగలమంటూ కేంద్రం వాగ్దానం చేసిన సంగతి తెలిసిందే. అదే సమయంలో ప్రత్యేక హోదా లభించని ఏపీకి ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వడం ద్వారా ఆదుకుంటూమంటూ కేంద్రం పదేపదే ప్రకటిస్తున్న సంగతి తెలిసిందే. అయితే, ఈభేటీలో సమర్పించిన అజండాలో రాష్ట్ర ప్రత్యేక నిధుల మంజూరు అంశానికి హిందీ అనువాదం లేనందున అసలీ విసయాన్నే కేబినేట్ భేటీ ముగియడం వరుసగా ఇది రెండవ సారి. ఇలాంటి భేటీ అజండాలను రూపొందించేటప్పుడు ఇంగ్లీషు, హిందీ భాషల్లో సంబంధిత సమావేశ అజండాలను అధికారులు సిద్ధం చేయడం అనవాయితీగా వస్తోంది. కాగా, గతవారం జరిగిన కేబినేట్ భేటీలో చేసట్టిన అజండాలో ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక నిధుల అంశానికి సంబంధించిన అంశం హిందీ అనువాద ప్రతిని కేబినేట్‌కు అందజేయడంలో అధికారులు విఫలమైనారు. దీంతో ఈ అంశంపై కేబినేట్లో నిర్ణయమేది తీసుకోలేదు. జరిగిన భేటీలోనూ ఇదే అనుభవం పునరావృతమైంది. దీంతో, ప్రత్యేక నిధుల మంజూరు విషయమూ మరలా రెండోసారీ వాయిదా పడింది. రాష్ట్ర విభజన చట్టంలో పొందు పరిచిన నిబంధన ప్రకారం ఏటా రూ.3,000 కోట్లను ఏపీ ప్రభుత్వానికి విడుదల చేసేందుకుగాను ఆర్థిక మంత్రిత్వశాఖకు కేంద్ర కేబినేట్ అధికారాలు కట్టబెట్టింది.

నిమిషాల్లోనే పాన్ నంబర్ పన్ను చెల్లింపుల కోసం ప్రత్యేక యాప్

న్యూఢిల్లీ : శాశ్వత ఖాతా సంఖ్య (పాన్) కావాలంటే కొన్ని వారాల సమయం పట్టేది. ఇప్పుడిక దరఖాస్తు చేసిన కొన్నా నిమిషాల్లోనే పాన్ నంబరు దరఖాస్తు చేసిన వ్యక్తికి అందుతంది. అంతేకాదు. స్మార్ట్ ఫోన్ ద్వారా తక్షణం పన్ను చెల్లించే విధానం కూడా త్వరలోనే అందుబాటులోకి రానుంది. పన్ను చెల్లింపులు సులభతరం చేయడానికి కేంద్ర ప్రత్యక్ష పన్నుల బోర్డు ఈ మేరకు ఆధార్ ఇ - కేవైసీ సౌకార్యం ద్వారా పాన్ జారీ చేయాలని యోచిస్తోంది. వేలి ముద్ర ఆధారంగా పనిచేసే బయోమెట్రిక్ విధానంతో ఇ-కేవైసీ విధానం పనిచేస్తుంది. ఇ-కేవైసీ ద్వారా సిమ్ కార్డ్ జారీ చేసినట్లే పాన్ కూడా జారీ చేసే వీలుందని అధికారి ఒకరు తెలిపారు. దాంతో ఇప్పటివరకు రెండు నుంచి మూడు వారాలు పడుతున్న పాన్ కార్డు జారీ ప్రక్రియ ఇప్పుడు 5-6 నిమిషాల్లో పూర్తవుతుందన్నారు. తక్షణమే పాన్ నంబర్ ఇస్తారు, కార్డు తర్వాత చేతికందుతుంది. మరోపక్క ఆన్‌లైన్‌లో పన్ను చెల్లించే విధానంపై ఆదాయపు పన్ను శాఖ మొబైల్ యాప్‌ను అభివృద్ధి చేసే పనిలో ఉంది. ఈ యాప్ ద్వారా పన్ను చెల్లింపులే కాకుండా పాన్‌కి దరఖాస్తు చేయడం, టర్న్‌లు ట్రాక్ చేసుకునే వీలు కల్పించేందుకు ప్రయత్నిస్తోంది.

శాంసంగ్ నుంచి సౌరశక్తి ఫ్రిజ్, ఎయిర్ కండిషనర్

హైదరాబాద్ : ప్రపంచంలోనే మొట్టమొదటి సారిగా సౌరశక్తితో పనిచేసే రిఫ్రిజిరేటర్‌ను, 8-పోల్ డిజిటల్ ఇన్వర్టర్ ఎయిర్ కండిషనర్‌ను శాంసంగ్ సంస్థ మార్కెట్లోకి ప్రవేశపెట్టింది. రోజు రోజుకూ పెరుగుతున్న విద్యుత్ ఛార్జీలను దృష్టిలో పెట్టుకొని వినియోగదారులకు తక్కువ ఖర్చులో ఎక్కువ ప్రయోజనాన్ని అందించే విధంగా వీటిని తయారు చేసినట్లు సంస్థ డైరెక్టర్ (కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్) రిషి సూరి తెలిపారు. సౌర విద్యుత్‌ను పొదువు చేస్తూ అత్యంత మన్నికతో ఇవి పనిచేస్తాయన్నారు. అటు సాధారణ విద్యుత్‌లోనూ, ఇటు సౌర విద్యుత్‌తోనూ రెండింటితో కూడా పనిచేసే విధంగా వీటిని తయారు చేశారు. అత్యధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఇందులో వినియోగించారు. డిజిటల్ ఇన్వర్టర్ కారణంగా 43 శాతం వేగంగా ఎయిర్ కండిషనర్లు గృహాలను కూలింగ్ చేస్తాయి. భారీ కండెన్సర్, ఆప్టిమైజ్డ్ రిఫ్రిజిరెంట్ ఫ్లో కారణంగా బయట ఉష్ణోగ్రత 52 డిగ్రీల సెంటిగ్రేడ్ ఉన్నా ఇంట్లో చల్లదనాన్ని ఎయిర్ కండిషనర్ అందిస్తుంది. ఓల్టేజ్ ప్రొటెక్టర్ ఫ్యూచర్ కూడా ఇందులో ఉంది. 146 ఓట్ల నుండి 290 ఓట్ల వరకు విద్యుత్‌ను నియంత్రించు కుంటుంది. ఇక రిఫ్రిజిరేటర్ల విషయంలో పవర్ కూలింగ్ మోడ్‌లోనూ, పవర్ ఫ్రీజ్ మోడ్‌లోనూ లభిస్తున్నాయి. ఇన్ కూలింగ్ సిస్టమ్ ద్వారా కూరగాయలు, పండ్లు, ఇతర వస్తువులను ఎక్కువ కాలం పాటు నిలువ ఉంచుకోవచ్చు. రిఫ్రిజిరేటర్ల జీవిత కాలం అధికంగా ఉంటుంది. వివిధ రకాల రిఫ్రిజిరేటర్ల ధర రూ.14,900 నుండి రూ.27,250 వరకు, ఎయిర్ కండిషనర్ల ధర రూ.35,900 నుండి రూ. 66,600 వరకు ఉంది.

గుంటూరు ఐడీబీఐలో కుంభకోణం

- రూ.23.29 కోట్ల రుణాలపై ఆరా
- కొనసాగుతున్న సీబీఐ విచారణ
- త్వరలో పాత్రదారులను అరెస్ట్ చేసే అవకాశం

రాజధాని ప్రతినిధి ,(గుంటూరు) : ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ బ్యాంకు ఆఫ్ ఇండియా (ఐడీబీఐ) గుంటూరు బ్రాంచ్ పరిధిలో అక్రమాలపై తాజాగా సీబీఐ అధికారులు దర్యాప్తును ముమ్మరం చేశారు. నకిలీ పత్రాలు సృష్టించిన కొందరు పెద్దలు బినామీ రైతుల పేరుతో పెద్ద ఎత్తున రుణాలు తీసుకున్నారు. చేపల చెరువుల అభివృద్ధి కోసం అంటూ తీసుకున్న రుణాలు ఎగ వేసేందుకు యత్నించిన మోసగాళ్లు సీబీఐ వలలో చిక్కుకుని కొట్టుమిట్టాడుతున్నారు. ఐడీబీఐ గుంటూరుశాఖలో రూ.23.29 కోట్లను కొందరు స్వాహా చేశారని జీఎం ధనంజయ్ సీబీఐకి ఫిర్యాదు చేయడంతో డొంక కదిలింది. బ్యాంకు అప్పటి ఏజీఎం చంద్రశేఖర్, మాడా శ్రీనివాసరావు గండూరి మల్లిఖార్జునరావుతోపాటు 120 మందిపై మూడు కేసులను విశాఖపట్నంలో సీబీఐ అధికారులు నమోదు చేశారు. ఈ భారీ కుంభకోణంలో కర్లపాలెం మండలం నల్లమోతువారిపాలేనికి చెందిన ప్రముఖ రాజకీయ నేత మాడా శ్రీనివాసరావు, బాపట్లలో ప్రైవేటు డైయిరీ నిర్వహిస్తున్న గండూరి మల్లిఖార్జునరావు ఉన్నట్లు తేలింది. వీరు లేని భూములకు నకిలీపత్రాలు సృష్టించి బినామీ పేర్లతో రుణాలు తీసుకున్నారు. గతంలో మాడా శ్రీనివాసరావు, సుబ్రహ్మణ్యం సోదరులు కొందరు అనుచరులతో కలిసి వ్యవసాయ భూములను అత్యంత విలువైన ఇళ్ల ప్లాట్లగా పేర్కొంటూ గుడివాడ ఆంధ్రాబ్యాంకులో తాకట్టుపెట్టి రూ.5 కోట్లు రుణం తీసుకుని ఎగ్గొట్టినట్లు ఆరోపణలు ఉన్నాయి. అప్పట్లో బ్యాంకు అధికారులు అరెస్టు చేయించేందుకు సిద్ధం కావడంతో రాజకీయ పలుకుబడి ఉపయోగించి తప్పించుకున్నట్లు సమాచారం. పదేళ్ల క్రితం కర్లపాలెంలోని ఓ నకిలీపత్రాలు పెట్టి పెద్దఎత్తున రుణాలు తీసుకున్న నేపథ్యంలో తర్వాత అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ చేయడంతో ఈ అక్రమాలను ఎవ్వరూ గుర్తించలేకపోయినట్టు తెలుస్తోంది. 2009-10వ సంవత్సరంలో బాపట్ల యాక్సిస్ బ్యాంకులోనూ రూ.5.50 కోట్ల మేర మోసాలు వెలుగుచూశాయి. ఐడీబీఐ ఉన్నతాధికారుల ఫిర్యాదుతో రుణాలు స్వాహా చేసిన శ్రీనివాసరావు, మల్లిఖార్జునరావును సీబీఐ ఇప్పటికే ప్రశ్నిస్తున్నట్లు సమాచారం ఐడీబీఐ ఏజీఎంగా చంద్రశేఖర్ పనిచేసిన సమయంలో రూ.118 కోట్ల నిబంధనలకు విరుద్ధంగా మంజూరు చేసినట్లు సీబీఐ విచా గుర్తించింది. వాటి వివరాలపై సీబీఐ విచారిస్తుంది. ఈ నేపథ్యంలో ప్రధాన పాత్ర దారులైన శ్రీనివాసరావు, మల్లిఖార్జునరావును సీబీఐ అరెస్ట్ చేసే అవకాశాలు ఉన్నట్టు విశ్వసనీయం సమాచారం. ఈ కుంభకోణం వెనుక ఉన్న బడాబాబులను కూడా సీబీఐ అదుపులోకి తీసుకునే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

6 మిలియన్ల పైచిలుకు భారతీయులకు

"కోల్గేట్" ఉచిత దంత పరీక్షలు

రాజధాని ప్రతినిధి- విజయవాడ : కోల్గేట్ ఇండియా డెంటల్ అసోసియేషన్ (ఐడిఎ) తన 13వ ఏడాది (2016-17) 'నోటి ఆరోగ్యమాసం' (ఓరల్ మెడికల్ హెల్త్-ఓఎంహెచ్) కార్యక్రమంలో భాగంగా 34 వేల మంది దంతవైద్యులచే 1100 నగరాల్లో ఆరు మిలియన్‌ల పైచిలుకు భారతీయులకు ఉచితంగా దంత వైద్య పరీక్షలు నిర్వహించినట్లు కోల్గేట్ పామోలివ్ (ఇండియా) లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ ఇసామ్ బచ్చాని ఒక ప్రకటనలో తెలియజేశారు. 2004 ప్రారంభం నుండి ఈ 13 సంవత్సరాల్లో దేశవ్యాపితంగా 30 మిలియన్ల ప్రజలకు ఉచితంగా

రాజధాని గ్రామాల్లో విద్యుత్ బిల్లులు చెల్లింపు తేదీలు

రాజధాని ప్రతినిధి- రాయపూడి : తుళ్ళూరు మండల కేంద్రమైన 10 గ్రామాల్లో విద్యుత్ బిల్లులు చెల్లింపులకు సంబంధించిన తేదీలను విద్యుత్ బిల్లు కలెక్టర్ ఎస్ఎం జానీ తెలిపారు. ప్రతినెలా రాయపూడిలో 5,8,16,22 తేదీల్లోనూ, మందడంలో 14,17,23,28,31, వెలగపూడి 13,19,27 ఉద్దడ్రాయునిపాలెం 4 వెంకటపాలెం 10,15,20 మల్కాపురం 7,24, తాళ్ళాపాలెం 12, నెక్కల్లు 25 వడ్డమాను 2,6 ఉద్దడ్రాయునిపాలెం 4 తేదీల్లో విద్యుత్ బకాయిలను చేపడతానని జానీ తెలిపారు. మోదుగులంకయపాలెం ఒకగంట చెల్లింపు సమయం ఏర్పాటు చెస్తామని బిల్లు కలెక్టర్ అన్నారు. వినియోగదారులు ప్రతి నెలా ఆయా తేదీల్లో విద్యుత్ బిల్లులు చెల్లింపుకు సిద్ధంగా ఉండాలని బిల్లు కలెక్టర్ రాజధాని వార్తా పత్రికకు తెలియజేశారు. మరిన్ని వివరాలకోసం 9849460485 నెంబరుకు ఫోన్ చేయలన్నారు.

మానవహక్కుల ఉల్లంఘనలో అగ్రదేశాలు ఫస్ట్

ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ తీవ్ర విమర్శ

అగ్రదేశాలు వారి ఆయుధాలను అమ్ముకోవడం కోసం దేశాల మధ్య యుద్ధాలూ, అంతర్గత కలహాలను ప్రోత్సహిస్తున్నాయి. అంతేకాదు తమ మాటవినని ప్రభుత్వాలను కూలతోస్తూ, అక్కడి ప్రజలను శరణార్థులుగా చేస్తున్నారు. మధ్యాసియాలో యుద్ధాలు కోసం కట్టకట్టుకు వెళ్లిన దేశాలు అక్కడి ప్రజలు ఆకలితో అలమటిస్తూ, తీవ్ర యుద్ధవాతావరణంలో ప్రాణాలను అరిచేతిలో పెట్టుకొని కట్టుబట్టలతో పిల్లలను తీసుకొని పొరుగు దేశాలకు వెళుతుంటే వారిపట్ల కనీస మానవత్వం లేకుండా ప్రవర్తిస్తున్నారు.

మానవ హక్కుల ఉల్లంఘటనలో బ్రిటన్ 'మేటి' అని అమ్నెస్టీ ఇంటర్నేషనల్ తన తాజా వార్షిక నివేదికలో తీవ్రంగా విమర్శించింది. దేశ ప్రధాని థెరిసామే మానవహక్కులపైన దారుణమైన దాడులకు పూనుకుంటున్నారని శరణార్థులైన పిల్లలపై దుర్మార్గంగా వ్యవహరిస్తున్నారని ఆ నివేదిక పేర్కొంది. పిల్లలపై నిర్దయగా క్రూరంగా వ్యవహరిస్తున్నారని అత్యంత క్రూరమైన చట్టాన్ని ఆమోదించాలని నివేదిక పేర్కొంది. డబ్స్ సవరణ చట్టాన్ని రద్దు చేయాలని ప్రధానమంత్రి తీసుకున్న నిర్ణయం సిరియా నుంచి శరణార్థులుగా వస్తున్న పిల్లలకు ఎంతమాత్రం సహాయం చేయపోదని నివేదిక పేర్కొంది. ప్రభుత్వం ప్రణాళికలో భాగామే మానవ హక్కుల ఉల్లంఘన అని నివేదిక తెలిపింది. సౌదీ, అరేబియా, టర్కీ లాంటి మానవ హక్కులను దుర్వినియోగం చేసే దేశాలకు ఆయుధాలను విక్రయించడం ద్వారా బ్రిటన్ వారిని ప్రోత్సహిస్తోంది.ప్రపంచ వ్యాప్తంగా దుర్మార్గమైన పాలన సాగిస్తూ మానవ హక్కులను ఉల్లంఘిస్తున్న దేశాల జాబితాను నివేదకలో పొందుపరిచారు. తమ

దేశాలకు వచ్చిన శరణార్థులను తిరిగి సొంత దేశాలకు పంపడం ద్వారా 36 దేశాల అంతర్జాతీయ చట్టాన్ని ఉల్లంఘించాయి. 2016 లో 23 దేశాలు యుద్ధ నేరాలకు పాల్పడ్డాయి. నేరాలకు పాల్పడుతున్న దేశాల జాబితా పెరుగుతోంది. ప్రపంచ దేశాలు సంకుచితమైన స్వార్థంతో కూడిన మరింత దుందుడుకు వాద ఘరషణాత్మక ప్రపపంచాన్ని నిర్మిస్తున్నాయని ఈ సమస్యల పరిష్కారానికి రాజకీయ సంకల్పం కొరవడిందని ఆమ్నెస్టీ ప్రచార గ్రూపు తెలిపింది. మానవ హక్కుల మూలాలనే దెబ్బతీస్తూ ఆరోపణలు, విద్వేషం భీతిలో కూడిన పాలనను అందిస్తున్నాయని నివేదిక పేర్కొంది. ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ డైరెక్టర్ తిరాన హసన్ మాట్లాడుతూ దుర్మార్గమైన రాజకీయాలను అమలు చేస్తూ నిస్సిగ్గుగా ప్రమాదకరమైన భావజాలాన్ని వ్యాప్తి చేసేందుకు కొంతమంది ప్రయత్నిస్తూ మానవత్వాన్ని విడనాడారని పేర్కొన్నారు. శరణార్థులవైపు ఈ దేశాలవైపు కన్నెత్తి కూడా చూడటంలేదని హసన్ విమర్శించారు. గతంలో ఏనాడూ లేనంగతా మానవహక్కుల పట్ల రాజకీయ వైఫల్యం నేడు కనిపిస్తున్నదని హసన్ పేర్కొన్నారు. ఆమ్నెస్టీ బ్రిటన్ డైరెక్టర్ కెర్రీ మాస్కో గిరి మాట్లాడుతూ బ్రిటన్‌లో అనేకరంగాలలో మానవహక్కుల ఉల్లంఘన కొనసాగిందని హైసన్ అన్నారు. దేశంలోకి అక్రమంగా ప్రవేశించిన శరణార్థులు తిరిగి వెళ్ళిపోకపోతే అరెస్టులు తప్పవని ప్రధానమంత్రి ఆదేశాలు జారీ చేశారని ఇది దారుణమైన నిర్ణయమని నివేదిక పేర్కొంది.

ఇక అగ్రదేశం అమెరికా అధ్యక్షుడు ఏడు ముస్లిందేశాల ప్రజలను బహిష్కరిస్తూ కార్యవాహక బిల్లును ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే.. ఆధిపత్యంకోసం అలమటించే అగ్రదేశాలు ప్రపంచ దేశాలను అస్తవ్యస్తం చేస్తున్నాయి. ఈ పరిణామంలో కోట్లాదిమంది ప్రజలు శరణార్థుల శిబిరాల్లో కనీస సదుపాయాలు లేక మరణిస్తున్నారు.

నల్లమను బూడిదచేస్తున్న కార్చిచ్చు

ఖనిజ సంపద, వనమూలికలకు తీవ్ర నష్టం

కర్నూల్ : సిబ్బంది కొరత, అధికారుల అలసత్వాలకు నల్లమల బూడిదగా మారుతోంది. రోగ చికిత్సకు ఉపయోగించే అరుదైన వనమూలికలు మంటలకు ఆహుతవుతున్నాయి. నాగార్జున సాగర్, శ్రీశైలం పులుల సంరక్షణ కేంద్రం, గుండ్ల బ్రహ్మేశ్వర అభయారణ్యంలో మూగజీవాల సంరక్షణ ప్రశ్నార్థకంగా మారింది. నల్లమల ఆత్మకూరు అటవీ డివిజన్‌లోని నాగార్జున సాగర్, శ్రీశైలం పులుల సంరక్షణ కేంద్రం, గుండ్ల బ్రహ్మేశ్వర అభయారణ్యంలో పెరిగిన ఎండు గడ్డిని స్మగ్లర్లు తగులబెడుతున్నారు. ఈ మంటలు వ్యాపించి నాగలూటి రేంజిలోని దేవాలయం, పెద్ద చెరువు ప్రాంతం, బైర్లూటి రేంజి రుద్రకోడూరు,వెలుగోడు రేంజి అటవీ ప్రాంతం కాలిబూడిదగా మారింది. క్షేత్రస్థాయిలో అధికారుల పర్యవేక్షణ లోపించడంతో అరణ్యంలోకి వెళ్ళిన వ్యక్తులు ఈ ఘటనలకు పాల్పడుతున్నారు.అరణ్యాలను, వన్య ప్రాణులను సంరక్షించాలని, అనుమతిలేకుండా అరణ్యంలోకి ప్రవేశించరాదన్న హెచ్చరికలను అధికారులు బోర్డులకు మాత్రమే పరిమితం చేసారు. నిబంధనలను అతిక్రమించిన వారి పట్ల కఠిన చర్యలు తీసుకున్న సంఘటన లేకపోవడంతో వీరి ఆగడాలకు అడ్డు లేకుండా పోయింది.

స్మగ్లర్ల దురాగతాలకు అరణ్యాలు, ప్రకృతి బలైపోతున్నాయి. భూమి పైపొరలు కాలడంతో నేల తన సహజ స్వభావాన్ని కోల్పోతుండగా, పక్షుల గూళ్ళు, పాములు, జంతువుల అవాసాలు కాలి బూడిదై నీడను కోల్పోతున్నాయి. అరణ్యంలో పెద్ద ఎత్తున ఎగిసిన మంటలను అదుపు చేయడం కష్టతరం కావడంతో, కొన్ని సంవత్సరాల నుండి పెరిగిన అతివిలువైన కలప కాలిబూడిదై, పెద్ద ఎత్తున నష్టం వాటిల్లుతోంది. నల్లమల విలువైన వనమూలికలకు ప్రసిద్ధి చెందడంతో ఎంతో మంఇ వైద్యులు ఇక్కడి మూలికలతో వైద్యం చేస్తుంటారు. మంటల్లో ఖరీదైన వనమూలికలు కాలిబూడిదైపోవడంతో తీవ్ర నష్టం జరుగుతోంది. దీనికి తోడు అరుదైన చిన్నచిన్నజీవరాసులు సైతం ఈ మంటల్లో మాడి మసిఅవుతున్నాయి. ముఖ్యంగా స్టార్ తాబేళ్ళు, అరుదైన పక్షిజాతులు అంతమవుతున్నాయి. ఇటీవల అడవుల్లో స్మగ్లర్ల బెడద ఎక్కువ కావడంతో వెలుగోడు వద్ద చిరుత మృత్యువాత పడింది. రెండు సంవత్సరాల క్రితం పెద్దదోర్నాల సమీపంలో రెండు పెద్ద పులుల చర్మాలు వెలుగులోకి వచ్చాయి. ప్రభుత్వం నల్లమల అరణ్యంలో మనుషుల సంచారం తగ్గించవలసిన అవసరం ఎంతైనా ఉంది. ఒకప్పుడు పులిని చూస్తే ప్రజలు బయపడేవారు, కాని నేడు పెద్ద పులుల సైతం మనిషి అంటే బయపడే రోజులు వచ్చాయి. కొందరు స్వార్థపరులు అడవుల్లో ఉచ్చులు వేసి అటవీజంతువుల ప్రాణాలను తీసి వాటి చర్మాలు, గోర్లు అమ్ముతున్నారు. వేసవిలో జంతువులు నీటి కోసం దాపున ఉన్న నీటి కుంటల వద్దకు వస్తాయనే ఆలోచనతో వేటగాళ్ళు నీటికుంటల వద్ద ఉచ్చులు వేసి వాటిని బంధిప్తున్నారు. దీనితోపాటు ఎండాకాలం నీటికోసం అటవీ జంతువులు గ్రామాల సమీపానికి

రావడంతో తమ పశువులను చంపుతాయనే నెపంతో కొందరు విషప్రయోగం చేస్తున్నారు. అధికారులు అటవీ సంరక్షణకు పూనుకొని, వాటికి తాగునీరు అందించేందుకు తొట్లు ఏర్పాటు చేసి సీసీ కెమెరాలతో నిఘాను పెంచి అడవిలోని ఖరీదైన ఖనిజసంపద, అరుదైన వనమూలికలను కాపాడాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

అధికారులు స్పందించాలి....

అభయారణ్యంపై సంబంధిత రేంజి అధికారులు పూర్తి స్థాయిలో నిఘాను పెంచాలి. అగ్ని ప్రమాదాలపై ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండి, వాటిని ఎదుర్కినేందుకు అధికారులను సిద్ధంగా ఉండేలా చూడాలి. అగ్ని ప్రమాదాలతో పర్యావరణానికి కలిగే నష్టాలపై ప్రజలకు, విద్యార్థులకు అవగాహన కలిగించాలి.

మీవల్ల కాదు..

నన్ను రప్పించలేరు : మాల్యా

లండన్ : బ్యాంకులకు 9 వేల కోట్లు ఎగనామంపెట్టి యూకేకు పారిపోయిన విజయ్ మాల్యాను ఎలాగైనా భారత్‌కు రప్పించాలని ఓ వైపు ఇండియన్ అథారిటీలు తీవ్రస్థాయిలో ప్రయత్నిస్తుంటే, తనని బ్రిటన్ నుంచి ఇక్కడకు రప్పించలేరని లిక్కర్ కింగ్ చెబుతున్నారు.తాను మాత్రం బ్రిటన్‌ను విడిచిపెట్టి ఇక్కడికి రానని పేర్కొంటున్నారు. యూకే చట్టాల కిందే తాను సురక్షితంగా ఉన్నట్లు చెప్పారు. కింగ్ ఫిషర్ ఎయిర్ లైన్స్ రుణాల విషయంలో మోసం, కుట్ర కింద తనపై నమోదైన కేసులను ఆయన కొట్టిపారేశారు. ఒక్క రూపాయిని కుడా దుర్వినియోగంగా ఖర్చుచేయలేదన్నారు. కానీ ప్రభుత్వం రంగ బ్యాంకులు మాత్రం తనని వ్యక్తిగతంగా బ్యాధుడిని చేస్తున్నాయంటూ మండిపడ్డారు. తనను ఎన్నికల ప్రచార సందర్భంగా రెండు అతిపెద్ద పార్టీలు ఓ పొలిటికల్ పుట్‌బాల్‌లా ఆడుకుంటున్నాయని ఆరోపించారు. మాల్యాకు సాయం చేశారంటూ ఒకరిపై ఒకరు నిందలు వేసుకుంటూ ఎన్నికల క్యాంపెయిన్లు నిర్వహిస్తున్నాయని పేర్కొన్నారు. తన సివిల్ కేసును సీబీఐ



ప్రభుత్వ ఉత్తర్వులతో క్రిమినల్‌గా కేసుగా మార్చిందని ఆరోపించారు. రుణాలు రికవరీ చేసుకోవడం పూర్తి సివిల్ అంశం కిందకు వస్తోంది. కానీ ప్రభుత్వ ఉత్తర్వులతో సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ దాన్ని క్రిమినల్‌గా మార్చింది. ప్రతి దాన్ని తాను లీగల్‌గా ఛాలెంజ్ చేసే అవకాశముందన్నారు. తనపై వారు ఎలాంటి కేసు పెట్టలేరని తాను విశ్వసిస్తున్నట్టు పేర్కొన్నారు.

ఆరోగ్య కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి : కలెక్టర్

రాజధాని ప్రతినిధి- గుంటూరు : యార్డుకు వచ్చే ప్రతి ఒక్కరికీ వైద్య సేవలు అందించేందుకు ఆరోగ్యకేంద్రాన్ని ఏర్పాటు చేశామని, దీనిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కాంతిలాల్ దండే పిలుపునిచ్చారు. మిర్చియార్డులో నూతన క్లినిక్‌ను జిల్లా కలెక్టర్ కాంతిలాల్ దండే, యార్డు చైర్మన్ మన్నవ సుబ్బారావులు రిబ్బన్ కట్‌చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా

కలెక్టర్ మాట్లాడుతూ ఆసియా ఖండంలోనే పెద్ద మిర్చి మార్కెట్‌గా గుర్తింపు పొందిన యార్డులో ఆసుపత్రిని ఏర్పాటు చేసి కార్మికుల, రైతుల సంక్షేమానికి పెద్దపీట వేశారన్నారు. మన్నవ సుబ్బారావు మాట్లాడుతూ నిత్యం ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న వారికి సేవలు అందించాలనే అసుప్రతిని ఏర్పాటు చేశామన్నారు. డాక్టర్, కంపౌండర్ అందుబాటులో ఉంటారన్నారు. రైతులకు వారి కుటుంబ సభ్యులకు ఉచితంగా వైద్యం, మందులు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో యార్డు కార్యదర్శి ఎం. దివాకర్, వైస్ చైర్మన్ కొత్తూరి వెంకట్, డైరెక్టర్లు పసుపులేటి శ్రీనివాసరావు, పి.జాదా, తాళ్ల నాగరాజు, మన్నవ వెంకటేశ్వరరావు, డాక్టర్ ప్రకాష్, యార్డు అధికారులు సుబ్రమణ్యం, ప్రసన్న కుమారి, తదితదులు పాల్గొన్నారు.

త్వరలో తపాలా శాఖలో నూతన సేవలు

ఎంప్లాయిమెంట్ నమోదు,పాస్‌పోర్టు సేవలు అందుబాటులోకి...

లక్ష్మీపురం : నిరుద్యోగ యువత ఇప్పటి వరకు ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్‌లో పేర్లు నమోదు చేసుకునే వారు. దీన్ని పూర్తిగా మారుస్తూ నేషనల్ కెరీర్ సర్వీస్ (ఎన్‌సీఎస్) పథకాన్ని కేంద్ర అందుబాటులోకి తెచ్చింది. ఇప్పుడు దీన్ని పోస్టాఫీసు కార్యాలయాలతో అనుసంధానిస్తూ మరో కీలక నిర్ణయం తీసుకుంది. దీనికి సంబంధించి కేంద్ర కార్మిక ఉపాధి కల్పన శాఖ మంత్రి బండారు దత్తాత్రేయ, భారత తపాల శాఖ కార్యదర్శి బీవీ సుధాకర్ సమక్షంలో రెండు శాఖలు ఈనెల 19 న హైదరాబాద్‌లోని ప్రధాన తపాలా కార్యాలయంలో అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నాయి. తొలుత ప్రయోగాత్మకంగా హైదరాబాద్ నుంచి ప్రారంభించనున్నారు. యువత ఎన్‌సీఎస్ సెంటర్స్ ఉన్న తపాలా కార్యాలయాలకు వెళ్లి వివరాలు నమోదు చేసుకోవాలి. దీనికి ఆన్‌లైన్ సదుపాయం కూడా ఉంది. నమోదైన వివరాలు ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలకు చేరుతాయి. ఆయా సంస్థలు అభ్యర్థులను ఇంటర్వ్యూలకు ఆహ్వానిస్తాయి.

పాస్‌పోర్టు సేవలు...

పాస్‌పోర్టు సేవలను ఆయా జిల్లా హెడ్ పోస్ట్ ఫాసుల్లో అందించేలా కేంద్రం నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే ఆంధ్రప్రదేశ్‌లోని కడప, కర్నూలు జిల్లాల్లో సెంటర్ల ఏర్పాటు పూర్తి కానుందని అధికారులు

చెబుతున్నారు. మొదటి విడతలో ఈ రెండు జిల్లాల్లో ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. రెండో విడతలో నెల్లూరు, గుంటూరు, ప్రకాశం జిల్లాలకు విస్తరిస్తారన్నారు. శాసన మండలి ఎన్నికల నియమావళి అమలు ముగిశాక ఈ ప్రక్రియ వేగవంతం చేయనున్నారు. ఒక్కో కేంద్రం ఏర్పాటుకు సుమారు రూ.25 లక్షలకు పైగా ఖర్చవుతుందని కేంద్ర విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖలకు అధికారులు నివేదికలు పంపారు. రోజుకు సుమారు 400 మందికి పాస్‌పోర్టులు జారీ చేసేలా ఏర్పాట్లు చేస్తున్నారు.

మార్కెట్‌లోకి కేటీఎం 390 డ్యూక్, 200 డ్యూక్

సిడ్నీ : ప్రముఖ స్పోర్ట్స్ బైకులు తయారీ సంస్థ కేటీఎం మరో రెండు కొత్త మోడళ్లను ఆవిష్కరించింది. ఈ సారి కేటీఎం డ్యూక్ 390, 200 డ్యూక్‌ను విడుదల చేయనున్నట్లు సంస్థ ప్రకటించింది. కేటీఎం 390 డ్యూక్, 200 డ్యూక్‌లు రెండు స్పోర్ట్స్ శ్రేణికి చెందినవే అని కంపెనీ పేర్కొంది. యువతను ఆకట్టుకునే విధంగా ఈ రెండు బైక్‌లను రూపొందించినట్లు సంస్థ యజామాన్యం తెలిపింది. సూపర్ డ్యూక్ ఆర్ స్ఫూర్తితో డ్యూక్ 390 తయారు చేసినట్టు కంపెనీ చెబుతోంది.



ఎందుకిలా జరిగింది?

ప్రతిపక్షం రచ్చరచ్చ చేయడంతో వచ్చిన లాభం ఏమిటి ?

ఈనెల 18న తమిళనాడు అసెంబ్లీలో జరిగిన బలపరీక్షలో అన్నాడీఎంకే అభ్యర్థి పళనీస్వామి ముఖ్యమంత్రి అభ్యర్థిగా ఎన్నికయ్యారు. ఈ ఎన్నిక అంత సీదాసాదాగా ఏం జరగలేదు. ప్రతిపక్ష డీఎంకే పార్టీ అసెంబ్లీలో రచ్చరచ్చ చేసింది. ఉదయం 9 గంటలకు మొదలైన సభను సజావుగా సాగకుండా గందరగోళం చేసింది. సీక్రెట్ బ్యాలట్ జరపాలని పట్టుపట్టింది. స్పీకర్ కుర్చీలో కూర్చున్నారు. స్పీకరను చుట్టుముట్టి చొక్కా చించారు. మధ్యాహ్నానికి వాయిదా వేసినా అదే పరిస్థితి కొనసాగింది. కుర్చీలు విరగదీయడం, కాగితాలు చింపివేయండం జరిగింది. దీంతో స్పీకరన మార్షల్స్‌ను, పోలీసులను ఉపయోగించి వారిని బయటకు పంపి ఓటింగ్ జరపగా 122 మంది ఎమ్మెల్యేలు పళనీస్వామికి పట్టం కట్టారు. నిజానికి అసెంబ్లీ సమావేశానికి ముందు రోజైన ఫిబ్రవరి 17న అసెంబ్లీలో బలనిరూపణ అన్నాడీఎంకే అంతర్గత వ్యవహారమని ప్రకటించిన డీఎంకే అధినాయకుడు స్టాలిన్ సాయంత్రానికి మనస్సు మార్చుకొని మేముకూడా సభకు హాజరవుతామని చెప్పడం విస్మయం కలిగించింది. స్పీకర్ ప్రతిపక్షాలను బలవంతంగా బయటకు పంపి ప్రజాస్వామ్యాన్ని ఖూనీచేశారంటూ మెరీనాబీచనలోని మహాత్మాగాంధీ విగ్రహం వద్ద అదేరోజు సాయంత్రం నిరాహార దీక్షకు దిగారు. అక్కడినుంచి కూడా పోలీసులు అరెస్టుచేసి ,కార్యకర్తలను చెల్లా చేశారనుకోండి. ఇంతకీ అర్థం కాని విషయం ఏమంటే అంత సీనియర్ అయిన స్టాలిన్ ఎందుకు అసెంబ్లీలో గందరగోళం సృష్టించారు ? దీంతో ఆయనకు ఒరిగిందేమిటి ? ఇప్పటికిప్పుడు ప్రభుత్వం పడిపోదు, ఒకవేళ పడిపోయినా తనకు అర్థాంతరంగా ముఖ్యమంత్రి పీఠం ఎలా వస్తుందనుకున్నారు ? ఈ ఎపిసోడ్‌లో పరాజిత పన్నీర్ సెల్వం ఇది ప్రజాస్వామ్య విరుద్ధం అని, త్వరలో అమ్మా డీఎంకేను స్థాపిస్తాననడం కొసమెరుపు. నిజానికి ప్రజామద్దతు పన్నీర్‌కు ఉన్నా ఎమ్మెల్యేలను కొనేసామర్థ్యం ఆయనకు లేకపోవడంతో కేవలం 11 మంది ఎమ్మెల్యేలతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. అదే సమయంలో సీక్రెట్ ఓటింగ్ పెట్టకుండా పళనీస్వామిని స్పీకర్ ఆదుకున్నారనే చెప్పవచ్చు.

త్వరలో ఎన్నికలు జరగనున్నాయి అందరూ సంసిద్ధంగా ఉండటంటూ స్టాలిన్ పిలుపు నిచ్చారు. స్పీకర్ స్థానంలో డీఎంకే సభ్యులు కూరోవడం, స్పీకర్ చొక్కా చింపడం, ఆపై మార్షల్స్‌తో స్టాలిన్ బయటకు పంపే క్రమంలో జరిగిన గలాటాలో స్టాలిన్ చొక్క చిరగడం సీనియర్లకు 1989 నాటి సీన్‌ను గుర్తుకు తెచ్చింది. అప్పటి సమయంలో విపక్షంగా ఉన్న అన్నాడీఎంకే అధినేత్రి జయలలితపై ఇదేవిధంగా దాడిజరిగింది. అధికార సభ్యులు వస్త్రాపహరణం జరపడంతో ఇకపై అసెంబ్లీలో అడుగుపెట్టనని ప్రతిజ్ఞ చేస్తూ,

ముఖ్యమంత్రిగానే మళ్లీ సభలో అడుగుపెడతానని చెప్పడం జరిగింది. 1991లో రాజీవ్‌గాంధీ మరణం తర్వాత జరిగిన ఎన్నికల్లో జయలలిత - కాంగ్రెస్ కూటమి విజయం సాధించి ముఖ్యమంత్రిగా ఆమె అసెంబ్లీలో ప్రవేశించి డీఎంకే అధినేతపై అదేరకమైన పరాభవానికి పాల్పడి కక్ష్య సాధించుకున్న విషయం తెలిసిందే...

దినదిన గండం నూరేళ్ల ఆయుషు

బలపరీక్ష నుంచి గట్టెక్కడంతో ఊపిరిపీల్చుకుంటోంది పళనిస్వామి ప్రభుత్వం. పరీక్ష పాసయ్యాం కాదా అని రిలాక్స్ అయ్యే పరిస్థితి కనిపించడం లేదు. ఎంతకు మాట వినని ప్రతిపక్షం, సహకరిస్తుందో లేదో తెలియని స్వపక్షం, ప్రజల్లో వ్యతిరేకత. ఆర్కే నగర్ ఉప ఎన్నిక లాంటి అంశాలు పళనిస్వామిని ఇబ్బంది పెడుతున్నాయి. శశికళను బెంగుళూరు జైలు నుంచి చెన్నై జైలుకు తీసుకురావడం ఆయన అజెండాలో అగ్రస్థానంలో ఉంది. సవాళ్లను ఎదుర్కొంటూ సమస్యలను పరిష్కరించడం పళనిస్వామికి సాధ్యమేనా? కాలం కలిసొచ్చింది ముఖ్యమంత్రి సీటు దక్కింది. కానీ సీఎం సీటులో కూర్చున్న ఆయన రిమోట్ మాత్రం శశికళ చేతిలో ఉందనేది బహిరంగ రహస్యం. పళనిస్వామి ముందు చాలా సవాళు ల్లాయి. ఆయన కలవరపడాల్సిన అంశం ఎమ్మెల్యే సంఖ్య. బలపరీక్షలో ఆయనకు అనుకూలంగా ఓటు వేసింది 122 మంది ఎమ్మెల్యేలు. అంటే మెజార్టీ కంటే ఆరుగురు ఎమ్మెల్యే ఎక్కువగా ఉన్నారు. అరడజను శాసనసభ్యుల్లో అసంత తృప్తి చెలరేగితే పళని ప్రభుత్వానికి మూడినట్లే. అందుకే పార్టీలో ఏ ఒక్కరికి అసంతృప్తి లేకుండా అందరినీ బుజ్జగిస్తూ పరిపాలన సాగించడం పళనిస్వామి ముందున్న ప్రధాన సమస్య. ఏ విధంగా చూసిన ఆయన ప్రభుత్వం దినదిన గండం నూరేళ్ల ఆయుషు అని చెప్పక తప్పదు.

ముఖ్యమంత్రి ఆరోగ్యం గవర్నర్ ఎందుకు పట్టించుకోలేదు ?

నిజానికి ఇంత తాత్సారం చేసిన గవర్నర్ సాధించిందేంటి ? అనవసర కాలహరణం తప్ప ? ఇదేదో అప్పుడే మెజారిటీ అనిపించిన పార్టీకి పిలిచి అసెంబ్లీలో బలం చూపండి అంటే సరిపోయేది. క్షణంక్షణం మారుతున్న రాజకీయాలతో ప్రజలకు ఒత్తిడి, పత్రికలకు బ్రేకింగ్ న్యూస్ తప్ప. తమిళనాడు విషయంలో మేము కల్పించుకోబోమని ఎంత అధికార బీజేపీ నాయకులు చెప్పినా ఇప్పటికిప్పుడు కేసు తీర్పు, జైలుశిక్ష అధికార పార్టీ ఒత్తిడి లేకుండా రాలేదని అందరికీ తెలుసు. జయలలిత సెప్టెంబరు 22 నుంచి డిసెంబరు 5న మృతివార్త తెలిపే వరకు ఎందుకు రాష్ట్ర , కేంద్ర ప్రభుత్వాలు శశికళను అడ్డు కోలేదు. జయలలిత ఆరోగ్యం పట్ల వైద్య,ఆరోగ్యశాఖమంత్రి ఎందుకు మౌనంగా ఉన్నారు? గవర్నర్ ఎందుకు ముంబైలోనే ఉండిపోయారు. అనేక విపరీత పరిణామాలు జరుగుతున్న నేపథ్యంలో దేశం యావత్తు జయలలిత ఆరోగ్యంపై ఎంతో ఉత్సుకత చూపుతుంటే కోర్టులు కూడా స్పందించకుండా ఉండటం మహాదారుణం. ఇప్పటికైనా ప్రజాస్వామ్యానికి నాలుగు స్థంభాలైన విభాగాలు ముఖ్యమంత్రి మరణంపై నిజాయితీ కలిగిన వివరాలు అందించాలి. యూ ట్యూబ్‌లో వివరించినట్లు శశికళ మెట్లమీద నుంచి తోసి చంపిందా ? విదేశీ వెబ్‌సైట్‌లో పేర్కొన్నట్లు దాదాపు విషప్రయోగం లాంటి షుగరు మందులకు బదులు వేరే మందులు ఇచ్చారా ? అనే విషయాలపై స్పష్టత నీయాలి. ఏది ఏమైనా ఒక ముఖ్యమంత్రి మరణం మిస్టరీగా మారడం విచారకరం.

- ఖాన్

6 నుంచి అసెంబ్లీ సమావేశాలు

రాజధాని ప్రతినిధి- అమరావతి : అసెంబ్లీ సమావేశాలు మార్చి 6వ తేదీ నుంచి ప్రారంభం కానున్నాయి. బడ్జెట్‌ను తొలుత 8న ప్రవేశపెట్టాలని అనుకున్నప్పటికీ మార్చి 9వ తేదీ ఎమ్మెల్సీ ఎన్నిక పోలింగ్ వున్న నేపథ్యంలో 13వ తేదీకి మార్పు చేసినట్లు తెల్సింది. ఈ విషయం ముఖ్యమంత్రి చంద్రబాబు జరిగిన శాఖాధిపతుల సమావేశంలో వెల్లడించారు. 2017-18 ఆర్థిక సంవత్సరానికి ప్రవేశపెట్టనున్న బడ్జెట్ ఫలితాలు రాబట్టేదిగా, ప్రజలకు ప్రయోజనం చేకూర్చేదిగా వుండాలని, అదే సమయంలో అభివృద్ధి విస్తృతంగా జరగాలని సీఎం నిర్దేశించారు. దీనిపై ఈ నెల 23,24 తేదీల్లో బడ్జెట్‌పై తుది కసరత్తు కోసం అన్నిశాఖలతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. కొత్త రాష్ట్రంలో అప్పుడే రెండు బడ్జెట్‌లు పూర్తి చేపుకొని మూడవ బడ్జెట్ ప్రవేశపెడుతున్నామని పేర్కొన్న ముఖ్యమంత్రి రెండేళ్ళలో ఆదాయం గణనీయంగా పెంచుకోగలిగామని సంతృప్తి వ్యక్తం చేశారు. పారిశ్రామిక అభివృద్ధి కళ్ళకు కట్టేలా బడ్జెట్‌ను రూపొందించాలన్నారు. విభజన

ఇబ్బందులెన్నివున్నా విసూత్నంగా ఆలోచించి సమస్యల్ని అధిగమించగలిగామని చెప్పారు. సమ్మిళిత విధానం వల్ల ఆశించిన స్థాయిలో ఫలితాలు రాబట్టగలిగామన్నారు. 153 రకాల ప్రభుత్వ కార్యకలాపాలకు నరేగా కింద నిధుల ఏకీకరణ చేయవచ్చుని చెయవచ్చుని చెప్పిన చంద్రబాబు వచ్చే ఏడాది నరేగా ద్వారా రూ. 7,500 కోట్లు ఖర్చు పెట్టాలన్న లక్ష్యాన్ని అధికారుల ముందుంచారు. దీనిపై త్వరలో ఒక వర్క్‌షాప్ నిర్వహించి నిధుల వినియోగంపై అవగాహన కల్పిస్తామన్నారు. పదేళ్ళకు ఒకసారి చేపట్టే జనగణనతో అంతగా ప్రయోజనం లేదని, అంతకుమించి ఆధార్ ఆధారిత తాజా సమాచారం మనకు అందుబాబులో వుందని సీఎం అధికారులకు గుర్తు చేశారు. ప్రజాసాధికార సర్వేలో అభ్యమైన వివరాలను ఎంత బాగా వినియోగించుకుంటే అంత ప్రయోజనం చేకూరుతుందని అభిప్రాయపడ్డారు. ప్రత్యేక హోదాకు సరిసమానంగా ప్రత్యేక ప్యాకేజీని కేంద్రం ఇస్తోందని, దీనికి చట్టబద్ధత కల్పించే అంశం వచ్చే కేంద్రమంత్రిమండలి సమావేశం ముందుకు రావచ్చని తెలిపారు. వ్యవసాయంలో వృద్ధిరేటు ఈ ఏడాది మొదటి అర్ధసంవత్సరంలో 24.5 శాతంగా వుందంటే దాని మన వ్యూహాలను మరింత మెరుగుపర్చుకోవడమే కారణంగా సీఎం పేర్కొన్నారు. వచ్చే ఆర్థిక సంవత్సరం ఈ-ప్రగతి నామ సంవత్సరంగా ప్రకటించామని, ప్రభుత్వం విభాగాల్లో సరికొత్త

- 13న బడ్జెట్
- సీఎం చంద్రబాబు వెల్లడి

సాఫ్ట్‌వేర్ అప్లికేషన్ తీసుకురానున్నట్లు తెలిపారు. దీనివల్ల అన్ని శాఖల్లో సంపూర్ణ పారదర్శకత వస్తుందన్నారు. నిధుల సమీకరణ కోసం జల వనరుల అభివృద్ధికార్పొరేషన్,రోడ్‌డెవలప్‌మెంట్ కార్పొరేషన్, స్వచ్ఛాంధ్రప్రదేశ్ కార్పొరేషన్, రైతు సాధికార సంస్థ, మహిళా సాధికార సంస్థ,మున్సిపల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ తదితర ఆరు సంస్థలను ఏర్పాటు చేడానికి ప్రయత్నాలు చేస్తున్నామన్నారు. యువతకు ఏం చేయాలనే అంశంపై కసరత్తు చేస్తున్నామని, అలాగే ఆడబిడ్డల కోసం ఏదైనా కొత్త పథకం ప్రకటించడానికి కసరత్తు జరుగుతోందని వెల్లడించారు. ప్రతి శాఖా నిర్ణీత లక్ష్యాలను నిర్దేశించుకొని ఫలితాల కోసం శ్రమించాలన్నారు. కేటాయింపులకు మించి నిధుల వినియోగం జరిగిందని. దానివల్లే ఈ ఏడాది ఏ గ్రామం నుండి కూడా నిధులు అదనంగా కావాలని డిమాండ్ రాలేదని ఆర్థికమంత్రి యనమల రామకృష్ణుడు తెలిపారు. మార్చి 25లోగా రాష్ట్రంలోని అన్ని పాఠశాలల్లో బయో మెట్రిక్ అటెండెన్స్ సంపూర్ణస్థాయిలో ప్రవేశపెడుతున్నట్లు విద్యాశాఖా మంత్రి గంటా శ్రీనివాసరావు చెప్పారు. ఈసమావేశంలో వివిధ శాఖల మంత్రులు, ముఖ్యకార్యదర్శులు, కార్యదర్శులు, విభాగాధిపతులు పాల్గొన్నారు.

గన్నవరం కోర్టులో ఎమ్మెల్యే రోజా ప్రైవేటు కేసు

రాజధాని ప్రతినిధి- విజయవాడ : వైసీపీ ఎమ్మెల్యే ఆర్కే రోజా గన్నవరం కోర్టులో ఓ ప్రైవేటు కేసు దాఖలు చేశారు. ఇటీవల విజయవాడలో జాతీయ మహిళా పార్లమెంటేరియన్ సదస్సుకు వచ్చిన తనను అక్రమంగా, చట్టవిరుద్ధంగా పోలీసులు అడ్డుకున్నారని పిటీషన్లో ఆమె పేర్కొన్నారు. తొలుత మీడియాతో ఆమె మాట్లాడుతూ, మహిళా సాధికారిత సదస్సుకు ఆహ్వానించి నిర్బంధించడం దారుణమని వాపోయారు. తనకు జరిగిన అవమానంపై న్యాయ పోరాటం చేస్తానని చెప్పారు. ఈ నెల 11వ తేదీన మహిళా పార్లమెంటేరియన్ సదస్సుకు హాజరయ్యేందుకు వచ్చిన రోజాను గన్నవరం విమానాశ్రయంలో పోలీసులు అడ్డుకుని, ఆమెను బలవంతంగా హైదరాబాద్‌కు తరలించిన విషయం విదితమే. ఈ సంఘటన జరిగిన పదిరోజుల తర్వాత మళ్లీ రోజా న్యాయస్థానాన్ని ఆశ్రయించడంతో చర్చానీయాంశంమైంది. గన్నవరంలో వైసీసీ నాయకులు దుట్టా రామచంద్రరావు, పి.గౌతమ్‌రెడ్డి తదితరులతో కలిసి ఆమె కోర్టులో పిటీషన్ వేశారు.





Printed by Pattan Hussain Khan, published by Pattan Hussain Khan on behalf of Vastitude media pvt ltd.and printed at Jagathi Publications Ltd.D.No: 5-625,Vadlapudi road, Atmakur Village, Mangalagiri Mandal, Guntur District, AP. publised at Guntur. Editor: Pattan Hussain Khan, Ph: 9440662699, Email: info@rajadhanivartalu.com, RNI No. APTEL / 2015 / 66622. Postal Regd. No.GTR/84/2016-18